
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



23-3-79
75 పైసలు


never say no
to
Nova*
Enjoy
Nova
ORANGE
& LIME
*Artificially flavoured



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 23-3-'79
కాళయుక్తి నామ సం. ఫాల్గుణ బ. ఒకటి
సంపుటము 72 : సంచిక 28

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

✳

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

జయసుధగారి ముఖారవిందంతో సింగారించు కొని మా హృదయాలకు పండుగ జల్లులు కురిపించిన ఆవారం 9—3—79 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక అత్యంత ఉత్సాహకరంగా ఉంది.

క్షీ. ఎస్. బండలరావు, (గోపాలపట్నం.)

* * *

9—3—79 నాటి పత్రిక ముఖ చిత్రం రామబాణంలోని జయసుధగారి చిత్రం నిజంగా ఎవరైనా అందాలను చూరగొన్నట్లుగా ఉంది. రుహోల్లా గురించి తెలియజేసినందుకు కృతజ్ఞతలు.

ఆకెళ్ళ సుబ్బారావు, (పండిత విల్లూరు.)

* * *

ఈవారం ముఖ చిత్రం (9—3—1979) చూసిన వెంటనే యీ చిత్రం ఆకర్షణీయంగా అనిపించింది. యిటువంటి ఆకర్షణీయమైన ముఖ చిత్రాలలో, ఆంధ్రపత్రికను ఎవరూ మించలేరని నిరూపించారు.

ర్యాలి నారాయణరావు, (మద్రాసు)

* * *

2.3.79 ఆంధ్రపత్రిక ముఖచిత్రం సీరి మానాల పంటి లక్ష్మిదేవి నవ్వుతూ పలకరిస్తున్నట్లు చాలా అందంగా వుంది.

కొవ్వూరి సత్యనారాయణ, యస్. వి.చంద్ర, సుబ్రహ్మణ్యం. (జగిత్యాల)

* * *

9.3.79 నాటి జయసుధ ముఖచిత్రంతో కనువిందు చేసిన మీకు అభినందనలు; ఈ వారం టైటిల్స్, ఆర్ట్ — అన్నీ చక్కటి ముద్రణతో మా చేతికి చాలా వేగంగా అందింది.

వి. యస్. ఎం. ప్రసాద్ (విశాఖపట్నం)



2.3.79 పత్రిక ముఖచిత్రంపై చిన్నారి కొట్టలోని చిట్టెమ్మ ప్రజాదరణతో హోటల్ లాయారమ్మాయి రావణుడంతటి వాడిని రాముడ్ని చేసిన ఘనతను దక్కించుకోని కూడా తామెప్పుడూ విరుగబడ్డట్లుగానే తోచాయి జయచిత్ర చూపులు!

ఎం. డి. ఖాదర్‌హుసేన్ (కావలి.)

* * *

ఎప్పుడూ సినీ తారల ముఖచిత్రాలే వెయ్యకండి. విసుగు వస్తుంది. వచ్చే సంచికకే ఎదురు చూస్తుంటాము.

కె. రవికాంత్ (వేడంగి).

సీరియల్

జీవిత మాధుర్యం సీరియల్ చాలా యింటరెస్టింగ్‌గా సాగుతోంది. ఈవారం కథంలో అర్చన గుర్తుకు వచ్చినది.

పిన్నా మహాలక్ష్మి నారాయుడు, (ఏటికొప్పాక)

* * *

జీవిత మాధుర్యం అన సీరియల్ చాలా ఆసక్తికరంగా సాగుతున్నది.

వి. పి. డి. ప్రసాద్, (పొన్నూరు.)

* * *

జీవిత మాధుర్యం అన్న సీరియల్ యద్దనపూడి సులోచనారాణిగారు వ్రాస్తున్నది, వాస్తవానికి చాలా దగ్గరలో ఉంది.

దేవరకొండ జగదాంబ (బరంపురం)

కథలు

ఈవారం [9.2.79] కథలన్నీ బాగున్నాయి. ముఖ్యంగా ఓమాన హాక్కు అన్న కథ మరీ బాగుంది. భార్యలను సింగారి చూసి పురుషులు, భర్తలను పిలవగా కోపిస్త్రీలూ ఉంటారన్న నిజ్ని సత్యాన్ని తెలిపిన ఈ కథ రచయిత నాగేశ్వరరావు గారికి నా ధన్యవాదములు.

టి. నాగరాజు, (బుజ్జిలమ్మగూడెం.)

* * *

సరసవిలాసిలలో తెలియాడే కుమారి జయసుధ, చంద్రమోహన్ ముఖచిత్రంగా వెలువడిన 23—2—79 ఆంధ్రపత్రిక కన్నుల పండుగగా యుండినది. మూల్యాల్లాంటి మూడు కథలు చాలా బాగున్నవి.

వి. సి. పుల్లారెడ్డి, (గుత్తి.)

* * *

2—3—79వ తేదీ ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం "జయచిత్ర" మీరు ఈ పత్రిక కొంటారా? కొనరా? అంటున్నట్లు చూస్తున్నారు. ఈ వారము కథలలో "అమ్మవారు" కథ చిన్నదయినా బాగా వేయుపడింది. సీరియల్ "జీవిత మాధుర్యం" వాస్తవానికి దగ్గరగా ఉన్నది.


సమాని వేంకటేశ్వరమ్మ, (సంధియా).

గేయాలు

డా. సి. నారాయణరెడ్డిగారి అనాథబాలి గేయం 9—3—79 చాలా చాలా బాగుంది.

గంటా ఉమాశంకర్ ప్రసాద్, ఇతరులు, (బరంపురం)

(50వ పేజీ చూడండి)



కోటిగాడు

సీరియల్.....

కె. రామలక్ష్మి

కరణంగారి చావిడి మళ్ళీ కళకళ్ళాడుతోంది.

రెవిన్యూ ఆఫీసర్లు హాస్యాలాడుకుంటూ నవ్వుతున్నారు.

"మొత్తానికి గట్టివారే— ఓపెన్ ఛాలెంజి లేకుండా గట్టెక్కించారు" అన్నాడొకాయన.

"అంతా తమరి దయ" చేతులు జోడించారు కరణంగారు.

"మా దేముందండీ! మీ బుర్రది తెలివంతా! ఉట్టినే అన్నారా కరణందే బుర్ర అని" పోలిగాడు కాఫీలు అందిస్తున్నాడు. వాడి ముఖం విజయగర్వంతో మెరిసిపోతోంది. అందరి దగ్గరా బాగా ముట్టిందేమో ఎలాగేనా కరణంగారి చేత గట్టిగా చెప్పించి తన పొలాన్ని అనుకున్న పది సెంట్లూ కలిపేసుకో కల్గితేనా?" అనుకుని ఆనందిస్తున్నాడు వాడు.

మంచినీటి చేపలకి ప్రసిద్ధికెక్కిందా అగ్రహారం చెరువు మీనం దేవుడూ మత్స్యం మాంసమూ అనే బ్రాహ్మణాగ్రహారంలో రాజకీయపు కీలకం అంతా యీ చేపల వేలం మీద వుంటుంది. అందుకే ఏటేటా పాట పాడేవ్వాడు చేపలు తినే జాతులన్నిటి నోరూ కట్టి, పెద్ద కులాల వాళ్ళు వాటిమీద వ్యాపారం చేసుకోడం పరిపాటైపోయింది పెద్ద చేతులు కరణం గారివీ, మునసబు గారివే. వీరిలో ఎవరు పాట గెలవాలన్నా, పూరు హరిజనలూ యితర కులాలూ సపోర్టు దానికే ఎంత వ్యగా లేనా జరుగుతూ వుంటాయి. "ఏడిశారు! వాళ్ళంతా కలిస్తే కదా మనకి ఓటమి?" అన్న ధీమా బాగా ఏర్పడిపోయింది. ఏ డబ్బాళో పొలం ఆశో చూపి, కొందర్ని తాగించి, కొందరిని విడదీసేసి, పబ్బం గడుపుకుంటారు– పెద్దలు. తమ చేతితో,

(గత సంచిక తరువాయి)

తమ కన్నే పొడుస్తున్నారని పసికట్టి తెలీని వాళ్ళూ, తెలిసున్నా ఏంచేయలేని వాళ్ళూ యీ మబ్బుల్లో పడి తనకి అయినవాళ్ళకే అన్యాయాలు తలపెడతారు. వేలం ముందు, కల్లుపాకల దగ్గర పోటీ, దెబ్బలాటలు, దొమ్మీలు, ఆ బ్రాహ్మణాగ్రహారంలో అలవాటైపోయింది. ఏటా చన్నోవాడికి ఏడ్చేవాడెవడని చాలామంది అసలు కలగచేసుకోడం మానేశారు. కానీ, ప్రపలేదా కరణం గారికి కాంట్రాక్టు పోడం, తనేమో తన తరపున ఎవరెవరిచేతో అది వెంపా ఓరం చేయించడం– చాలా అవమానంగా తోచి,

---

జరిగినకథ: అగ్రహారం కరణం కూతురు మహాలక్ష్మి, పెట్టవాడి కొడుకు కోటిగాడు చిన్నతనం నుంచే కలిసిమెలిసి తిరుగుతూంటారు ఓనాడు మహాలక్ష్మి బలవంతం మీద జామకు ఎంగిలి పెడుతున్న కోటిగాడిని చావబాదుతాడు కరణం. ఆయన బావమరిది కృష్ణుడు పంతులమ్మలను వేధిస్తూంటాడు. క్రొత్తగా ఆ వూరికి పంతులమ్మగా వచ్చిన ఇందిరను కృష్ణ బలవంతం చేయబోగా, కోటిగాడు పరోక్షంగా కాపాడుతాడు. తనకు తోడుగా ఉండటానికి బాబాను పంపిన కోటిగాడిని, బడిలో చేరి చదువుకోమంటుంది ఇందిర. ఊరి పెద్దల నిరంకుశత్వానికి బలి కాకుండా హరిజన వాడలోని పిల్లలకు చదువు చెప్పడానికే ఇందిర నిశ్చయించుకుంటుంది పోలిగాడితో కలిసి కొందరు ఒకడ్ని చెరువులో పడవేయటం చూసిన కోటీశు ఆ సంగతి తల్లితో చెప్తాడు.

యీగా ఏడు గట్టి ప్రయత్నం చేస్తానని తాపత్రయ పడ్డాగ మునసబు గారూ అదే గొడవకి ప్రారంభం. "బ్రాహ్మలూ, బ్రాకాముండలూ కొట్టుకోక, అంతా నా లోళ మీద పడతారేంటో!" అని అడం గల అయినా, వారికి చెప్పే దిక్కులేదు.

వేలం గెలిచిన సందర్భంగా, తమ సపోర్టర్లకి జరిగిన చేపలు పార్సెల్ చేశారు కరణంగారు అదీ మంచి ముహూర్తం చూసి తమ పాలికాపు సిద్ధాన్తే "వెంకన్న రాలేదేం! పోయి పిలుచుకురండి!" అర్రు బయలుదేరింది కనకరించి "వెంకన్నని పిల్చుకురారా!" అంటూ ఆ వార్త వినగానే వెళ్ళేసరికే వెంకన్న యిక పొలంలో కూర్చో లేక, బయలుదేరి వచ్చేస్తూనే వున్నాడు.

"అయ్యా! రాత్రంతా కునుకు లేదు కదండీ! తిండి తినేసరికి ముంచుకొచ్చిందండి!" దూరంగా నిలబడి ఆవలిస్తూ ఒళ్ళు విరుచుకుంటూ అడక్కుండానే వివరణ ఇచ్చాడు.

"ఏరా! అందుకే అందొద్దంటాం మీలాంటి వాళ్ళకి. నిద్ర వచ్చేదాకా తినాలా? సరేలే... కొంచెం సేపట్లో చెరువు దగ్గరకి వెళ్ళాలి వుందు" కరణంగారు అధికారులతో మాటల్లో పడ్డారు మళ్ళీ.

"కోటేసుకి ఒళ్ళు బాగా లేదు నంగండి బాబూ! పొలిగాడ్ని పంపెను ఇలా రండయ్యా!" వాడిమాట యింకా పూర్తిగా వినకుండానే పరుగుతీశారు కరణంగారు.

"వెంకనిప్పుడు, వెధవగోల ఓ మునిచి లేదు చెప్పాలేదు కొంచెం ఒళ్ళు నెప్పిగా ఉంటే చాలు— అప్పుడే ఇరవైలో పనున్న! అయినా యీ ప్రభుత్వాన్ని అనాలండీ! విందుకొచ్చినవి ఉచిత వైద్యాలు! బలిసి డబ్బిచ్చి డాక్టరు గారి వాళ ఒళ్ళు కొట్టడానికేనా కదిపాలే!" వక్కపుడ్డు దగ్గర అధికారితో మాట్లాడుతూ "ఏం మునిగి పోదు– వేళ పూగిసిరే– వుండు" అన్నారు.

"చిత్రం – ఎంత చేసినా యీ అలగా జనానికి విశ్వాసం వుండదండీ— ఏంచేస్తాం? మన ఖర్మ, వాళ్ళమీద ఆధారపడక తప్పదంబరి." ఒక అధికారి గొప్పకులాల కష్టాన్ని వివరించాడు.

ఆ మాట ఈ మాట అనుకుంటూ, నవ్వుకుంటూ,—"సరి! బయల్దేరదాం లాంఛనం అయ్యాక, నాలుగు రోజులాగి

నాచు లాగించే పని ముందు ప్రారంభించ మంటాను. మీరు కాస్త ఓ కంట మమ్మల్ని కని పెట్టి ఆఫీషరీస్ వారిని... !''

''అయ్యోరామా! మీరింకా చెప్పాలా ? మీపని వేరూ, మాపని వేరూనా ?'' అంటూ అంతా పాలోమంటూలేచి కచేరీ సావిడి దాటి బైటికి రావడంతో, వెంకన్న ఇంకా దూరంగా తొలగిపోయి నిలబడ్డాడు. వాడికి వీరివెంటపడి చెరువుగట్టుకి వెళ్ళా లంటే భయంగా ఉంది.

''ఏమో కోటేశువిజమే చెప్తే?'' వాడి గుండె దడదడలాడుతోంది తలగుడ్డ విప్పి ముఖాన కారుతున్న చెమటలు తుడుచు కున్నాడు.

''ఏరా వెంకా ! నీకేమొచ్చె ?'' పలక రించాడు పోలిగాడు.

''ఏంలేదురా ! కాస్త కళ్ళు మండు తున్నాయి'' అన్నాడు నీరసంగా వెంకన్న.

''బాబుగారితో సెప్పేదేంటి?''అడిగాడు.

''వద్దొద్దు. అసలే కోపంమీదున్నారు'' భయపడ్తూ అన్నాడు.

''ఓయబ్బో! దీందుకంట అంత భయం! అయ్యగారేం పులా? బెదురుగొడ్డు లాగా యి దై పోతున్నా వే !'' అంటూ ''బాబుగారూ ! వెంకన్నగాణ్ణి పోనీయం డయ్యా నేనున్నానుగా'' అన్నాడు కరణం గారితో.

ఓమారు పోలిగాడికేసి చూసి ''సరే! యీసారి ఆ లాంఛనం నీ చేతుల మీద్ద కానివ్వు. పోరా వెంకా. అలా అని పనెగేసి కూర్చోకు!'' అంటూ ''రండి'' అంటూ పెద్దలూ పిన్నలూ తన తరపు కూలీ నాలీ జనాబా వెంట రాగా కరణంగారు పూరి మంచిసీళ్ళ చెరువు కేసి నడిచారు.

తలుపుల చాటునుంచి తొంగి చూస్తున్న బ్రాహ్మణ వనితలు, ''కరణం గారిది మంచి రాశి.— పట్టింది బంగారం కద; యీ పేరనన్నా నాచు లాగించేస్తే చెరువు బాగుపడుతుంది'' అనుకున్నారు.

భర్త నేర్పరి తనానికి ఆనందం అవధులు దాటపోతూండగా, మెళ్ళో పట్టెడా, నాలుగు పేటల పలకసర్లూ సవరించు కుంటూ, గర్వంగా అరుగు మీద కొచ్చి నిలబడ్డారు సూరమ్మగారు.

''అమ్మా! నేనూ వెడతానే...చూస్తా'' అంటూ తల్లి కొంగుపట్టి లాగింది మహాలక్ష్మి.

''కోటిగాడు రాలేదేరా వెంకా— పిల్చుకు రా.'' ''పిచ్చిముఖమా మనం చూడకోడ దమ్మా— ఆకూడు మనం తింటామా పెడ తామా? నీకు చక్కగా గజ్జెల వడ్డాణం చేయిస్తా యీసారి '' తల్లి- పెళ్ళికూతు రైతేకుందనపు బొమ్మలాగా మెరిసిపోవాలి'' కూతురు బుగ్గలు పుణికి ముద్దు పెట్టు కున్నారు.

''ఏమిటే అక్కయ్యా! దాన్ని తెగముద్దు చేస్తున్నావు? బావగారేరీ?'' అప్పుడేవస్తూ అడిగాడు. కృష్ణకి దూరంలోకి చేయిచాపి చూపెట్టింది సూరమ్మగారు—సపరివారంగా రాజ రీవితో వెడుతున్న భర్తని.

''ఏవిటే? బావే కొట్టేశాడా యీసారి? అనుకున్నాలే!''

''అనుకోడ మేమిటిరా - నువ్వులేవూ?'' వింతగా అడిగింది తమ్ముడి ముఖంలోకి చూస్తూ. వాడి వాలకం చూస్తే ఆమెగారి కేదో అనుమానం తలెత్తింది కాబోలు.

''భలేదానివే! నిన్న రాత్రి నేను పూరె ళ్ళాను. ఏరా వెంకా! బస్సు కెదుతుంటే నన్ను చూడలే?'' గదమాయించాడు.

''లేదండి బాబు! నేనేం చూడలేదండి. నాకేం తెలియదండి'' ఒణికిపోతూ బదులు చెప్పేశాడు గబగబా—వెంకన్న.

''అర్రె! దండాలండి అన్నావు కదరా ! సర్లే— కల్లుపాక దగ్గిరనుంచి వస్తున్న



వాడివి— చూసినా చూశానని చెప్పావా?"
లోపలికి నడిచాడు గోపాలకృష్ణుడు.

"ఏరా! నిలబడిపోయావేం?"

"కోటీశుకి ఒళ్ళెచ్చగా వుందండమ్మా! జబ్బులాటిది కాస్తోంత వస్తుందేమో..!"

కోటిగాడు

"అలవాటే కదరా!, పని ఎక్కువుంటే; మీకు రోగం పుట్టుకొచ్చి ముంచుకొస్తుంది. పద-" అని లోపలికి వచ్చాపోయారు సూరమ్మగారు. ఓ క్షణం నిలబడి మాట్లాడకుండా యింటిదారి పట్టాడు కోటిశుగాడు. 'దారిపొడుగునా వాడి మనస్సు కీడు శంకిస్తూనే ఉంది. "ఏరా గెలిచి వోడివి— నువ్వలా డీలాగా వున్నావేం? న రు

రెండు నెలలు పుత్తానే యిచ్చేవస్తుందని కాబోలు" తెలిసిన ముఖాలు ఎదురైతే దారిలో పలకరించినా, వెంకడికని వినపడ్డం లేదు. "చెరువు—చెరువు" అదేమాట వాడి చెవుల హోరెత్తి పోతోంది. ఎలాగో తెలియకుండానే ఇంటికెళ్ళి వచ్చాడు. కోటిగాడింకా మంచం మీద పడుకునే ఉండడం చూసి వాడికి కాస్త ప్రాణం కుదుటపడింది. ప్రతిరోజూ వేలం పాడానికి తైతే అని ఆడిపోయే కోటిగాడు వీడేనా అనిపించింది వెంకన్నకి.

"ఏం మావా? వచ్చేశావేం?" ఆశ్చర్యంగా అడిగింది.

"నాకేటో చెరువుకాడి కెళ్ళడానికి భయంవేసింది నూకాలూ" కోటిగాడు చెప్పింది నిజమైతే?

మంచంమీద లేచి కూర్చున్నాడు కోటిగాడు. వాడికళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. వాడి వొళ్ళు జ్వరంతో పేలిపోతోంది.

"నేం నూకాను బాబూ! నిజమే— నిజమే. పోలిగాడు..." ఏదో వాగుతున్నాడు.

"పూజారయ్య ఇచ్చిన మందు వేశాను మావా! ఫరవాలేదులే. గంటకాడా కనిపించాడా?" అడిగింది — ఓ మూలన్నయినా తాయెత్తు కడతాడని —

"సుబ్బారావుకోనే — కొంపలంటు కుంటాయి?" అన్నాడు వెంకన్న

ఆపూటకి స్తిరంతి చిక్కిందుకా కుటుంబం — తింటానికి లేకగాదు, మనసుల్లో శాంతిలేకపోయినా—మింగలేక కొంచెం లాగ వగిలే పీకటి చేసుకుని పడుకున్నారు.

5

వారం రోజులు గడిచిపోయాయి. కానీ, కోటిగాడున్న, ఏం జరిగిన విడిపోనాలూ బయట పడలేదు. వెంకన్న కాస్త గట్టిగా వూపిరి పీల్చుకోడం ప్రారంభించాడు.

"క్షురవేధన! పీకటిన పోయి దడుసుకుని వుంటాడు" అని మనసుకి నచ్చచెప్పు కోడం ప్రారంభించాడు. పని పాటల్లో హుషారు చూపెట్టడం మొదలెట్టాడు.

"ఏరా వెంకా! కోటిగాడేడీ? గాదెం?" అప్పు పత్తుయ్యా వారం రోజుల్లో ఓనెయ్య సార్లనా నేసి వుంటుంది నాగమ్మ.

"వాడికి జరం అమ్మాయిగో రూ! వస్తాడమ్మా!" అంటున్నాడు. నూకాలుకి కూడా కాస్త ధైర్యం వచ్చింది. ఓరోజు కుండీ పాటని నిలదీసి "టీచరమ్మ ఏం మారి పోయిందోగాని; కోటిగాడు మనలో లేడు కాంగా బాబా! నాకెందుకో ఆమన్ని తల్చుకుంటే భయమేస్తుంది." అంది. దాని మాటలకి నవ్వేశాడు అహమ్మద్ బాబా.

"నూకాలూ! టీచరమ్మకి కోటిగాడంటే చాలా యిష్టం. వాడు బాగా చదవాలని వింతో తహ తహ లాడుతుంది. చూస్తుండు వీ కళ ముందే వాడ్ని..."

"నాల్లాలు." బాబా మాటని పూర్తి కానివ్వలేదు నూకాలు. వాడి నామె ఛాయకి రానివ్వదు. "ఆమ్మోరి కిష్టమైన వాళ్ళే కద ముందు చచ్చేది. నా బిడ్డ నాకు దక్కాలంటే వాడు టీచరమ్మ దగ్గరకి పోకూడదు" భయపడుతూ అంది నూకాలు.

"ఏట్రా మంతనాలు? ఏంటి గొడవ?" భుజంమీద ఖాళీ గోనెల దొంతర వేసుకుని యింకో చేత చాపాటి కర్ర వూపుకుంటూ వస్తున్న పోలిగాడు నూకాలుని నిలదీశాడు.

"ఏం లేదన్నా! కోటిగాడు మసలడం లేదింకా. అదే జయింగా వుందన్నా"

"పిచ్చి ముఖమా! బాబుగారి పేరు చెప్పి డాక్టరుని పిలిపించి మందేయమనక కొంపలో పడేసుంచావా? నెల మళ్ళీ డాక్టరుగారు వూరువెళ్ళారంటే నెల తిరిగిదాకా రారు" హెచ్చరించాడు.

"అలాగే అన్నా! కానీ, వాడొళ్ళు పేలి పోతున్నాది. తెలివి లేదు" జాలిగా అంది నూకాలు.


"మంచంతో లేవే ... పెద్ద!" అను కుంటూ సాగిపోయాడు పోలిగాడు.

"బాబా! నీకు పుణ్యముంటుంది, చిన బాబుకి చెప్పి యీ టీచరమ్మని పంపేమన రాదా?" ప్రాధేయపడుతున్నట్లు అంటున్న నూకాలు పోలిగాడు రావడం చూడలేదు. బాబా అలాగే వుండిపోయాడు. అది చూసి పోలిగాడ్ని చూసింది నూకాలు. ముఖంలో కత్తివాటుకి నెత్తురుచుక్క లేకుండా అయి పోయింది.

"ఏంటే నూకాలూ నాగాడ దాస్తున్నావు? నాకు తెలదనుకున్నావా? నువ్వు టీచరమ్మ గురించేనా చెప్తుంటా?..." భుజంమీద బరువు కాస్త అలాగ మంచి యెత్తు సర్దు కుంటూ అడిగాడు పోలిగాడు.

"నాకేకాదే! యీవూరి పెద్దలందరికీ తెలుసు ముఖ్య వ్యవహారం. నీ మొగుడు జాగ్రత్త అని వినగానే నీకు చెప్పదామను కుంటున్నాడు." విషపునవ్వు నవ్వుతూ అంటున్న పోలిగాడి మాటలకి వులిక్కిపడి చూస్తూ పోయాడు అహమ్మద్ బాబా!

"సారా కుంటాడా! పాపం పోరుషం పొడుచుకొచ్చేసింది. ఏ నాటకాలాడుతావు? కోటిగాడింపెద్ద కలెక్టరౌతాడా? కాంపౌండరవ్వాలా? ఏటికి దొంగపడుపులు అర్ధరాత్రిపూట?"— ఓ క్షణం నవ్వి ఆలోచించు నూకాలూ! "ఏ లాగూ గింటి అడగాలు లైనా ముంగ మోసి యీమెకి లా వీధిన బడిందా? అందులోని పేసిన కొంపలో పుట్టి?" నూటిగా అడిగాడు.



కోటిగాడు

"హుఁ! ఇందిరమ్మ చదువుకుందిరా! ఇలాంటి పల్లెల్లో కోట్లకొద్దీ కోటిగాళ్ళు అలాంటి అమ్మలకోసం పడిగాపులు పడి వున్నార్రా! ఏదో నోటికొచ్చినట్టు వాగి, లేని అనుమానాలని పుట్టించకురా బాబూ!" బతిమాలాడు బాబా!

పోలిగాడు మీసం మెలేశాడు.

నూకాలు నిస్సహాయంగా గుడ్లప్పగించి మార్చిమార్చి చూస్తూ వుండిపోయింది.

పోలిగాడు ఇక మాట్లాడకుండా చకచక వెళ్ళిపోయాడు. వాడు కనుమరుగయ్యేదాకా అలాగే చూస్తూ వుండిపోయింది నూకాలు. ఆమె మనస్సు పరిపరి విధాల ఓ పట్టాన అంతుచిక్కని ఆలోచనలతో కొట్టుకుంటోందని, పోలిగాడు నాటిన విషబీజం ప్రాణప్రతిష్ఠ చేసుకుంటోందని ఆమె ముఖం చూస్తేనే తెలిసిపోతూంది!

"నూకాలూ! నువ్వు పోలిగాడి మాటలు నమ్ముతున్నావా? టీచరమ్మకి వివరాలు లేనంతమాత్రాన, అలా అనుకోవచ్చా ఏటి! నాకూ, వివరాలు లేరు. అమాటకొస్తే నీకూ నీ మొగుడికి వివరున్నారు చెప్పు?" ఆమె వెలాగైనా టీచరమ్మ మంచిదనీ, కోటిగాడి బాగు తప్పించి, ఆమె కితరంగా ఏ ఆలోచనా లేదనీ నమ్మించాలని అహమ్మద్ బాబా ప్రయత్నం.

"ఒక్క కోటిగాడంటేనే ఎందుకంత ఇష్టం?" అనుమానంగా అడిగింది నూకాలు.

"వాడికి చదువుకోవాలని ఉందికనక, పైకి రావాలని వుందికనక. వాడికీ హరిజనవాడలో మీ అందరిలాగా మగ్గి అదే రాత అని అనుకోవాలని లేదు కనుక... వాడెంత తెలివైనవాడో అమ్మని అడుగు నూకాలూ!" నూకాలు మాట్లాడకుండా నడవడం ప్రారంభించడంతో, కూడా నడుస్తూ మాట్లాడుతూనే ఉన్నాడు.

"నేను నమ్మను. నేనిప్పాడే కోటిగాడ్ని పెద్దబాబుగారి పాదాల ముందు పడేసి రక్షించమంటాను." నడక వేగం హెచ్చించింది నూకాలు.

నిరాశా నిస్పృహలు ఆవులుకోగా, చూస్తూ నిలబడి పోయాడు అహమ్మద్ బాబా! తనకే కొంపముంచి పాతవస్తాద్ బాబా అయివుంటే పోలిగాడినో పట్టుపట్టి వుండే వాణ్ణి కదా అనుకున్నాడు కుంటి బాబా!

వాడి ప్రాణం ఆవేదనతో కుంచించుకుపోతోంది. ఇక ఎటూ వెళ్ళబుద్ధి కాక, లిప్పగా ఇటికేసి నడిచాడు.

ఇందిర నిజంగానే అన్న పని చేసేసిన్ని ఋజువు చేసుకుంది ... వెంటనే ముందు పనిపాటలు సాగించడానికీ, స్వేచ్ఛగా అలా కళ్ళు తెరిచేటానికి అనువుగా, అగ్రహారంలో నూర్కలు మూయించేసేవారు కానీ ఇందిర మూయలేదు సరికదా, ఆ చోటు నుంచి కదల్లేదు తను. అధికార యుతంగానూ, అనధికార పద్ధతుల్లో నూ కూడా ఇందిరని ఏం చేయలేక పోవడం కృష్ణకి చాలా చిన్నతనం అనిపించినా ఊరి నెట్టుపడితే యింకా ఏం ఇబ్బందులు ఎదురవ్వనున్నాయోనని, మాట్లాడక వూరుకున్నాడు. సర్కారీ సారా అంగళ్ళనే గుత్తి బేరం చేసి పని ముగిద్దామనుకున్నాడు — అలాగే కానిచ్చాడు కూడా!

అగ్రహారంలో కొంపల్లో పిల్లల బడికి పంపం అనేవాళ్ళు ఎక్కువ కావటంతో, టీచరమ్మకి ఊళ్ళో బడిని సక్సెస్ పెరిగింది. "ఏదో కాస్త పిలదొక్కుకోగలిగే ... వచ్చింది— అంతేచాలు; అని సంతోషపడ్డాం ... ఆనందించింది ఇందిర. కానీ నెలం తరవాత కోటిగాడు ... వింతగా తోచింది. ... తరగతి ... శాంక్షన్ తెచ్చింది. బాబా చెప్పాడు కోటికి జ్వరమని. వెళ్ళి ... ఇలా వూరుకుంటుందా ... వూరు ఇందిర హరిజనవాడ వెళ్ళాలని ... యించుకుంది... నూకాలు ... సర్ది సిద్ధమవుతుంటే, ... వినిపించింది. "అరె బాబా! అప్పుడే వచ్చేశావే! నాతో కూడా హరిజనవాడకి వస్తావా? కోటిగాడిని చూసివద్దాం!" అడిగింది. ఏమీ బదులు రాకపోవటంతో ఆశ్చర్యంగా బాబా ముఖంలోకి చూసి "ఏం బాబా! ఏమైంది? అలావున్నావెందుకు?" ఆత్రంగా అడిగింది— నిరుత్సాహంతో నిండి పాలిపోయివున్న బాబా ముఖం చూసి. ఏదో అనుమానం ఆమెలో కూడా తలెత్తక పోలేదు.

"నువ్వక్కడికి వెళ్ళకుమేటి! అనవసరం. కోటికి ఒంట్లో 'బాగున్నాక వాడేవస్తాడులే'", అన్నాడు.

"అరె- వాడికి చాలా జ్వరమని నువ్వేకద చెప్పావు?"

"కాని! అక్కడ నీకు మంచి జరగదు బేటీ! వద్దు!" అన్నాడు. "పోలిగాడిలా అన్నాడని యీ తల్లికి ఎలా చెప్పగలను?" అనుకున్నాడు.

"నువ్వేదో దాస్తున్నావు బాబా! చెప్పు. అదేం అయినా నాకు భయంలేదు' అంటూ బాబాకి పక్కగా కూలబడింది.

అప్పటికే కొద్దిగా చీకట్లు చుట్టూ అలముకుంటున్నాయి. చుట్టూ చెట్ల మీద పక్షుల అరుపులు ఆ ప్రశాంత సమయంలో వింతగా, గట్టిగా వినిపిస్తున్నాయి... బాబా సందిగ్ధంలో పడ్డాడు.

"చెప్పు బాబా! నువ్వు నా తండ్రిలాంటి వాడివి. ఈ వూరు వచ్చింది మొదలు నన్ను కాపాడుతున్నావు. నీ కూతురుకేదేనా చెప్పటంలో యింత సందేహిస్తావా? చెప్పు."

'బేటీ! పాపిష్టినోళ్ళు వాగుతాయి. నరంలేని నాలుక ఏదిపడితే అది అనగల్దు. నువ్వు కోటిగాడికి చదువు చెప్పడం, వాడు నీ మీద అంత అభిమానం కల్గివుండడం, కరణం గారి బావమరిదికి కసిగా వుంది. వాడి కుడి భుజం పోలిగాడు, నూకాలుకి ఏదేదో చెప్తున్నాడు. నేను చెప్పి చూశాను బేటీ! కాని..."

ఒక్కక్షణం నిశ్శబ్దంగా వూరుకుంది ఇందిర. తరవాత తేలికగా ఓ నవ్వు నవ్వేస్తూ, "ఇంతే కద! బాబా, ఒంటి ఆడదాని శీలం మీద రాయి వేయని మగవాడు అరుదు. ఏక గోపాల కృష్ణుడు లాంటి వాళ్ళకి అదే వృత్తి. వాళ్ళ మనస్సులూ, బుద్ధులూ కూడా అంతకంటే ఉన్నతంగా ఎదగలేవు. చూడనూలేవు. దీనికి చాలా కారణం ఉంది. ఇదిప్పుడు ఎవరికి చెప్పినా అర్థంకాదు బాబా! పద నూకాలుకి నేను చెప్తాను కోటిగాడిని చూసివద్దాం" ఎంతో హాయిగా మనసు తెరిపిన పడ్డట్టు లేచి నిలబడింది ఇందిర.

"బేటీ వాళ్ళు అలగాజనం. ఏదైనా అంటారు. చేస్తారు. నువ్వు వెళ్ళకపోవడం మంచిదేమో ..."

"పిచ్చి బాబా! అలగా జనాల్ని విన్నాళ్ళు అలాగే ఎదిరిస్తాం. నిజా నిజాలు చెప్పి ఒప్పించాలి. మార్చాలి. వాళ్ళేదో అరుస్తారని, అవమానిస్తారని భయం దేనికి పద పద." అంటూ బయలుదేర దీసింది ఇందిర.

* * *

నూకాలు తిన్నగా అమ్మగారి కాళ్ళకి మొక్కింది. "మీరే కాపాడాలమ్మా నా బొట్టిగాడ్ని. బాబుగారికి చెప్పించి, మందు ఇప్పించాలమ్మా! ఒళ్ళు తెలియక పడున్నాడు" ఏడుస్తూనే అడిగింది

"వెధవ! పని దొంగై పోయాడు. అందుకేనేమోనే అలా వేషాలు."

"కాదండమ్మగోరూ! ఏదేదో కలవరిస్తుండాడు..." గబుక్కున నాలుక్కరుచుకుని, మాట ఆపేసింది నూకాలు "అమ్మ బాబోయ్! ఒక్క క్షణంలో..." అనుకుంది.

వింతగా నూకాలు ముఖంలోకి చూస్తూ, నిలబడిపోయారు సూరమ్మగారు దాని తడబాటు, ఆశ్చర్యంగా తోచింది ఆవిడగారికి.

"ఏనిటే! అలా ఆగిపోయావు?"

"ఏం లేదండమ్మగోరూ! ఉష్ణం జాస్తిగా వుండి పేలుతున్నాడండి."

ఆ మాటతో కుతూహలం హెచ్చిపోయింది సూరమ్మగారికి "ఏమంటున్నాడే! ఏదైనా గాలీ ధూళీ పట్టిందా ఏనిటి కొంపతీసి!" అడిగారు.

"డాకటరు మందేస్తే తగ్గిపోతుందండి. పెదబాబుగారి నేనా, చినబాబుగారి నేనా ఓ చీటీ ముక్క దయచేయమనండి."

"ఆ... అయల్లోపతీ మందులు పని చేస్తాయా పాడా? హాయిగా యింత కషాయం కాచి పొయ్యి. నుదుటికి యింత శొంఠి పట్టు వెయ్యి గంజి పొయ్యకో పూటా. టక్కున తగ్గేస్తుంది." ఔషధం సూచించారు సూరమ్మగారు.

ఉస్సురంటూ ఊరుకుంది నూకాలు. దాని శరీరం ఇక్కడే ఉందిగాని, మనస్సు కోటిగాడి మంచం చుట్టూ తిరుగుతోంది.

"నే నెళ్ళి మళ్ళొస్తానమ్మా" అంది.

"సర్లేవే పో. అయ్యగారు కూడా లేరు పోవే!" అన్నారు సూరమ్మగారు. కోటిగాడు రాకపోతే కష్టం కానీ, వాడి జ్వరం బాధ ఆమెగారికేం బాధ?


నూకాలుని దారికేసి అటకాయించి "నూకాలూ...కోటిగాడు ఏడున్నాడా?" బాధగా అడిగింది మహాలక్ష్మి.

"ఇంద... ఇది దేవుడి కుంకం. పెట్టు తగ్గిపోతుంది." అంటూ ఎత్తి దానిచేతిలో యింత కుంకం పడేసింది. ఆ చిన్ని చేష్టకి మనసు పొంగిపోయింది నూకాలుకి. ఎక్కడలేని దుఃఖం పొంగుకొచ్చింది. "నువ్వు చల్లగా వుండాలి మాలచ్చమ్మా! దేవుడు నిన్ను చల్లగా చూస్తాడు" అంది కళ్ళొత్తుకుంటూ.

"ఏడవకు. నాకూ ఏడుపొస్తుంది" అంటూ పారిపోయింది మాలచ్మి మళ్ళీ ఏ అమ్మగారో చెవక్కి పిలిచి పని అప్పగిస్తారేమోనన్న భయంతో, ఇంటికి దారి తీసింది నూకాలు.

* * *

"ఒరి పోలిగా! నీదిరా రిటీ గింటు బుర్ర! ఉలుకూ పలుకూ లేకుండా ఎంత పని సాదించావురా!" బ్రహ్మానంద పడిపోతూ గోపాల



కోటిగాడు

కృష్ణ జేబులో చెయ్యి పెట్టాడు. అయ్యగా రెండురూపాయల నోటు పారేస్తారని ఎదురు చూసిన పోలిగాడికి, నిరాశే ఎదురైంది. జేబులోకి పోయిన చెయ్యి– నింపాదిగా ఓ అంకపొగాకు చుట్టని బయటకు లాగింది.

"ఊ చెప్పు చెప్పు! ఇంకా ఏమైంది?" చుట్టకొన కొరికి తుపుక్కున వుమ్మేస్తూ అడిగాడు గోపాలకృష్ణ.

"ఏటుంది బాబూ! ఆమాటకి నాకాలు చిమ్మతిరిగి పోనాదంటే నమ్మండి ఇకచస్తే టీచరమ్మ దగ్గరకా కోటిగాడిని చేరనివ్వదు. ఇంత చదువూ చదివి, ఇంటెనక చచ్చి నట్టు మనకొంప పాలికాపాడేవాడు. బాబూ! గూటికి చిలక గూడ్లోనే ఉన్నట్టు కూకుం డాది. మనకా వ్యవహారం ముదరలేదు– ఏంటికథ?" విశేషాలు చెప్పకపోతారా చినబాబు అని అడిగాడు. కాని ప్రతి సన్నాసి వెధవకీ నిజం చెప్పాలంటే కష్టం!

"ఏడిశావురా పోలిగా. మహా గట్టి దికమెంగేషను కేసు. మనం తొందర బడితే మన కొంపలకే చిచ్చు. రేపు బావ వచ్చేస్తా డింక– ఏటి? నాపని మొదలెట్టారా? లేదా? రేపైనా ఆరంభించేయాలి" మాట మార్చేస్తూ అడిగాడు గోపాలకృష్ణ.

నిజానికి అతగాడికీ వాతావరణం భరింప రానంత భయంకరంగా వుంది. కాలం గడవను, గడవను, టెన్షన్ పెరిగిపోతోంది. నిజంగా చావక, వాడెక్కడో తేలి, సత్యంగా మిగిలితే కొంపలంటుకుపోవూ!" అదీ అసలు బెంగ. "రేపెలాగేనా లాగించేయాలి ఏం" హెచ్చరించాడు.

"అలాగే బాబుగారూ... ఆ పొలం..." నసిగాడు పోలిగాడు.


"ఓరోరి! ఏంటిరా? ఆ తొందర– గా గాగా– ఎన్నికలైపోయేట్టు, కొత్తమంత్రులొచ్చేట్టు, నాటకాడేస్తున్నావు? కాస్త ఓపికపట్టు, ముందు కౌలు చేసుకునే ఏర్పాటు, తరవాత పట్టా ఇప్పించే ఏర్పాటూ చేయిస్తాము... ఏటిరా! చదువు పిచ్చి కోటిగాడి కేమిటటా?"

"ఆడో మాలోకం. వెంకన్న కల్లుపాక కాడికెక్కడా రాకుండా కొడుక్కి కాపలా కాస్తున్నాడు. ఏదో వుంది– అర్థం కావడం లేదయ్యా... ఎక్కడికి పోతాడ్లే చెప్పకోక!" నసిగాడు. "మీదగ్గిరో, కరణంబాబు దగ్గిరో చీటీ తీసుకుని డాక్టరు బాబుని చూడమని చెప్పానండి."

"త్వరగా చూడమను. ఇహా డాక్టరుబాబు పోతాపోతానని బెదిరిస్తున్నాడు" అంటూ చావిడిలోంచి లేచాడు గోపాలకృష్ణ. "నే వస్తానండయ్యా! దండాలండి" అంటూ పోయాడు పోలిగాడు.

గోపాలకృష్ణుడి మనస్సు తప్పుచేసినవాడి మనస్సులాగా నిలవనివ్వడంలేదు, కూర్చో నివ్వడంలేదు. పనిపని ఎంతైనా, చెన్నైనా, బాధలేదు, అదేదో తంపోలే. దాన్ని ఎవరి నెత్తినో పెట్టడమో, తనే కిరీటంగా పెట్టు కోవడమో చేసేస్తే నిశ్చింతగా వుండవచ్చు. ఇదేం సస్పెన్సు– బాబూ! హిచ్‌కాక్‌ని మించి వుంది" అనుకున్నాడు. గడనాటించి పోలిగాడిని పదేపదే ప్రశ్నించలేదు; అదే జ్ఞాపకం పెట్టుకుని లాగి వాడెక్కడ ఏం వాగుతాడోనని అదో భయం. నిజంగా చెప్పినపని చేశాడో లేదోనని అనుమానం– రెండూ రెండు వైపులా పీకేస్తుంటే– మనశ్శాంతి ఎక్కడ? ఇక పక్కలో పాము లాగ ఇందిర అతని ప్రాణానికి కొరివిలా దాపురించింది. కంటి ఎదురుగా వుండనివ్వలేదు. కమమరుగా తగిమెయ్యలేడు... చిత్రహింస పడుతున్నాడు గోపాలకృష్ణ.

(ఇంకా వుంది)


మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ల వుతుకే
Supreme
det
detergent washing cake
Shilpi DM 88A/TB Tel



పందెం

శ్రీరంగం

అది రిక్వెస్ట్ బస్‌స్టాప్ అని బస్సు నడిపే వాళ్ళే మరిచిపోయేరు. అందుకే ఎన్నో విధాల ఎన్నో సైగలతో ఎవరేనా ప్రాధేయ పడినా బస్సు ఆపరు. అక్కడ ఎవరైనా నిలబడ్డారంటే, ఆ స్టాప్ గురించి తెలియని వాళ్ళేనా కావాలి, లేకపోతే ఆడపిల్లలయినా కావాలి.

ఆస్టాప్‌కి వొకస్టాప్ ముందూ తర్వాతా అమితంగా జనం. బస్సు గురించి వేచి ఉంటారు. ఆ జనాన్ని చూసి ఆఫీస్లూ, స్కూలు వేళల్లో బస్సు ఆగదు. అంటే ఆ మూడు స్టాపులూ ప్రజలకు కొన్ని సమయాల్లో లేనట్టే.

అక్కడ అర్భకులూ, ఆడపిల్లలూ అసలే నిలబడరు. నిలబడే వాళ్ళంతా వయస్సులో ఉండి పరిగెత్త గలిగేవాళ్ళే. బస్సుని సాధారణంగా స్టాప్‌కి కొంచెం దూరంలో ఆపుతారని తెలిసి బస్సువెనకాలే పరుగెత్తుతారు బస్సుని చూస్తూనే! దొంగలాగ ముందర బస్సు పరిగెడితే, వెనుక ఆ దొంగను పట్టుకొనే వాళ్ళలాగా వీళ్ళూ! వొక్కోసారి బస్సు ఎక్కకుండనే ఆమూడు స్టాపులూ దాటేస్తూంటారు.

రాజారావుకి ఆఫీసు కొత్త, ఇల్లు కొత్త, సంసారం కొత్త యిలా బస్సుల వెంబడి పరిగెత్తడాలు కొత్త. మొదటిరోజుపరిగెత్తి చెప్పు తెగ్గొట్టేసుకున్నాడు. రెండోరోజు పెన్ను పారేసుకున్నాడు. మూడవరోజు కాలు జారి చిన్నచిన్న దెబ్బలు తెచ్చుకున్నాడు.

యీ అవరోధాలతో రోజూ ఆఫీసులేటే! అతని కొలీగ్స్ 'నాయనా ప్రొబేషన్ మీద ఉన్నావు, మొదటిరోజు నించీ యీ లేట్లు ఏంటి ?' అంటూ అతని క్షేమంకోరే వాళ్ళలాగ అడిగేరు.

రాజారావుకి అపాయింట్‌మెంట్ తెచ్చుకొనేందుకు చెప్పులు అరిగేయి. అది నిలుపుకొనేందుకు చెప్పులు తెగపోతున్నాయి, వారం రోజుల్లో వొకే చెప్పు తెగినచోట తెగకుండా నాలుగు చోట్ల తెగింది. 'మొదటి జీతం అయినా ఎత్తుకోకుండా యీ చెప్పుల మీద పెట్టుబడి వొకటి' అని విసుక్కుంటు న్నాడు.

రాజారావు బెడ్‌మీదినుంచి లేస్తూ కిటికీ లోంచి చూస్తాడు. నిర్మానుష్యంగా బోసిగా కనపడే బస్‌స్టాప్‌లో ఖాళీగా అవసరం ఉన్న దానికంటె, యింకో రెండు నిముషాలు ఎక్కువగా ఆగే బస్సు కనపడుతుంది. అతనికి ఆత్రం ముంచుకు వస్తుంది 'అవసరమైనపుడుతప్ప మిగతా సమయాల్లో యీ బస్సులు వొకటికి పది కనపడ్తాయి. మనుషులు స్టాపుల్లో లేనపుడే నడుపుతారేంటి యీ డ్రయివర్లు ?'

ఖరలో బస్సులు పరిగెత్తుతూంటే అతను బాత్‌రూం ముందర నలా నీళ్ళ గురించి పచార్లుచేస్తూంటాడు అలా ఎదురు చూసి 'యిక యీరోజుకు నీళ్ళురావు పౌడరు స్నానమే గతి' అని ముఖానికి పౌడరు అద్దుకునే టైములో 'ఉష్' అంటూ నీళ్ళు వచ్చిన శబ్దం వినిపిస్తుంది.

'స్నానంచేసి బయలుదేరండీ' అంటూ హేమ. కొత్త పెళ్ళాం మాట మన్నించక పోతే నొచ్చుకోదూ.

వైకుంఠపాళి లాంటి ఉదయాన్ని దాటి ఆఫీసులో కాలు పెడితే అక్కడ అద్దాల తలుపుల వెనకాల, కింగ్‌సైజ్ గోల్డ్‌ఫ్లాక్ తాగుతూ పాములాంటి ఆఫీసరు కళ్ళతోనే తన్ను మింగేస్తూ, నోటితో ఆరోజు చాలా అసహ్యంగా తిట్టేడు స్టుపిడ్, ఫూల్, ఇడియట్ అన్న పదాలు వాడుతూ. అందరి ముందూ తన్ను అలా అనేటప్పటికి బిక్కచచ్చి పోయేడు. 'సారీ సార్' అని తన శరీరాన్ని కుర్చీలో చేరేసేడు. తన చుట్టూ ఉన్న వాళ్ళు తన స్థితికి జాలిపడుతూ అయ్యోపాపం అన్న ముఖాల్తో కనిపించేరు

సాయంత్రం యింటికి వెళుతూంటే హెడ్‌క్లర్కు 'నాయనా, నీ చాపకింద నీళ్ళు వచ్చేరోజు దగ్గరపడింది' అంటూ గట్టిగా మందలించేడు.

'రాజారావ్ రన్నింగ్‌లో మెడల్సు కొట్టే! యూనివర్సిటీకే గర్వకారణం అయిన మన్య

ధర్మపథం

— బులుసు వెంకటరమణయ్య

దాన, తపస్సులలో ఏది దుష్కరం ?

తపస్సు చెయ్యడం కష్టసాధ్యమైన పని. ఆ విధంగానే తాను శ్రమించి సంపాదించిన డబ్బు దానం చెయ్యడమూ కష్టసాధ్యమే! ఈ రెండు సరిసమానంగా ఉన్నట్లే కనిపిస్తాయి. చటుక్కున తారతమ్యం గోచరించదు. ఈ రెండింటిలో ఏది ఎక్కువ దుష్కరమైనది ? అనే సందేహం ధర్మరాజు అంతటి వానికే కలిగింది. ఒకసారి మార్కండేయుడు తన దగ్గరకు రాగా ఈ విషయాన్నే ప్రశ్నించాడు. దానికి ఆ మహాముని ఏమిటి చెప్పాడో తెలుసుకుంటే ధర్మరాజుతో పాటు మనకూ సందేహం తీరుతుంది. ఆ మహాముని చెప్పింది యిది -

తపస్సు చెయ్యడం దుష్కరమైన కార్యం. దానికి ఎన్నో ఉత్తమగుణాలుండాలి.

"క్షమయును, అహింసయు, సత్యము
సమబుద్ధియు, నింద్రియ నిగ్రహంబు,
శమమును బరిత్యా
గమును తపో లక్షణములు
క్రమమున నివ్వియును మార్గ్యగతి
కారణముల్"

ఓర్పు, అహింస, సత్యం, సర్వసమాన భావం, ఇంద్రియాలను లొంగదీసుకోవటం, శమం, సర్వసంగ పరిత్యాగం తపస్సుకు అవసరం. వీటిలో ఏది లేకపోయినా తపస్సు భంగమవుతుంది. ఈ గుణాలు అలవరుచుకొనుటకై ప్రశాంతమైన స్థలాలు వెతుక్కుంటూ మహర్షులు అడవులలో నివసించవలసి వస్తుంది. వారు ఉద్రేకాన్ని అణచుకోలేక ఎవరినైనా శపిస్తే—ఆ తపఃఫలాన్ని పోగొట్టుకునిపునః ప్రయత్నం చెయ్యవలసినదే!

దానం చెయ్యడంకూడా దుష్కరమే! ఇతరులకు ఇవ్వాలంటే సాధారణంగా ఎవ్వరికీ మనస్సు రాదు. ఇతరులు సంపాదించి పెట్టిన సొత్తును — తాను శ్రమపడి సంపాదించనందున— కొంత దానం చేస్తే చెయ్యవచ్చు. కాని శ్రమపడి స్వయంగా సంపాదించిన దానిని దానం చెయ్యడం కష్టసాధ్యం.

అయినా తపస్సుకంటే దానమే ఎక్కువ దుష్కరమైనది. తపస్సుకు ఒక్కచోటనే కూర్చోవాలి. వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. మానసిక శ్రమ ఎక్కువ. శారీరక శ్రమ స్వల్పం. దానం చెయ్యాలంటే డబ్బు సంపాదించాలి. దానికి శారీరకంగా చాలా శ్రమపడాలి. ఒక్కచోట ఉండడం సాధ్యంకాదు. స్వాతంత్ర్యం ఉండదు. ఇతరులకు లొంగడం మాత్రమేకాదు, సేవకుడుగా కూడా ఉండవలసి వస్తుంది. ఇలా శ్రమపడి సంపాదించిన ధనాన్ని ఇతరులకివ్వాలని బుద్ధిపుట్టదు. అది ప్రాణంకంటే తీపి. డబ్బుకోసం ప్రాణాలు విడిచిన వారెందరో ఉన్నారు. తపస్సు స్వాశ్రయం. అర్థం పరాశ్రయమై ఉంటుంది.

మరొక విశేషం— తపస్సుకంటే దానమే ఉత్తమమవుతుంది. తపస్సు చేసిన వాడు తానే తరిస్తాడు. ఊర్ధ్వగతి అతనికే కలుగుతుంది. ఇందులో స్వార్థం ఎక్కువ. దానం పరార్థమైనది. దానివల్ల ఇతరులు సుఖపడతారు; సంతోషిస్తారు.

ఈ మాటలు విని ధర్మరాజు ఎంతో తృప్తిపడ్డాడు. తపస్సుకంటే దానమే గొప్పదని అతడు ఆ మార్గాన్నే అనుసరించదలచాడు.

బస్సు పట్టుకోలేకపోవటం ఏంటి?' గతం వెన్ను తట్టింది.

మర్నాడు తెల కేన్వాస్ షూస్ తెల్ల చొక్కా, తెల నిక్కరుతో ఎప్పుడు పరిగెడదామా అని మునివేళ్ళ మీద బస్సు అనే సిగ్నల్ గురించి ఎదురు చూస్తున్నాడు.

బస్సు స్పీడ్ అధికం చేస్తూ స్టాప్ వైపు రాజొచ్చింది. ముప్పై మైళ్ళ స్పీడు అందుకుంటూన్న బస్సు చూస్తూనే కొంచెం ఆందోళన చెందేడు. దీంతో సమంగా పరిగెత్తగలడా తను. తన ప్రక్క నున్న లుంగీలూ, కుర్తాలూ, బెల్‌బాటమ్స్ తీరుబడిగా యిటూ అటూ దిక్కులు చూస్తూ బస్సు గురించి ఆశ వదులుకున్న వాళ్ళలా కనిపించేరు.

బస్సు స్టాప్ని క్రాస్ అయింది. 'రన్' అంటూ పొక్కు అరుపు అరచి పరిగెత్తడం మొదలు పెట్టేడు. తను బయలుదేరగానే తన వెనుక స్టాప్ అంతా కదలింది.

తను యిమగా పరిగెత్తేస్తున్నాడు. యూనివర్సిటీ రికార్డుని యింప్రూవ్ చేసి పరిగెత్తుతున్నాడు. ఇలానే తను కాలేజీ దినాల్లో పరిగెత్తి ఉంటే ఒలింపిక్స్‌కి ఛాన్సు ఉండేది.

బస్సు ఎంట్రన్స్ బార్ చేతికి తగల బోతూంది. ఇంతలో ఎవరో మొదట తన వేళ్ళను తర్వాత చేతిని అందుకుని లోపలికి లాగి 'ఇంకొంచెం స్పీడు అయితేకాని సరిపోదండీ మాష్టారూ' అన్నాడు బొంగురు గొంతుకతో.

'ఇంతకంటే స్పీడా, ఇదేం స్పీడో నువ్వు పరిగెత్తితే తెలుస్తుంది' అయినా నీముఖానికేం తెలుసు 'రన్నింగ్' గురించి అనుకొని తల ఎత్తి ఆ ముఖాన్ని చూసేడు.

ఆశ్చర్యం అతనే సందేహం లేదు, స్టాప్‌లో తన ప్రక్కన నిలబడ్డ ఆ లుంగీ వాలా, ఆ ప్రక్క తను— ఆ కుర్తావాలాయే. ఆఖరికి ఆ పంచె ఆయన కూడా ఎక్కి పోయేడు వీళ్ళందరూ జడుల్లా స్టాపులో నిలబడ్డవాళ్ళే.

మెడల్సు పొంది కాలేజీల్లో పరుగు పందెం గెలిచేడు కానీ వీళ్ళో ఆఫీసుకు టైముకి వెళ్ళేందుకు— అంత పెద్ద ఆయుధాన్ని వాడుతున్నారు.

తను వీళ్ళతో సమంగా పరిగెత్తి బస్సు అందుకోగలడా ?

వీళ్ళతో సమంగా తను ఎప్పుడూ పరిగెత్తలేదు.

ఆఫీసుకి టైముకు ఎప్పుడూ పోలేడు. మరి నడిచిపోవడం ఉత్తమం చాలా బాగా అనిపించింది తన నిర్ణయం

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

కల్పన — బొంబాయి

నూతన సంవత్సరంలో స్త్రీకి వుండదగ్గ ప్రత్యేకత ఏమిటి ?

వర్కింగ్ ఉమెన్ లెవెల్ కి దిగజారింది ఈనాటి స్త్రీ ప్రతిపత్తి. ఆడది ఆడదానిగా ఏ దేశం వెళ్ల లేదు. కొన్నాళ్లు పోతే — ఒకరి భార్యగానో, ఒకరి చెల్లెలిగానో, ఏ ఒకరిపై ఆధారపడే జీవిగానో మాత్రమే ఆమె ఉనికి!

ఆర్. జి. పి - రాయగడ

సంసారమనే సాగరాన్ని చివరివరకు ఈదలేక కొంతమంది ఆహుతి అయి పోతుంటారు దేనికి ?

అలసిపోయి!

వై. జె - కర్నూలు

మధ్యతరగతి కుటుంబాలలో జీవించే మనిషికి —అటు అంతర్గతంగా కుటుంబ పరిస్థితి, ఇటు బహిర్గతంగా నిరుద్యోగ సమస్య కృంగతీసిబాధల్లో ముంచెత్తుతాయి. దానికి ఏదైనా పరిష్కార మార్గం?

ఉంది. (1) ముందు ఆ కృంగదీసే మధ్యతరగతి మనస్తత్వానికి స్వస్తి చెప్పాలి (2) ఒకళ్లు పని చేస్తే పది మంది కూర్చుని తినడమే సంప్రదాయం అన్న ధోరణికి స్వస్తి చెప్పాలి. (3) బేషజాలకు (4) మూఢ నమ్మకాలకు స్వస్తి చెప్పాలి. అప్పుడే— పరిస్థితిని ధైర్యం చేసి ఎదుర్కోవాలన్న పట్టుదల వస్తుంది. ఉద్యోగం అంటే ఆఫీసు ఉద్యోగం ఒక్కటే కాదనీ కొంప గడప విలిసిన బాధ్యత పెద్దదై పుట్టిన పాపానికి ఒక్క వ్యక్తి మీదే వుండదనీ— అందరూ తలో చెయ్యి వేస్తే సంసార రథం రోడ్డెక్కి తరవాత గొప్పెక్కుతుందనీ ధైర్యం చెప్పుకోవాలి. అటు గొప్ప వాళ్లలో కలిసే అవకాశం లేనప్పుడు— హాయిగా ఇటు కింది వాళ్లలాగా—ఏకూ చింతా లేకుండా వున్నదే మహా భాగ్యంగా జీవితం మలచుకోవాలి.

వి. ఆర్.ఆర్. - కలకత్తా

జీవికి మృత్యువుకి తేడా ఏమిటి?

ప్రాణం.

సంతోషమే సగం బలం. మరి గర్వం?

ఆ బలం యిచ్చే మనస్థైర్యం.

కె. ఎస్. కె. — ఆదోని

ఈ ప్రపంచంలో నమ్మదగ్గది ఏది? నమ్మలేనిది ఏది?

మనిషి మనస్సు.

ఈ 1978 లో కూడా దెయ్యాలు ఆత్మలు సంచరిస్తున్నాయని పెద్దలు చెప్పుచున్నారు. మీ అభిప్రాయం?

జీవన వేగం ఎక్కువైన కొద్దీ జీవితం మీద ఒత్తిడి కూడా ఎక్కువ అవుతుంది. అది తట్టుకోలేని మనస్సు ఎటునుంచి తప్పుకోవాలా అనిదారులు వెతుకుతుంది— అలాంటి దారుల్లో హిస్టీరియా, పిచ్చి— ఒక రకంవి! ఈ నమ్మకాలు, నమ్మించడాలు— ఒక రకంవి. అంతే.

ఎమ్. బి. ఎస్. - చక్రోపేట (చిత్తూరు)

భార్య భర్తను ఎంత ప్రేమించినా భర్త మటుకు అహంకారం, కోపం చలాయిస్తాడు. ఎందుకు ?

మగవాడినన్న— ప్రత్యేకత నిలుపుకోడానికిదో దారి, వ్యక్తిత్వం లేని మగాడికిదొక్కటే దారి.

ఎమ్. బి. — గుంటూరు

నా శుభాకాంక్షలు. ఎందుకంటారా ? వినూత్న విలక్షణ వైఖరిలో అనుభవాల సమ్మేళనంలో ప్రయోగాత్మకమైన ప్రయోజనాత్మకమైన జవాబులనిచ్చే వేదికగా ప్రశ్నావళి నిలిచినందుకు.

చంపేశావయ్యా! ఇంకా ఏదో మామూలుగా మాట్లాడుతున్నందుకు — అభినందించాలనుకుంటున్నా! మరీ అంత బాధ్యత నా పై పెట్టేస్తే ఎలా? ! వద్దు. ఏదో సరదాగా సాదా సీదాగా నన్నిలా రాయనివ్వు. విజ్ఞానం వినూత్నం పెద్దలకి వదిలేశాను!

ఎస్. వి. కె.— కొత్తగూడెం

ప్రేమించి రిజిస్టరు పెళ్ళి చేసుకుందుకు మ్యారిటీ అవసరమా?

బాగుంది వరస? మ్యారిటీ తీరాలి — ప్రేమకీ పెళ్ళికీ కూడా!

ఆర్. ఆర్. ఎల్. - సాగిపాడు

కట్నం యిచ్చి పెళ్లి చేసుకోకూడదని అనుకున్నాను. కాలేజీలో స్పీచ్‌లు కూడా యిచ్చాను. కాని కాలేజీ వదిలి యింటికి వస్తే కాని తెలియ లేదు— ఆ ఉపన్యాసాలన్నీ కాలేజీ వరకే పరిమితం అని. . .

అలా అనుకుని 'ఇంతే' అని సుకుని వూరుకుంటే ఎలా? చదువుకున్నందుకు కాస్త పట్టుదలకూడా పెంచుకోవాలి. మరీ గాలి కోళ్లలాగా ఎటుగట్టిగా గాలి వేస్తే అటు తిరిగి పోయేటంత పిరికిగా బలహీనంగా వుంటే ఎలా ?

బి. వి. ఆర్. -తుని

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఇన్నోక అమ్మాయి ప్రేమించింది. మా వాళ్ళు నాకొక అమ్మాయిని చూశారు. ఎవరిని చేసుకోను ?

అసలు పెళ్లంటే అర్థం తెలిసే తనుకో అనుమానంగా వుంది నాకు ! మీకు పెళ్ళిను రలేదు (మానసికంగా) అంచేత కాస్త ఆగడం మీకు మంచిది.

ప్రసాద్ సూళ్ళూరుపేట


నా స్నేహితుడొకడు కాకస్ లాంటి ముగ్గురి మాటలు విని నన్ను అపార్థం చేసుకుంటున్నాడు. ఏం చెయ్యమంటారు?

వేచి వుండాలంతే! తిరిగి అవకాశం రాకపోతుందా.

ఎస్ ఆర్. -విశాఖపట్నం

మీ ప్రశ్నావళికి ప్రశ్నలు పంపేవారు తమ పూర్తి పేరు రాయరు. ఎందుకు ?

పొరపాటు సోదరీ. పూర్తి పేరు, చిరునామా లేని ప్రశ్నలు ముందే బుట్టదాఖలా అయిపోతాయి. ఇక పొడి అక్షరాలువేసే రూలు మేం పెట్టుకున్నది. ఉత్తరాలు రాసే వాళ్లంతా ఒక్కలాగా వుండరు కదా? చిన్న వూళ్లలో మనుషులని పట్టుకోడం అంత కష్టం కాదు. ఈ ప్రశ్నావళిలో పేరు చూసి ఆ వూళ్ళో 'నస' పెట్టడం చూసి చాలా కాలం కిందటే పొడి అక్షరాలు వాడడం ప్రారంభించడం జరిగింది.




ఎన్నో కష్టాల కమ్మని
చిక్కని టీ కోసం

కీ. శే. కోరా

ఇది జరిగి పది సంవత్సరాలు అయి ఉంటుంది. అప్పుడు మదరాసులో అమృతబజారు పత్రిక (కలకత్తా) విలేఖరి శ్రీ ఘోష్ నాకు ఒక పెద్ద ఇంగ్లీషు వ్రాత ప్రతి ఇచ్చి చదవమన్నాడు. అది "కోరా"ని గురించి, అని ఆయన అన్నాడు.

"కోరా ఎవరు?" అని అడిగాను.

శ్రీఘోష్ ఆశ్చర్యపోయాడు. "కోడూరు రామమూర్తి నీకు తెలీదా?" అని అడిగాడు. నాకు నిజంగానే తెలీదు! అయితే ఇది జరిగిన కొంతకాలం తరువాత రామమూర్తిగారినే స్వయంగా కలుసుకున్నాను ఆయన జరిపిన ప్రదర్శన ఒకదానికి ఆహ్వానం ఇవ్వటానికి వచ్చారు కోడూరి రామమూర్తిగారు.

ప్రదర్శనకి వెళ్ళలేకపోయినా ఆయన ఇంటికి వెళ్ళాను. అదొక పెద్ద మ్యూజియమ్ లాంటిది! ఎక్కడ చూసినా బొమ్మలు, చెక్కడాలు, చిత్రపటాలు...కో. రా. గారు అన్నిటిని గురించీ వివరంగా చెప్పేవారు. ఆయన చెప్పిన దాని అంతటి సారాంశమూ ఏమిటంటే— కో. రా. గారికి పిచ్చి తెలుగు అభిమానం. ఆయన తరుచు దక్షిణాదికి వెళ్ళివచ్చేవారు. ఎక్కడ తెలుగు కుటుంబాల వారు ఏ రకం "కళాసృష్టి"లో నిమగ్నం అయి ఉన్నా, వారి వద్ద ఏదయినా అమ్మకానికి ఉన్నా వాళ్ళకి రామమూర్తిగారి చేయూత ఉండాలిసిందే!

పెద్ద ఇంట్లో ఉన్న రామమూర్తి గారు వచ్చిపోయే వాళ్ళని ఒక చిన్న గదిలో కూర్చోపెట్టి కాఫీ (లేదా మరొక పానీయం) ఇచ్చి సత్కారం వేరే చేసేవారు. ఈ ఒక్క గదిలోనే ఆయన స్వయంగా వేసిన బొమ్మలు కొన్ని ఉండేవి. ఆయన దేవీ పసాదరాయ చౌధరి వద్ద చదువుకున్న వారే

ఒకసారి ఆయన నాతో ఏదో చెబుతూ, "నేను చెప్పింది సరికాదు, అన్నాడు ఒక అమెరికన్! ఏం దు క న్నా ను. నాకు సంస్కృతం వచ్చు, అని వాడు మొదలు పెట్టాడు. నీకు సంస్కృతం వచ్చు, నేనే సంస్కృతాన్ని అని వాడి నోరు మూశాను!" అని నవ్వారు.

ఇంకొకసారి— ఆయనని చూడటానికి శ్రీమతి గాంధీ కొడుకులు వెళ్ళారు. అది ఎమర్జెన్సీ కాలం. శ్రీ రాజీవ్‌గాంధీ ఆయన దగ్గిర ఉన్న వస్తువు ఒకటి కావాలన్నాడు. "అది ఇంకొకరికి (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి) ఇస్తానన్నాను, మీకెలా ఇస్తాను?" అని కో. రా. గారు సమాధానం చెప్పారు. ఈ సమాధానానికి శ్రీ గాంధీ కొంచెం ఆశ్చర్యపోయారుట. ఈ సంగతి నాకు కో. రా. తరువాత చెప్పి, కొంత ఆలోచనలో పడ్డారు. ఎమర్జెన్సీ కదా! ఏమవుతుందో అని... కాని, అది కొన్ని క్షణాలు మాత్రమే. మళ్ళీ మామూలు మనిషి అయ్యారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత నేను ఆయన ఇంటికి మరొకసారి వెళ్ళాను. నవ్వుతూ తనూ శ్రీ గాంధీ, ఆయన కుటుంబ సభ్యులతో తీసుకున్న ఫోటో చూపించారు. శ్రీ గాంధీకి రామమూర్తి గారి సమాధానం నచ్చినట్టుంది! ప్రత్యేకంగా ఫొటో కలిసి తీయించుకున్నారు ...



కోడూరి సుభద్రమ్మగారి తాతగారు తెలుగు శతకాలని గురించి చాలా ఎక్కువ తెలిసినవారు. రామమూర్తిగారిని చూడటానికి వచ్చిన వాళ్ళని ఆవిడ ఎంతో ఆదరంగా చూసేవారు. రామమూర్తిగారికి నమ్మిన అనుచరుడు బాలకృష్ణారావుగారు. బాలకృష్ణారావుగారు మరాఠీవారు. అయినా తెలుగు బాగా వచ్చు...

కోడూరి రామమూర్తిగారు మదరాసులో తంజావూరు కళానిపుణులుగా పేరు పొందారు. నిజానికి ఆయనకి ఎక్కడ తెలుగు వాళ్ళు ఉంటే ఆ ప్రాంతం మీద ఆసక్తి. తంజావూరులో తెలుగు వారెందరో ఉంటారు కదా!


కో.రా.గారి ఇంటికి వెళ్ళినప్పుడల్లా నాకు అనిపించేది — "తెలుగు అభిమానం ఎంత విశాలమయిన పరిధి కలది! దానికి దేశం, కాలం పరిమితులు లేవు కదా!" అని.

ఒకసారి ఆయన తను పనకగా శిల్పాలు వగయిరాలు అమ్మినందుకు తనని కొందరు "కళాఖండాల వ్యాపారులు" బెదిరించారని చెప్పారు. ఇది చాలా పెద్ద వ్యాపారం. "ఇందులో దొంగరవాణా చేసేవాళ్ళు చాలా మంది ఉంటారు, జాగ్రత్త!" అని నేను సరదాగానే హెచ్చరించాను.

"నేను కడప వాడినండీ, నాకేమిటి భయం!" అని నవ్వుతూ కొట్టిపారేశారు ఆయన.

తెలుగు వారి జానపద పురావస్తు కళాశాల (తెలుగు ఫోక్ ఆర్ట్ మ్యూజియమ్) ఒకదానిని నెలకొల్పాలని కోడూరి రామమూర్తిగారు తిప్పడూ అంటూ ఉండేవారు. ఆయన ఈ మధ్యనే మదరాసులో మరణించారంటే నమ్మడం కష్టంగా ఉంటుంది.

—రా.



జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

''చిరంజీవి వినోద్‌కి,

నా ఆశీర్వచనాలు నాయనా నువ్వు హైదరాబాదు వదలి ఆరునెలలు దాటింది. ఆ మధ్యనోసారి చుట్టంచూపుగా వచ్చి వెళ్ళేవు. ఏవేవో సాకులు చెప్పి, తొందర పనులుండి పోయేయని తిరిగి వెళ్ళిపోయేవు. నువ్వెప్పుడైనా పర్యటనకు బయలుదేరివెళ్తే మహాఅయితే రెండు నెలల్లో తిరిగివచ్చేవాడివి — కాని ఈసారి నువ్వేదో గట్టిబంధాన్నే ఏర్పరుచుకున్నట్లుంది అక్కడ. తల్లిని కూడా మర్చిపోయే స్థితికి వచ్చేవు.

నీ ఈ ఇరవైయేడు సంవత్సరాల వయస్సులో నీ పుట్టినరోజు పండుగలన్నీ నా చేతిమీదుగ జరిగినవే. ఈసారి నాకా అదృష్టంలేకుండా చేసేవు. కనీసం నేను ప్రేమతో పంపించిన దుస్తుల్ని నువ్వు నీ పుట్టినరోజునాడు కట్టుకుంటే తల్లిగా నేనెంతో సంతోషిస్తాను.

నాకు అన్న, నీకు మేనమామ అయిన నందనుడు నీ గురించి ఏవేవో అనుమానాల్ని వెలిబుచ్చేడు. నేనింకా వాటిని నమ్మే స్థితికి రాలేదు. నువ్వు నెల్లాళ్ళలోగా అక్కడ వ్యవహారాల్ని ఏర్పాటు చేసుకొని ఇక్కడకు తిరిగిరాకపోతే, నీ గురించి నేను అపోహపడక తప్పదు. నాయనా! నువ్వు నాదగ్గర లేనందున నేనెంత బాధపడ్తున్నానో నువ్వు తెల్సుకోలేవా?

నీకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలిచ్చి కాపాడాలని ప్రార్థిస్తున్నాను. నువ్వు త్వరగా ఇంటికి చేరాలని కాంక్షించే —

నీ తల్లి — కమలాదేవి.''

మేనమామ నందనరావు వ్రాసిన లేఖ ఈవిధంగా వుంది —

''ప్రియమైన మేనల్లుడికి,

నా ఆశీర్వచనములు — యిక్కడంతా క్షేమం, నువ్వు క్షేమంగా వున్నావని భావిస్తున్నాను. నీ సంగతి నాకేమీ నచ్చలేదు. నువ్వీ ఆరునెలల్లో చాలా డబ్బు ఖర్చుచేసినట్లు తెలియవచ్చింది. మొన్న బ్యాంకువాళ్ళిచ్చిన అకౌంటు వివరాల్ని చూసి ఆశ్చర్యపోయేను. నువ్వీ ఆరునెలల్లో అక్కడ రెండులక్షల ఏభైవేలు ఖర్చుచేసినట్లు నువ్వు వాడిన చెక్కులే చెప్తున్నాయి. నేను నమ్మలేక బ్యాంకుకు వెళ్ళి స్వయంగా హెడ్డాఫీసుకు చేరిన ఆ చెక్కుల్ని చూసివచ్చేను. నిన్ను, నీ ఖర్చును ప్రశ్నించే హక్కు నాకు లేదనుకో — కాని నీ శ్రేయస్సును కోరే నీ మేనమామగా నా ఆందోళన వ్యక్తపరిచేను. ఇక నీ ఇష్టం.

నువ్వక్కడ యెట్లాంటి వలయంలో

(గత సంచిక తరువాయి)

చిక్కుకున్నావో నాకు తెలియదు. ఈమధ్యన నేను విజయవాడ వెళ్తే, నువ్వుంటున్న వూరులో ఏదో ఫౌండ్రీ పెట్టేవని తెల్సింది. మనకిన్ని ఇండస్ట్రీస్ వుండగా ఆ వూరిలో మరో ఫౌండ్రీ పెట్టవల్సిన ఆవశ్యకత నాకు బోధపడలేదు నాతో మాటవరసకైనా నువ్వా విషయాన్ని చెప్పలేదు. చాలా ఆశ్చర్యంగావుంది. పైగా విజయవాడలోని మన మెయిన్ ఫౌండ్రీ నుండి మాధవరావును, ఫోర్‌మన్ ముసలయ్యను కూడ ఆ వూరు తీసుకుని వెళ్ళేవుట. నీకా అధికారం వుందనుకో నేను కాదనను. కాని విజయవాడలోని పని కాస్త కుంటుపడుతూంది. అందుచేత దయచేసి వీలైనంత త్వరగా వాళ్ళను తిరిగి విజయవాడ పంపించేస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

మేమంత యిక్కడ నీ గురించి యెంత ఆందోళన చెందుతున్నామో నీకేమీ తెలియడంలేదు. నీ గురించి మీ అమ్మ చాలా బెంగపెట్టుకుంది. అరుణ సరేసరి. దానికి మునుపున్న ఉత్సాహం ఇప్పుడు లేదు ఆమధ్య నొకసారి నిన్ను చూస్తేగాని వుండలేనని నువ్వున్న ఊరుకు బయలుదేరబోయింది. నేను అరుణకు నచ్చజెప్పివుంచేను. నువ్వు లేకపోబట్టి అన్ని వ్యవహారాలు నేనే చూసుకోడంవల్ల నాకు పని కష్టంగావుంది. నాకీ వయస్సులో అంత బాధ్యతను నా నెత్తిమీదవేసి నువ్వు 'బలాదూర్'గా తిరగడం ఏమైనా న్యాయంగా వుందా — చెప్పు వినోద్. నువ్వు త్వరగా వచ్చి నీ వ్యవహారాలను నువ్వే స్వయంగా చూసుకుంటే బాగుంటుంది నా కోరికను మన్నిస్తావనుకుంటాను.

ఈ జన్మదినంకు నువ్వు మా అందరిమధ్య నుండక ఎవ్వరూ లేనట్లుగా దూరంగా ఆ ఊళ్ళో ఎవరింట్లోనో పడివుండడం మా అందరికీ చాలా క్లేశాన్ని కల్గిస్తూంది. నువ్వు ఆనందంగా ఇంకా మరో నూరు జన్మదినాలను జరుపుకోవాలని దేముడ్ని కోరుతున్నాను.

ఇట్లు,
నీ మేనమామ — నందనరావు''

ఇక మూడవ లేఖ ముద్దుల మరదలు అరుణ వ్రాసింది.

''ప్రియాతిప్రియమైన బావ వినోద్‌కి,

నీకు నా తియ్యటి ముద్దులు. బావా నువ్వు లేకుంటే నాకు రోజులు చాలా దుర్భరంగా గడుస్తున్నాయి. క్లబ్బుల కెళ్ళినా, పార్టీల కెళ్ళినా నా ధ్యాసంతా నీమీదే. అందరూ ముచ్చటగా జోడీలుగా వస్తుంటే నేను ఒంటరిగా పోవాలంటే ఇబ్బందిగానే వుంటుంది. అశోక్ అప్పుడప్పుడు పార్టీలకు నాతో ఎస్కార్టుగా వచ్చినా, నువ్వుంటే వున్న సరదా అతడు వస్తే వుండదు నాకు. అతడికి అప్పుడప్పుడు తీరుబాటుకావడంలేదు. ఏమైనా అంటే ఏవో కేసులు, గొడవలు అంటాడు. ప్రతి విషయానికి ఏదో లా పాయింటు తీస్తుంటాడు. లాయరు బుద్ధి పోనివ్వడు. అందుచేత నువ్వు త్వరగా వచ్చి నన్ను రక్షించాలి. నీతో గడిపిన రోజులు తల్చుకుంటుంటే నాకు ఎంతో మధురంగా వుంటుంది. అందుకే మరే గడువు పెట్టకుండా త్వరలోనే మనం పెండ్లి చేసుకుందాం — ఏం? నిన్ను తల్చుకుంటూ, బాధపడుతూ ఎన్నాళ్ళిలా గడపమన్నావు చెప్పు. ఇంతకీ నా కిటువంటి దుస్థితి నెందుకు కల్గిస్తున్నావు?

డార్లింగు బావా! త్వరగా వచ్చేసేయి. నాతోపాటు మన ఫ్రెండ్సందరూ నీ రాకకోసం యెదురుచూస్తున్నారు. నువ్వు లేకపోయేసరికి హైదరాబాదులోని పార్టీలన్నీ డల్ అయిపోయేయి. చెప్పడం మరచా — నేనీమధ్య ఓ కొత్తరకం స్వింగ్ డాన్సు నేర్చుకున్నాను. అశోక్ బడుద్ధాయి—

జరిగిన కథ - 8 : బతికి చెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది. వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి. లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి. ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు. వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు. కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూంటాడు వినోదమూర్తి. 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు; వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తూంటుంది. వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు. ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు. ఈలోగా ఇంటి నుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు.

యెంత నేర్పించినా పికప్ చెయ్యలేకపోతున్నాడు. నువ్వయితే ఒక్కరోజులో ప్రొఫిషియంట్ అయిపోతావు. నిన్ను రోజీ, కౌసెలి, సంధ్య, జ్యోత్స్న, రీనాబోస్ మాటిమాటికి తల్చుకుంటున్నారు. నీకు వాళ్ళు ముద్దుల్ని అందజెయ్యమన్నారు. నువ్వు వస్తే స్వయంగా వాళ్ళే యిస్తారు.

అన్నట్లు నాకో సందేహం కల్గుతుంది. నీకా ఆనందనిలయంలో ఏదైనా గులాబీ ఎదురుపడిందేమిటి? ఆ ఆకర్షణ నుండి తప్పుకోలేక అక్కడే మకాం పెట్టేసేవు. నువ్వు ఆమధ్యన హైదరాబాదు వచ్చినప్పుడు ఆ ఊరులో ఏదో బ్రాంచి ఫౌండ్రీ పెడుతున్నట్లు బ్లఫ్ కొట్టేవుగాని, నా ఉద్దేశం ఏమంటే నువ్వక్కడ ఏదో రొమాన్సులో పడ్డావని. బావా – జాగ్రత్త! ఈ అరుణాదేవి వుండగా మరో దేవికి నీ మనస్సులో పెర్మనెంటు స్థానం ఇస్తే ఒప్పుకునేదిలేదు. నీతో చాలా పెద్దపోట్లాట పెట్టుకుంటాను. అవసరమయితే అశోక్‌చేత నీమీద అదేదో బ్రీచ్ ఆఫ్ ట్రస్టు కేసును కోర్టులో పడేయించేస్తాను– జాగ్రత్త!

నీ బర్త్‌డేకి కూడా హైదరాబాదు రాలేనంత పని అక్కడేముంటుంది చెప్మా! ఇదేదో అనుమానించదగ్గ వ్యవహారమే. బావా! నేను నీకు నెల్లాళ్ళు టైమిస్తున్నాను. తిరిగి నాదగ్గరకు వచ్చేవా సరేసరి లేకుంటే నేనే స్వయంగా అక్కడకు వచ్చి ఆ ఆనందనిలయంలోని ఆనంద మేమిటో చూసి రసాభాసు చేస్తాను. నాకు నీమీద ఎంత కోపంగావుందో నీకు తెలియడంలేదు. నీ బర్త్‌డేకి ఎన్నోరకాల పార్టీలను ప్లాను చేసేను. అంతా పాడుచేసేవు. నాతోబాటు మన స్నేహితులు నిన్ను స్కోల్డ్ చేస్తున్నారు. వెంటనే జవాబు వ్రాయి – కారణాలు వివరిస్తూ. నీకు నా బర్త్‌డే కిసెస్.

నువ్వు నీ ప్రేమయాత్రలకు బయలుదేరే ముందు నీ పర్సులో నా ఫోటో ఒకటి పెట్టేను, వుంచేవో పారేసుకున్నావో తెలియదు. అందుకే నన్ను మరచిపోకుండాచేయడానికి నా లేటెస్టు ఫోటో కార్డుసైజుది ఈ ఉత్తరంలో పంపుతున్నాను. నీదగ్గరుంచుకో. విష్ యు ఎ హాపీ, హాపీ బర్త్‌డే – అండ్ ఐ విష్ యు మెనీ సచ్ హేపియస్ట్ బర్త్‌డే రిటర్న్స్.

వెంటనే జవాబు వ్రాయి.

-నీ ప్రియమైన అరుణ.''

వినోద్ ఆ మూడు ఉత్తరాల్ని తన గదిలో చదువుకుని బరువుగా నిట్టూర్చేడు. తరువాత ఆలోచనలో పడ్డాడు. పరిస్థితులు క్రమేపి క్లిష్టంగా మారుతున్నాయి. ఏదో మార్గం చూడాలి.

ఆ పార్సెల్ విప్పి ఆ సూటుని తీసేడు. టెరీవూల్ సూటు గ్రే కలర్‌లో చాలా బాగుంది. హైదరాబాదులో అబిడ్స్‌లో వున్న తన టైలర్ కుట్టేడు. సూటు బట్ట సెలక్షను అరుణే చేసివుంటుందనుకున్నాడు. అరుణ అనురాగాన్ని తల్చుకుంటే వినోద్ మనస్సులో ఏదో బాధ కల్గుతూంది. దీనంతటికి పర్యవసానమేమిటి? – చూద్దాం అన్న భావనలో పడి బయటకు వెళ్ళేడు వినోద్.

మర్నాడు ప్రొద్దున్న వినోద్ లేచి ముఖం కడుక్కుని గదిలోకి వచ్చేసరికి లావణ్య వేడి కాఫీతో వచ్చి, "హేపీ బర్త్‌డే టు యు సార్!" అని అందంగా చిరునవ్వుతో గ్రీటింగ్సు చెప్పింది.

"థాంక్సు – అయితే మీకందరికీ నా బర్త్‌డే సంగతి తెల్సిపోయిందన్నమాట. బహుశా మాధవరావు నాతో మాట్లాడుతుండడం సుకుమార్ విని మీతో చెప్పివుంటాడు. సరే దానికేమిగాని మరి నా బర్త్‌డే బహుమతి ఏదీ?"

"అది తరువాత ఇస్తాం."

"అహా – అలా వీలుపడదు. గ్రీటింగ్సు చెప్పగానే యివ్వాలి."

"సరే ఏ బహుమతి కావాలి"

"ఇవాళ నేనేది కోరితే అది యివ్వవల్సిందే – నాకు కావల్సింది నేను తీసుకుంటా."

"ఆహా! సరే మీకు కావల్సిన బహుమతి తీసుకోండి," అని లావణ్య నాజూకుగా కాస్త ముందుకు వంగింది. వినోద్ దగ్గరగా వచ్చి ఆమె బుగ్గను పెదవులతో తాకేడు. ఆమె తలను మెల్లగా తిప్పి ఆ రెండో బుగ్గను ముద్దు పెట్టుకున్నాడు.

"థాంక్ యు ఫర్ ది వండర్‌ఫుల్ ప్రెజెంట్," అంటూ చిరునవ్వుతో ఆమె చేతిలో ఉన్న ఆ కాఫీ కప్పును అందుకున్నాడు.

"మీరివాళ స్నానం పెరట్లో చెయ్యాలి. అమ్మ మీకు తలంటుతుందట.."

"కొంపముంచేవు – నాకు ఈ నూనెలు, నలుగులు ఇష్టముండవు. తలకు నేను వారానికోసారి షాంపూ రుద్ది స్నానంచేస్తాను.



రోజూ తలకు మామ్మూలుగా స్నానంచేస్తాముకదా మరి నాకీ తలంటు దేనికి ?''

''ఏమో – అదిగో అమ్మ వచ్చింది; అమ్మకే చెప్పకోండి.''

ఇంతలో విశాలాక్షి గదిలోకి వచ్చింది.

''బాబు వినోద్ ! ఇవాళ నీ పుట్టినరోజు. ఇక్కడ నీ తల్లిని నేనే గనుక నీకు నూనె రాసి

జీవిత మాధుర్యం

తలంటి స్నానంపోసి హారతిస్తే చాలా శుభ్రపదంగా వుంటుంది. నా కోరికను కాదనకు బాబూ !''

''నాకు ఈ నలుగులు ఇష్టంలేదు అత్తయ్యా మా ఇంట్లో మా అమ్మ కూడ ఆ నలుగుతో పోయదు.''

''సరే–నూనె మాత్రం రాసి తలంటుతాను. రాజమ్మ నాకు సహాయం చేస్తుంది. రా వాయనా !''

''సరే మీరు వెళ్ళండి – పది నిముషాలలో వస్తున్నా.''

విశాలాక్షి వెళ్ళిపోగానే లావణ్య సన్నగా నవ్వుతూంది.

''ఏయ్ పెంకీ ! ఏమా నవ్వు ?''

"నా దగ్గర ధాటీగా చెప్పినట్లు అమ్మకు చెప్పలేకపోయారే!"

"మీ అమ్మగారు నా తల్లిలా ఆప్యాయంగ పిలుస్తుంటే కాదనలేకపోయేను. ఆమె తృప్తికైనా నేను ఆమె మాట వినాలిగా."

"వెరీగుడ్ – అలా అబ్బాయిగారు బుద్ధిగ మాట వినాలి."

వినోదమూర్తి స్నానం పూర్తిచేసి ఇంట్లోకి రాగానే విశాలాక్షి హారతిచ్చింది. రాజభూషణం, విశాలాక్షి దీవించేరు. సుకుమార్ తేగా రాజభూషణం కొత్త టెర్లిన్ సూటును వినోద్ చేతిలో పెట్టబోయేడు.

"ఇదేమిటండి – నేనేమి చిన్నపిల్లాడినా, నా కెందుకిదంతా?"

"మరేమి అనుకోకు బాబూ! ఇది మా ఆనందం కోసం – కాదనకు."

"సరే – ఇప్పుడు ఈ దుస్తుల్ని వేసుకోలేను. తరువాత ఇవ్వండి. మా అమ్మగారు నిన్నను పోస్టు పార్సెల్లో కొత్తబట్టల్ని పంపేరు. వాటి నిప్పుడు వేసుకుంటాను – మరేమి అనుకోకండి."

"ఎంతమాట నాయనా – అలాగే చెయ్యి," అంది విశాలాక్షి.

వినోద్ మేడమీదకు వెళ్ళి తన గదిలో తన తల్లి పంపిన టెరివూల్ సూటును వేసుకునేసరికి, లావణ్య వచ్చి టేబిలుమీద నాలుగు వేడి ఇడ్లీ చెట్నీతోను, రెండు వడలు, సాంబారు తెచ్చి పెట్టింది.

"ఇవాళ ప్రత్యేక దినం – మీ ఫలహారం ఇక్కడే," అంది.

"దేవిగారి ఆజ్ఞ."

వినోద్ ఫలహారం తిని, నెస్‌కేఫ్ కాఫీ త్రాగి అద్దంలో చూసుకుంటూ పెట్టెలోంచి టై తీసి కట్టుకోబోయేడు.

"ఒక్క నిముషం ఆగండి," అని లావణ్య తన గదిలోకి పరుగెత్తి ఒక అట్టపెట్టె తెచ్చి సిగ్గుపడుతూ –

"అందరి ఎదుట ఇవ్వడానికి నాకు చాలా సిగ్గుగా ఉంటుంది. అందుకే ఇప్పుడిస్తున్నా. మీ జన్మదిన శుభ సమయాన మీకీ చిన్న కానుక – తీసుకోండి," అని అందించింది.

"చాల థాంక్స్," అని ఆ పెట్టెను అందుకుని తీసి చూసేడు. లోపల చక్కని బోర్డర్సుతోనున్న ఖరీదైన ఆరు జేబురుమాళ్ళు, మూడు అందమైన సిల్కు నెక్ టైలున్నాయి.

"వెరీగుడ్! నాకు ప్రస్తుతం అవసరమైనవే తెచ్చేవు. నేను కొత్త రుమాళ్ళను కొనుక్కోవా లనుకొన్నాను. నా మనస్సు నీకు తెల్సు."

"మరి నేనిచ్చిన టై కట్టుకుని రుమాలుని వాడండి."

"తప్పకుండా."

వినోద్ ఓ రుమాలుని తీసి కోటు జేబులో పెట్టుకున్నాడు. ఊదా రంగుపైన, చిన్న చిన్న గులాబి రంగు చుక్కలున్న టైని తీసి కట్టుకున్నాడు. అద్దం ముందు నించుని, సూటుని సర్దుకుని తలను మరోసారి దువ్వుకున్నాడు. లావణ్యవైపు తిరిగి –

"ఏం లావణ్యా ఎలాగున్నాను?" అని హీరో పోజులో నించున్నాడు.

"మీకేమండీ – మహారాజులాగున్నారు. అసలు మిమ్మల్ని ఈ వేషంలో చూస్తుంటే నాకే..." అని ప్రేమగా, కొంటెగా చూసింది.

వినోద్ ఒక అడుగు ముందుకువేసి –

"ఆగిపోయావేం–చెప్పు నీకేమనిపిస్తుంది?" అడిగేడు.

"నాకు . ముద్దుపెట్టుకోవాలనిపిస్తుంది," అని వినోద్ ఆమెను అందుకునేలోపల తుర్రుమని గదిలోనుంచి పారిపోయింది.

వినోద్ మేడ దిగి వచ్చేసరికి క్రింద హాలులో అన్ని ఏర్పాట్లు జరిగిపోయేయి. హాలు మధ్యన ఓ రౌండ్ టేబిల్ వేసి, దాని పైన అందంగా ఎంబ్రాయిడరి చేసిన తెల్లని సిల్కు గుడ్డను పరిచేరు. మాధవరావు, సుకుమార్ ఇండస్ట్రీస్ పనివాళ్ళంతా కలసి కొనితెచ్చిన ఓ పెద్ద బర్త్‌డే కేకుని ఆ టేబిలు మీద పెట్టేరు. చుట్టూ ఇరవైయేడు కొవ్వొత్తులను వెలిగించేరు

ప్రొద్దున్న వచ్చిన పురోహితుడు వేదోక్తంగా శ్రీమహావిష్ణువు పూజచేసి, వినోదమూర్తికి కుంకుమబొట్టుపెట్టి, హారతి ఇచ్చి దీవించేడు, ప్రసాదాన్నిచ్చేడు. అక్కడ చేరిన అందరికీ హారతిని అందించి ప్రసాదాన్నిచ్చేడు.

తరువాత వినోదమూర్తి ఇరవైయేడు వసంతాలు ముగిసినట్లు సూచనగా ఆ ఇరవైయేడ దీపాలను వూదేసి ఆ కేక్‌ని కట్‌చేసి మొదటి ముక్కను తనకు ప్రియమైన లావణ్య నోటికి అందించేడు. అందరి కోరికపైనా లావణ్య ఓ ముక్కను కట్‌చేసి వినోద్ నోటికి చేర్చింది.

అందరూ వినోద్‌కి జన్మదిన శుభాకాంక్షలు అందజేసేరు.

లావణ్యను, వినోద్‌ను వాళ్ళ కళ్ళలోని అనురాగాన్ని చూసి అందరూ ఆనందించేరు. చక్కని జోడీ అని మనస్సులో మెచ్చుకున్నారు. వారు దంపతులు కావాలని కాంక్షించేరు. ఒక్క మాధవరావు మాత్రం ఆ దృశ్యాన్ని, వినోద్ లావణ్య చూపులలోని ఆ ప్రేమభావాన్ని చూసి చకితుడయ్యేడు. అతడొక్కడే హర్షించలేకపోయేడు. వాళ్ళిద్దరి మధ్య నున్న ఆ సన్నిహితాన్ని గ్రహించి పర్యవసానాన్ని వూహించి భయపడ్డాడు. దానికి బలమైన కారణం లేకపోలేదు. కాని మాధవరావు ఎదలో వినోదమూర్తియందు గాఢమైన విశ్వాసం, భక్తి ఉన్నాయి. అందుకే నిట్టూర్పు విడచి వూరుకున్నాడు.

ఒక్కొక్కరూ ముందుకు వచ్చి మళ్ళీ శుభాకాంక్షలు తెల్పి వాళ్ళు తెచ్చిన కానుకలు వినోదమూర్తికి అందించేరు ప్రొద్దున్న చూసిన సూటుని భూషణం తెచ్చి వినోద్ చేతిలో పెట్టేడు. సుకుమార్ చక్కని ఫోమ్‌లెదర్ ఎయిర్‌బాగుని ఇచ్చేడు. వనజ పెన్ ఇచ్చింది. గోపీ లెటర్‌పాడ్ ఇచ్చేడు. వినోద్ గోపీని ప్రేమతో ఎత్తి బుగ్గను ముద్దిడి దించేడు. పనివారంతా కలసి వేడి, చల్లని పానీయాలు పెట్టుకుందుకు వీలుగ, రెండూ కలిసివున్న డ్యూయల్‌పాక్ థర్మాస్ ఫ్లాస్కు నిచ్చేరు. నవ్వుతూ వినోద్ స్వీకరించేడు.

"మీరు అనవసరంగా చాలా డబ్బు ఖర్చుచేసి ఇవన్నీ తెచ్చిచ్చేరు. ఈ బహుమతుల వెనుక నున్న మీ ప్రేమను తెల్సుకున్నాను గనుకే నేను వీటిని స్వీకరించేను మీ అందరికి నామీదున్న ఈ అనురాగానికి నేనెంతో ఆనందిస్తున్నాను. మీరిచ్చిన ఈ బహుమతులకు, అన్నిటికన్న మిన్నయైన మీ మనఃపూర్వక శుభాకాంక్షలకు నా ధన్యవాదాలు."

విశాలాక్షి ముందుకు వచ్చి –

"అబ్బాయి పుట్టినదినం సందర్భంగా మీరందరు ఇవాళ ఒంటిగంటకు ఇక్కడే భోజనం



ఫిబ్రవరి 18న హైదరాబాద్‌లో జరిగిన యద్దనపూడి సులోచనారాణి పుస్తకోత్సవం ద్రా ప్రారంభోత్సవ సందర్భంలో కుమారి లక్ష్మీనరసాయి. శ్రీ ఎం. వి సుబ్బారావు. డాక్టర్ సి ఆనందారామం. జస్టిస్ శ్రీమతి కె. అమరేశ్వరి శ్రీమతులు సులోచనారాణి. మాదిరెడ్డి సులోచనగార్లని చిత్రంలో చూడవచ్చు

చేయాలి. ఇదులో యజమాని పనివాడు అన్న భేదంలేదు గనుక అందరూ కలిసి వరుసగా కూర్చుని భోజనంచేద్దాం. అప్పుడే మా అందరికీ సంతోషంగా వుంటుంది. తప్పక రావాలి.''

విశాలాక్షి ఔదార్యాన్ని, సంస్కారాన్ని అందరూ మెచ్చుకున్నారు. అలాగే భోజనంచేయడానికి అందరూ ఆనందంగా ఒప్పుకున్నారు.

విశాలాక్షి ఆధ్వర్యంలో వంటబ్రాహ్మణులు వడ్డిస్తుంటే హాలులోని ముందు వసారాలో పంక్తులుదీరి అందరూ ఒక్కసారిగా భోజనానికి కూర్చున్నారు. ఆఖరికి పనిమనిషి రాజమ్మ, రామయ్య, ఫారమ్‌లో పనిచేసే భీమయ్య, వెంకడు, వాళ్ళిద్దరికి వున్న ఇద్దరు అసిస్టెంటులూ మిగతా వారందరితోపాటు కూర్చున్నారు. వాళ్ళందరి మధ్యన భూషణం, అతడి నల్గురు పిల్లలు, వినోద్ ఒక్కొక్క పంక్తిలో ఒక్కొక్కరుగా సర్దుకుని కూర్చున్నారు.

పనివాళ్ళందరికీ ఈవిధమైన ఏర్పాటు చాలా ఆనందం కల్గించింది. భోజనానికి పిలిచి ఇంటి యజమానులంతా డైనింగు టేబిలు వద్ద కూర్చుని విందు ఆరగిస్తూ, పనివాళ్ళకు మాత్రం ఏ అరుగుమీదో యింత పడేయకుండా, సమగౌరవాన్నిచ్చి అందరి మధ్యన యజమానులు కూర్చుని అదే భోజనాన్ని చేయడంవల్ల పనివాళ్ల ఆత్మగౌరవం పెరిగింది. యజమానులయందు వాళ్ళకున్న అనురాగం హెచ్చింది. యజమానులకు కూడా తమ మేలుకోసం, తమ లాభాలకోసం శ్రమించి పనిచేసే మనుష్యులను తోటి మానవులుగా, సోదరులుగా గుర్తించగల్గినందుకు వాళ్లకు ఎంతో ఆత్మసంతృప్తి కల్గింది. ఆ విందుకు ఓ ఉదాత్తతను కల్గింది. ఆనాడు అందరి హృదయాలలో యెంతో చల్లని భావన!

సాయంత్రం వినోద్ సినిమా ప్రోగ్రాం పెట్టేడు. భూషణం కుటుంబ సభ్యులందర్నీ రమ్మని కోరేడు. విశాలాక్షి, భూషణం రాలేమన్నారు.

''బాబూ! మీరంతా చిన్నవాళ్ళు. మీరు సంతోషంగా కలసివెళ్ళండి. మేమిద్దరం తరువాత ఏదైనా పౌరాణిక సినిమాకి వెళ్తాం. ఫరవాలేదు మీరు వెళ్ళండి,'' అని విశాలాక్షి అంది.

''అవును బాబూ — నాకూ మీ అత్తయ్యకు ఈ సోషల్ సినిమాలు అంతగా ఇష్టముండవు. మరోలాగనుకోకు మేము రావడంలేదని,'' అని మెల్లగా భూషణం తప్పుకున్నాడు.

వినోద్ ఆ నలుగురు పిల్లల్ని తీసుకుని సినిమాకు వెళ్ళేడు. వినోద్‌కి కుడివైపు సుకుమార్, గోపీ కూర్చున్నారు. ఎడమవైపు లావణ్య, వనజ కూర్చున్నారు. లావణ్య, వినోద్ ప్రేమించుకుంటున్నారని ఆ ఇంట్లో అందరికి మెల్లగా తెల్సిపోయింది. వినోద్ లావణ్యను పెండ్లి చేసుకోబోతున్నాడని తెల్సు. అందుకే లావణ్య వినోద్ ప్రక్కన కూర్చోడం ఎవ్వరికీ ఆక్షేపణగా తోచలేదు. వినోద్ తన అక్క లావణ్య భర్త కావాలని సుకుమార్ ఎంతగానో కోరుకుంటున్నాడు. వినోద్ పరిహాసంకూడ చాలా అతితంగా, సున్నితంగా

ఉంటుంది. అప్పుడప్పుడు లావణ్య చేతిని మృదువుగా పట్టుకోవడంతప్ప వినోద్ మరేవిధంగా అతిగా ప్రవర్తించలేదు.

సినిమా ముగిసి ఇంటికొచ్చి అందరూ భోజనం చేసేసరికి రాత్రి పది దాటింది. మేడ మీదకు పోయి ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళేరు. వినోద్ బట్టలు మార్చుకుని నైట్ లైట్ వేసుకుని మంచంమీద పడుకుని సిగిరెట్టు కాల్చుకుంటున్నాడు. గుడ్‌నైట్ చెప్పడానికి లావణ్య ద్వారం వద్దకు వచ్చింది. లావణ్య తెల్లని చీర కట్టుకుంది. సినిమాకు వెళ్తున్నప్పుడు హాలు ముందర వినోద్ కొనిచ్చిన మల్లెలదండను

కూటి విద్యలు !

సన్మానాలు — సత్కారాలు
కొందరు, కోరకయే
కొందరికి చేస్తారు !
హర్షదాయకం
ప్రతిభకు పట్టాభిషేకం.
కొందరు కోరి
కొందరిచేత
చేయించుకుంటారు.
ఆశ్చర్యకరం !
పేరు ప్రతిష్టలకోసం !
కొందరు, వారే
అందరికీ చేస్తామంటారు.
అందరికీ చేయిస్తూవుంటారు.
సన్మాన సత్కారాలు !
హాస్యాస్పదం !
కోటివిద్యలు, కూటికోసం.
నేడు రకరకాలుగా
సాగుతున్న బేరసారాలలో
ఇది టాక్సు, లైసెన్సులేని
ఓరకమైన లాభసాటి వ్యాపారం !
ఇట్టి విచిత్ర పరిస్థితుల్లో
యుక్తాయుక్త విచక్షణకు
అర్హత — అనర్హతలకు
''ధర్మకాటా''తో పనిలేదుకదా ? !

— బొ/రా పాండురంగశాస్త్రి

తలలో పెట్టుకుంది. తెల్లని లావణ్య, ఆ తెల్లని చీరలో, తెల్లని మల్లెలతో ఎంతో మనోహరంగా ఉంది.

ఆమెనలా చూడగానే వినోద్ హృదయం కాంక్షతో స్పందించింది. ఆ సిగిరెట్టును పారేసి మంచంమీద పడుకునే రెండు చేతులను ముందుకు చాచేడు. లావణ్య గుండె చాల వేగంగా కొట్టుకోనారంభించింది. లావణ్య శరీరం ఆమె అధీనం తప్పింది. మంత్రముగ్ధలా మెల్లగా అడుగులు వేస్తూ వినోద్‌ని చేరింది. వినోద్ లావణ్యను గాఢంగా కౌగిలించుకుని జరిగి తన ప్రక్కన మంచంమీదకు లావణ్యను చేర్చేడు. గాఢమైన కోర్కెతో ఆమెను ముద్దించడం మొదలెట్టేడు. ఒక్క నిముషం అవగానే లావణ్య తెలివి తెచ్చుకుంది —

''ఏమండి — వద్దండి — నాకు భయంగా ఉందండి !''

అప్పుడు వినోద్‌కి పట్టిన ఆవేశం వదిలింది. కౌగిలిని వదిలేసేడు. లావణ్య వెంటనే మంచం దిగిపోయి దూరంగా వెళ్ళి సిగ్గుతో తల వాల్చుకుని నిల్చుంది. వినోద్ ఆమె దగ్గరకు వెళ్ళి ప్రేమతో ఆమె గడ్డాన్ని పట్టుకుని ఆమె ముఖమెత్తి కళ్ళలోకి చూస్తూ—

''నన్ను క్షమించు లావణ్యా! నాదే పొరబాటు. నువ్వు నన్ను హెచ్చరించకపోతే చాల పెద్ద పొరబాటే జరిగిపోను. అప్పుడు ఈ మచ్చ మనిద్దరం వివాహం చేసుకున్న తరువాతకూడ మనన్ని విడువదు. మధురస్మృతి బదులు, ఓ విధమైన కల్మషంతో కూడుకున్న స్మృతిగా ఇది మిగిలిపోను. నా మనస్సు ఎందుకో ఈ మధ్యన నిన్ను తాకగానే నా అధీనం తప్పుతోంది. అందుచేత నేను నిన్ను వివాహం చేసుకునేవరకు నిన్ను తాకనని మాటిస్తున్నాను — లావణ్యా నన్ను నమ్ము,'' అని యెంతో బాధపడుతూ నివేదించేడు.

లావణ్య మనస్సంతా అతని వేదనకు చలించి పోయింది. వినోద్‌ని ప్రేమతో కౌగిలించుకుని, అతడి గుండెలో తలదాల్చుకుని —

''ఏమండి — ఈ నా శరీరం, ఆత్మ అన్నీ మీవేనండి. నా మనస్సులో మరెవరి తలంపుగాని, నా దేహంమీద మరెవరి ఛాయగాని ఈ నా జీవితంలో పడడానికి వీలులేదండి. ఎన్నటికి నేను మీదానినే. అసలు ఈ నా ప్రాణం మీదేనండి. మీకేమైన బాధను కల్గిస్తే నన్ను క్షమించండి,'' అని అంటుండగా ఆమె కళ్ళు చెమర్చేయి.

''పిచ్చిదానా — నువ్వు చెప్పకుండానే నాకు తెల్సు నువ్వు నాదానవని. నాకేమీ బాధలేదు. మరే చింతలూ పెట్టుకోకుండ పోయి పడుకో. నీ సంతోషమే నా సంతోషంకూడ,'' అని మెల్లగా ఆమె కౌగిలిని విడదీసి — ''గుడ్‌నైట్ — స్వీట్ డ్రీమ్స్,'' చెప్పేడు.

లావణ్య చిరునవ్వుతో — ''గుడ్‌నైట్'', చెప్పేసి మెల్లగా తన గదిలోకి వెళ్ళిపోయింది.

వినోద్ లావణ్య వెళ్ళినవైపే కాస్సేపు చూసి, ఓ సిగిరెట్టు వెలిగించి మంచంమీద పడుకుని చాలసేపు ఏవేవో ఆలోచనలలోపడ్డాడు.

12

వినోదమూర్తి జన్మదినం వేడుక జరిగిన నాల్గురోజుల తరువాత రాజభూషణం, విశాలాక్షి గోపీని తీసుకుని బంధువులింట్లో పెండ్లని భీమవరంకు వెళ్లేరు సాయంత్రం బండిలో. ఆ మరునాటి ప్రొద్దున్న వినోద్ హైదరాబాదులోని తనవాళ్లకు ఉత్తరం రాయడానికి కూర్చున్నాడు.

ముందు మేనమామకు వ్రాసేడు తన ఖర్చు గురించి గాభరా పడొద్దని — ఆ డబ్బును దుర్వినియోగం చెయ్యలేదని, ఫౌండ్రీ బాగా పని చేస్తే తనవంతు లాభం బాగానే ముందు ముందు వస్తుందని.

రెండో ఉత్తరం తల్లికి వ్రాసేడు. తను త్వరలోనే అక్కడున్న పనుల్ని ముగించుకుని

సినిమా విశేషాలు

"ఆడజన్మ" నిర్మాతకు అగ్రదర్శకుడి అంగీకారం

విజయలక్ష్మి మూవీస్ నిర్మాత శ్రీ జి. వి ఎస్. రాజు ఆంధ్ర ప్రేక్షకులకు అందించిన మొదటి చిత్రం "ఆడజన్మ". ఆయన యిటీవల నిర్మించిన చిత్రం "రిక్షారాజీ".

విజయలక్ష్మి మూవీస్ నుంచి యిప్పటికి వెలువడిన చిత్రాలు నాలుగు. "ఆడజన్మ ... అమ్మ మాట ... అమ్మ మనసు ... రిక్షారాజీ". మొదటి చిత్రానికి శ్రీ అయ్యన్‌మూర్తి, రెండవ దానికి స్వర్గీయ వి. రామచంద్రరావు, మూడవ దానికి శ్రీ విశ్వనాథ్, "రిక్షారాజీ"కి శ్రీ డి. ఎస్. ప్రకాశరావు దర్శకులు.

శ్రీ రాజుకు...అగ్ర దర్శకుడు శ్రీ దాసరితో సినిమా నిర్మించాలన్న కోర్కె ఏర్పడింది. శ్రీ దాసరి డైరీ నిండిన నిజం కూడా శ్రీ రాజుకు తెలుసు.

ఒక రోజు వుదయం ... శ్రీ జి. వి. ఎస్. రాజు, దాసరిగారిని కలవడం...ఆయన అంగీకారాన్ని పొందడం జరిగింది.

షుమారు పది మాసాల తరువాత ... శ్రీ దాసరి రాజుగారికి డేట్స్ యివ్వడానికి ప్రయత్నిస్తానని చెప్పడం ... అలాగేనని శ్రీ రాజు రిప్లై యివ్వడం ఫిబ్రవరి రెండున జరిగింది.

"భీమార్జున గర్వభంగం"

శ్రీ దాసరి దర్శకత్వం వహించనున్న చిత్రం మరో పది నెలలు పడుతుంది గనుక... యీలోగా ఓ చిత్రాన్ని నిర్మించాలన్న తలంపు శ్రీ రాజుకు ఏర్పడింది. ఆ తలంపు యొక్క పర్యవసానమే "భీమార్జున గర్వభంగం" చిత్ర నిర్మాణ సన్నాహం.

శ్రీ గబ్బిట వెంకట్రావు కథ, మాటలు సమకూర్చే యీ పౌరాణిక చిత్రానికి శ్రీ బి. ఏ. సుబ్బారావును దర్శకుడుగా ఎంపిక చేశారు ... విజయలక్ష్మి మూవీస్ నిర్మాత.

కురుక్షేత్ర సంగ్రామానంతరం, ధర్మరాజుకు పట్టాభిషేకం జరిగి రాజ్యపాలన జరుగుతున్న రోజులలో భీమార్జునుల అహంకార గర్వాన్ని అణిచే ఘట్టమే జి. వి. ఎస్. రాజుగారి ప్రస్తుత యితివృత్తము.

హైద్రాబాదుకు వస్తున్నాడని, తల్లికి ఏమైనా కష్టాన్ని కల్గిస్తే తనని క్షమించమని, అనివార్య కారణాలవల్లే తను అక్కడ వుండవలసివచ్చిందని వ్రాసేడు.

మరదలు అరుణకు వ్రాద్దామని అరుణ ఉత్తరం తీసేడు. అరుణ వ్రాసిన ప్రతి అంశానికి జవాబు వ్రాయకపోతే ఒప్పుకోదు. అందుకే ఆమె ఉత్తరాన్ని మరోసారి చదివి టేబిలుమీద పెట్టేడు. ఆ ఉత్తరంతో వున్న అరుణ యొక్క కార్డుసైజు ఫోటోను టేబిలుమీద వుంచేడు. ఆ ఫోటోలో అరుణ అధునాతనంగా వుండి నవ్వు చిందిస్తూంది, చేతిలో చక్కని హాండుబాగుతో నించుని. ఫుల్‌సైజు ఫోటో అది. అరుణ ఫోటో చూస్తుంటే వినోద్‌కి చిరునవ్వు వచ్చింది.

"ప్రియమైన అరుణకు,

నీవు వ్రాసిన ఉత్తరం సురక్షితంగా నాకు చేరింది. నీ కష్టాల్ని తెల్సుకుని చాలా విచారించేను. అరుణా ! నీకు దూరంగా వుండడం నాకు మరి సంతోషమనుకున్నావా ? నాకిక్కడి పనులు అయిపోగానే, నేనిక్కడ సాధిద్దామనుకున్నది సాధించిన వెంటనే వచ్చేస్తా. అంతవరకు నాకోసం నిరీక్షించు నిరీక్షణలో చాలా ఆనందం వుందిగ ! అంతవరకు నీ మంచిచెడ్డలను మన అశోకుని చూడమను. నేను వచ్చేవరకు ఆ ప్రాక్టీసును కాస్త తగ్గించమను. నీకన్న ఆ ప్రాక్టీసు ముఖ్యమా — అశోక్ తెలివితక్కువగాని.

నువ్వు నా యాత్రను ప్రేమయాత్రన్నావు. నేనిప్పుడు చేస్తున్న పని అదే — తోటి మానవుల్ని ప్రేమించడం. ఇక్కడ నిజంగా నా ప్రేమ ఎంతో అవసరమైంది. డార్లింగు అరుణా ! నిన్నుమాత్రం మరచిపోలేదు..."

ఇంతలో పనివాడు రామయ్య వచ్చేడు.

"బాబుగారూ ! మీకోసం ఎవరో వచ్చి మన వర్కుషాపులో కూర్చున్నారట. అక్కడనుండి కబురొచ్చింది. మిమ్మల్ని రమ్మంటున్నారు."

"అలాగా అయితే పద," అని వినోద్ ఆ ఉత్తరాన్ని ముగించకుండా అలా వుంచేసి క్రిందకు వెళ్ళి, వర్కుషాపుకి వెళ్ళేడు.

అక్కడ రామలింగం నవ్వుతూ కనిపించేడు.

"నమస్కారమండి వినోదమూర్తిగారూ. మీరు నాకు బాగా తెల్సుగాని నేనెవరో మీకు తెలీదనుకుంటాను. నేను ఈ వూరులోని అజంతా సినీమాహాలు హాఫ్ ప్రొప్రయిటర్ని, దానికి ఫుల్ మేనేజర్ని. మీతో కొంచెం పనుంది. అది రహస్యం. ఇక్కడ చెప్పవల్సిన విషయం కాదది. మరో ఆసామీ మిమ్మల్ని కలుద్దామని కుతూహల పడుతున్నాడు. దయచేసి మీరు నాతో వస్తే గేటు దగ్గర టాక్సీ వుంది అందులో మా హాలుకి వెళ్ళి, మా ఆఫీసు గదిలో మాట్లాడి ఇప్పుడే వచ్చేద్దురు గాని."

"ఏమిటో నన్ను చాలా సస్పెన్సులో నుంచేస్తున్నారు — సరే పదండి."

వినోదమూర్తి రామలింగంతో కలసి టాక్సీలో అజంతా సినీమాహాలుకు వెళ్ళేడు. అక్కడ మేడమీద నున్న ఆఫీసు గదిలోకి వెళ్ళేసరికి అక్కడ ఓ కుర్చీలో కూర్చున్న ఓ మార్వాడీ సేఠ్ కనిపించేడు.

రామలింగం వినోదమూర్తిని సేఠ్‌కి పరిచయం చేసేడు —

"శేఠ్‌జీ ఇతనే వినోదమూర్తిగారు — మన రాజభూషణంగారి మేనల్లుడు హైద్రాబాదులోని ఓ ఇండస్ట్రియలిస్టు. ఇతను శేఠ్ మదన్‌లాల్ -- పాన్ బ్రోకర్ అండ్ బ్యాంకర్. ఏలూరులో మంచి పేరుంది. అక్కడే నివాసం."

సేఠ్‌జీ నించుని వినోదమూర్తికి నమస్కారం చేసేడు. వినోదమూర్తి కూర్చున్నాక తన కుర్చీలో ఎదురుగా కూర్చున్నాడు మదన్‌లాల్. అతడి ప్రక్కనే మరో కుర్చీలో రామలింగం కూర్చున్నాడు.

"ఏమిటి విశేషం సేఠ్‌జీ?" అడిగాడు వినోద్.

"మరేమీలేదు — నేను రామలింగం చాలా దోస్తులం. అంటే ఈ సినీమాహాలు కొన్నప్పుడు మన రామలింగంగార్కి పాతికవేలు అప్పుగా ఇచ్చేను. తరువాత అతను వడ్డీతోసహా తీర్చేసేరనుకోండి — అలా మా దోస్తీ అయింది. అలాగే నేను రాజభూషణంగార్కి ఆ ఇంటిమీద, ఆ చుట్టు వున్న స్థలంమీద నలభైవేలు అప్పు ఇచ్చేను. ఒక్కసారివ్వలేదుగాని ముప్పైవేలొకసారి, అయిదువేలొకసారి, అయిదువేలు మరొకసారి అలా ఇచ్చేను. ఇప్పుడు దానిమీద పదివేల ఎనిమిదివందలు వడ్డీ నిలచిపోయింది మొత్తం ఈనాటికి ఏభైవేల ఎనిమిదివందలయింది. ఆ డబ్బు గురించి మిమ్మల్ని అడగడానికి వచ్చేను."

వినోదమూర్తి సన్నగా నవ్వుకున్నాడు —

'బాగానే ఉంది. ఈ అప్పు చేసిన రాజభూషణంగార్నే సరాసరి కలసి అడగిక నాతో ఎందుకు మాట్లాడుతున్నారు. నాకు ఈ అప్పుకు ఏం సంబంధం?" అని అడిగేసరికి శేఠ్ మదన్‌లాల్ రామలింగం ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"అదికాదు సంగతి వినోద్‌బాబు — రాజభూషణంగారి దగ్గర చిల్లిగవ్వకూడ లేదని గత సంవత్సరం నేనిక్కడకు వచ్చినప్పుడే నాకు తెల్సింది."

"తెలుస్తే ఇంత కాలం యెందుకు మీరూరకున్నట్లు ? దావా వేసి ఆ ఇంటిని, ఆ స్థలాన్ని వేలం వేయించి మీ అప్పును రాబట్టుకో వచ్చుగా — మీరెందుకు అలా చెయ్యలేదు ?"

శేఠ్‌జీ మెల్లగా ఒక వేలుతో బుర్రను గోక్కున్నాడు —

"అదికాదు బాబూజీ ! రాజభూషణంగారు చాల పెద్ద కుటుంబంలోంచి వచ్చినవారు. దావాలు, తంటాలు పెట్టి ఇల్లు డోలు వాయించి అమ్మివేస్తే అతని పరువు పోతుందని ఊరుకున్నాను."

"నన్ను చెప్పమన్నారా అసలు సంగతి — అలా చేస్తే కోర్టు ఖర్చులు పోను ఆ సగం పడిపోయిన ఇంటికి, పొలంకుకూడ పనికిరాని ఆ పాడుపడ్డ తోటకి అసలు అప్పుసొమ్ము నలభై వేలన్నా వస్తుందా అని నోరు మూసుకుని కూర్చునుంటారు. ఇప్పుడు ఆ ఇల్లు, ఆ చుట్టు ఉన్న స్థలం కళకళలాడుతుంటే ఈ రామలింగంగారి కన్నుకుట్టి మీకు కబురంపి ఉంటాడు—అంతేనా ? మీ అప్పు వసూలైతే, రామలింగంగార్కి ఎంత కమీషను ఇవ్వదలచేరు ?" అని వినోదమూర్తి నిర్మొహమాటంగా అనేసరికి మదన్‌లాల్, రామలింగం అవాక్కయిపోయేరు.

[ఇంకా వుంది]


ఒక దాని కంటె-మరొకటి






**కొత్త హెచ్ ఎమ్ టి లేడీస్ సీరిస్ ఎంత
ఉర్రూ తలూగించేవంటే, టైమును గురించి
మీరు పూర్తిగా మరిచి పోతారు.**

మెలని పించే-గడియారాలు





ఈ కొత్త **హెచ్ ఎమ్ టి** స్త్రీల గడియారాలకై పొందుతున్న నిట్టూర్పులు, నిశ్వాసలూ వింటుంటే, అతిశయోక్తులకు, పొగడ్తలకు అలవాటుపడ్డ మాకే ఆశ్చర్యంగా వుంది.

ఈ అందమైన ముఖారవిందాలను ఓ సారి వచ్చి చూడండి. కాని త్వరగా రండి. వాటి స్నిగ్ధత, సౌకుమార్యం, సౌందర్యం చూస్తే, మీకు టైం ఎలా ఉఫ్ మని ఎగిరి పోతుందో జ్ఞాపకం వుండక పోవచ్చు.

మీకోరికకు అనువర్తులమై ఉంటాము మేము ప్రతిక్షణము

మార్కెటింగ్ డివిజన్

hmt

రాష్ట్రమునకు టైమును
సూచించే వారు

సినిమా

డైరి నిండిన డైరెక్టరు

ప్రతి సంవత్సరం ''అందమైన డైరీ''ని కానుకగా పంచిపెట్టడం ... శ్రీ అక్కినేనికి అలవాటు. అలవాటుప్రకారం ... ఈ సంవత్సరం కూడా శ్రీ నాగేశ్వరరావు బహుచక్కని డైరీని వేశారు.

పరిశ్రమలో వున్న నటీనట సాంకేతిక నిపుణులకు శ్రీ అక్కినేని ... తను వేసిన డైరీని పంచిపెట్టారు.

శ్రీ అక్కినేని యిచ్చిన డైరీలో 1979 చివరిరోజువరకు ఫిల్అప్ అయిన దృశ్యాన్ని ... ఈ కలం చూచింది.

అగ్రదర్శకుడు శ్రీ దాసరి డిశంబరు వరకు డేట్స్ యివ్వగా ... మరో ఆరుగురు 1980కి ''క్యూ''లో వున్నారు.

భారత చలనచిత్రరంగంలో ఒక దర్శకుడికి ఇంతటి వైభవం శ్రీ దాసరికే అన్వయిస్తుందేమో!



'మావారి మంచితనం'లో వాణిశ్రీ

దాసరి....శోభన్ కలిసిన శుభవేళ

యువ చిత్ర నిర్మాత శ్రీ కె. మురారి మార్చిలో ప్రారంభిస్తున్న రంగుల చిత్రానికి ''రావుడు'' అని పేరిడినట్లు తెలిసింది.

శ్రీ దాసరి దర్శకత్వంలో, శ్రీ శోభన్ చాలాకాలం తరువాత కలిసి పని చేస్తున్న ఈ చిత్రానికి శుభయోగం సంప్రాప్తించాలని, ఈ కలం ఆశిస్తూంది.

ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, రాజగోపాల్ ఛాయాగ్రహణాన్ని, జి. జి. కృష్ణారావు కూర్పును, ఎమ్. ఏ. రెడ్డి ప్రొడక్షన్ శాఖను నిర్వహిస్తున్నారు.

''రావుడు'' రంగుల చిత్రంలో మాధవితో బాటు మరో కొత్తమ్మాయి నాయిక పాత్రను పోషించగలదని, దర్శక ... కథకుడు శ్రీ దాసరి తెలిపారు. సహాయ పాత్రలను ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, రమణమూర్తి పోషిస్తారు. ఈ చిత్రానికి శ్రీ కె. నరసింహులునాయుడు నిర్మాణసారథి.

ఊటిలో కెప్టెన్ కృష్ణ


శక్తి సినీ ఎంటర్‌ప్రైజెస్ పతాకం క్రింద శ్రీ కె. యస్. ఆర్. దాస్ దర్శకత్వంలో శ్రీ డి. రాజశేఖరరెడ్డి నిర్మిస్తున్న సెంటిమెంటల్ సస్పెన్స్ చిత్రం ''కెప్టెన్ కృష్ణ'' షూటింగ్ ఫిబ్రవరి 5 నుంచి 12 వరకూ ఊటీలో జరిగింది. ఊటీలోని ఫెరన్‌హిల్ ఇంపీరియల్ పాలెస్‌లో హీరో కృష్ణ, శ్రీప్రియ, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, ప్రసాద్‌బాబు, సి. హెచ్. కృష్ణమూర్తి, ఆనందమోహన్, సురేష్ ప్రభృతులు పాల్గొన్న పెక్కు సన్నివేశాలను చిత్రీకరించడం జరిగింది. శ్రీ కృష్ణ, శ్రీప్రియ పాల్గొన్న ''ఏకాంతసేవకు వేళాయెరా ప్రభూ నా కాంతను వదలిపోరా మహాప్రభూ'' అనే యుగళగీతాన్ని కూడా ఫెరన్‌హిల్ ఇంపీరియల్‌లో చిత్రీకరించారు దర్శకుడు శ్రీ కె. యస్. ఆర్. దాస్. శ్రీ కృష్ణ, కవితతో మరొక డ్యూయెట్టును కూడా ఊటీ ప్రాంతంలో పిక్చరైజ్ చేయడం జరిగింది. యూనిట్‌లో ఎవ్వరికీ యెలాంటి అసంతృప్తి రానివ్వకుండా నిర్మాత శ్రీ రాజశేఖరరెడ్డి అందర్నీ బాగా గమనించారు. చాలా రిచ్‌గా ఖర్చుపెట్టారు.

ఊటీలో జరిగిన షూటింగ్‌తో ''కెప్టెన్ కృష్ణ'' మేజర్‌వర్క్ పూర్తయిందనే చెప్పొచ్చు. మార్చిలో వైజాగ్‌లో జరిగే షెడ్యూల్‌తో చిత్రం పూర్తవుతుంది. శ్రీ ఆలపాటి రాధాకృష్ణారావు నిర్వహణలో తయారయ్యే ఈ కాస్ట్‌లీ కలర్ చిత్రానికి శ్రీ ముళ్ళపూడి కథ, మాటలను; శ్రీ బాలసుబ్రమణ్యం సంగీతాన్ని, శ్రీ దేవరాజ్ కెమెరాను, శ్రీ చలం కళను, శ్రీ వెంకటేశ్వరరావు కూర్పును, శ్రీ బండ్రెడ్డి నరసింహారావు సహకార దర్శకత్వమును, శ్రీ చిత్రకల్పనశర్మ ప్రొడక్షన్ను, శ్రీ శ్యామలరావు స్టిల్స్‌ను సమకూరుస్తున్నారు.

కె యస్ ఆర్. దాస్ కొత్త చిత్రాలు

''త్రిమూర్తి చిత్రం'' పూర్తయింది. ''ఎవడబ్బ సొమ్ము'' కూడా పూర్తికావచ్చింది. ''కెప్టెన్ కృష్ణ'' సగానికి పైగా పూర్తయింది. ''కెప్టెన్ కృష్ణ'' వర్క్ పూర్తికాగానే ఒక కన్నడం పిక్చర్ చేస్తున్నాను. అదయ్యాక శ్రీ పీతాంబరం శ్రీ ఎన్. టి. ఆర్ గారితో తీస్తున్న చిత్రం, శ్రీ కుదరవల్లి సీతారామస్వామి శ్రీ కృష్ణతో తీసే చిత్రం, పద్మాలయావాళ్ల ''ఛత్రపతి శివాజీ'', ఉమాలక్ష్మి కంబైన్స్ శ్రీ కృష్ణతో తీసే చిత్రం నేను కొత్తగా అంగీకరించినవి అన్నారు క్రైమ్ చిత్రాల మాష్టర్ శ్రీ కె. యస్. ఆర్. దాస్.

షెడ్యూల్ ప్రకారం అయితే ''కెప్టెన్ కృష్ణ'' ఫిబ్రవరి 3న ప్రారంభం కావాల్సింది ఊటీలో. కానీ 5న ప్రారంభమైంది. అనుకున్న వర్క్ పూర్తికాదేమో అనుకున్నారు నిర్మాతలు. కానీ శ్రీ దాసుగారు చాలా స్పీడ్‌గా వర్క్‌ను ఫినిష్ చేశారు. క్రైమ్ చిత్రాలను క్వాలిటీతో, స్పీడ్‌గా చిత్రీకరించగల సామర్థ్యం శ్రీ దాసుగారి కొక్కరికే వుంది. అందుకే కాబోలు చాలామంది ఆయన కావాలి అని వెంటబడుతున్నారు.



'ఒక చల్లని రాత్రి'లో



మాధవి, చంద్రమోహన్

నిర్మాతకు కృష్ణ కాంప్లిమెంట్

"కెప్టెన్ కృష్ణ" వర్ణ చిత్ర నిర్మాత శ్రీ రాజశేఖరరెడ్డిని మంచిమనిషిగ, మర్యాదస్థుడిగా కాంప్లిమెంట్ చేసారు హీరో కృష్ణ. చిత్రంలో నటిస్తున్న ఆర్టిస్టులందరూ రెడ్డిగారికి చాలా బాగా కోపరేట్ చేసి, వర్క్‌ను అడ్వాన్స్‌గానే పూర్తిచేసారు. ఇక టెక్నీషియన్ల సంగతి చెప్పనవసరం లేదు. తమ సొంత కంపెనీలా భావించి, ఊటీలో వణికే చలిలో 5 గంటల కంతాలేచి, శ్రమ, తమ పనుల్ని పూర్తిచేసేవారు. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు పత్రికాముఖంగా తెలియచేస్తున్నారు శ్రీ రాజశేఖర రెడ్డి, శ్రీ రాధాకృష్ణారావు.

నరుడా! ఏమి నీ కోరిక?
పాటలన్నీ పాపులర్

అయ్యేది తథ్యము అని, ఫిబ్రవరి మొదటి వారంలో జరిగిన పాటల రికార్డింగు నిరూపించింది.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న శృంగార... హాస్య ... కరుణరసభరిత రంగుల చిత్రం "నరుడా, ఏమి నీ కోరిక"కుగాను, ఆచార్య ఆత్రేయ ... చలపతిరావుగార్ల సమిష్టికృషి సత్ఫలితాలను యిచ్చాయి.

ఫిబ్రవరిలో ప్రారంభమై, ఏప్రిల్‌కు పూర్తయ్యే ఈ వర్ణ చిత్రానికి శ్రీ సి. ఎస్. రావు గమ్మత్తయిన కథను సమకూర్చడంతోబాటు, స్వారస్యమైన సంభాషణలను వ్రాశారు.

శ్రీ అక్కినేని కథకు నాయకుడుగా పాత్రపోషణ గావిస్తున్న "నరుడా, ఏమి నీ కోరిక" వర్ణ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని, కృష్ణస్వామి కూర్పును, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని, పూర్ణచంద్రరావు ప్రొడక్షన్ను, గోపీ సహదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

తొలి చిత్రం "భార్యాభర్తలు"తో ప్రజలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించి ... ఆ స్థానాన్ని యిప్పటికీ కాపాడుకుంటున్న శ్రీ ప్రత్యగాత్మకు "నరుడా, ఏమి నీ కోరిక" చిత్రం...మరో మంచి చిత్రం అవుతుంది

శ్రీ ఏ. వి. సుబ్బారావు నిర్మిస్తున్న నవయుగ విడుదల చేస్తున్న ఈ కొత్తతరహా సాంఘిక చిత్రంలో రావుగోపాలరావు, సారథి, పి. ఎల్. నారాయణ, దాశరథి, పల్లవి సహాయ పాత్రలను పోషిస్తున్నారు.

భాగ్యనగరం నుంచి వచ్చిన ఓ అందాలసుందరి ఈ చిత్రానికి నాయికగా ఎంపికఅయ్యే అర్హతను పొందడం ... గమనార్హం.

అక్కడ కుంభాభిషేకం
ఇక్కడ రక్తాభిషేకం

ఫిబ్రవరి 7న "కెప్టెన్ కృష్ణ" షూటింగ్‌లో పాల్గొనడానికని టిపికల్ విలన్ మోహన్‌బాబు ఊటీ రావడం జరిగింది. ఫిబ్రవరి 9వ తేదీ అనుకుంటా, శ్రీ మోహన్‌బాబు దుండగుల చేతుల్లో చనిపోయిన సీన్‌ను చిత్రీకరిస్తున్నారు దర్శకుడు శ్రీ కె. యస్. ఆర్. దాస్. శవపేటికలో రక్తసిక్తమైన మోహన్‌బాబు శవాన్ని చూచి "కెప్టెన్ కృష్ణ" క్లేశపడే దృశ్యాన్ని చిత్రీకరిస్తుండగా, మోహన్‌బాబు ఒక ముఖ్యమైన అంశాన్ని పేర్కొన్నారు. "ఈ రోజు సరిగ్గా ఇదే సమయానికి (ఉదయం 10 గంటలకు) మా వూర్లో (మోదుగులపాలెం) శ్రీ విఘ్నేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన, కుంభాభిషేకం. కానీ నాకిక్కడ రక్తాభిషేకం, భూస్థాపన. ఎంత విచిత్రం? ఇదికూడా ఆ వినాయకుడి లీల కాబోలు. నా మనసెందుకో ఆ గజానుని ఆశీస్సులు నీకు లభించాయి అని దృఢంగా చెబుతూంది. నాకెక్కడ దిష్టి తగుల్తుందో అని ఆ దేవుడే తన కుంభాభిషేకాన్ని సరిగ్గా నా రక్తాభిషేకం రోజే నిర్దేశించుకున్నట్టుగా అన్పిస్తూంది. నిర్మలమైన నా భక్తి వృథా పోలేదు" అన్నారు మోహన్‌బాబు.



'ఆణిముత్యాలు'లో రోజారమణి

ఇది విన్నారా?

★ కుమారి జయమాలిని తను జ్యోతిలక్ష్మి చెల్లెల్ని అని చెప్పుకుని పరిశ్రమలో ప్రవేశించిన విధంగా "తను కుమారి జయసుధ చెల్లెల్ని" అంటూ అందరితో చెప్పుకుంటూందట ఒక తార. ఆమె పేరు సుమంగళి. కానీ జయసుధ సైడ్ నుంచి సరైన సమాధానం రావడంలేదట. పేర్లు చెప్పుకుని పైకి రావాలనుకునేవాళ్లు చాలామందున్నారిక్కడ. ఏది నిజమో, ఏది అబద్ధమో ఎవరికి ఎరుక?

★ శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్ బ్యానరుపై శ్రీ యస్. పి. రాజారాం దర్శకత్వంలో శ్రీ యస్. పి. వెంకన్నబాబు నిర్మించే వర్ణ చిత్రంలో శ్రీ కృష్ణ సరసన కుమారి శ్రీదేవి హీరోయిన్‌గా ఎన్నికైంది.

★ తాయారమ్మ – బంగారయ్య" చిత్రాన్ని శ్రీ కొమ్మినేని దర్శకత్వంలో సురేంద్రకుమార్ హిందీలో నిర్మిస్తారని తెలుస్తూంది. శ్రీ కొమ్మినేని డేట్స్‌లేని కారణంగా దాదాపు నాలుగు చిత్రాలు వదలివేసినట్టు తెల్సింది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నేడు బిజీ దర్శకుల్లో శ్రీ కొమ్మినేని కూడా ఒకరు.

★ శ్రీ బాపు దర్శకత్వంలో త్రివేణి ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద శ్రీ పి. పేర్రాజు నిర్మిస్తున్న చిత్రానికి "తూర్పు బండి" అని పేరు పెట్టారు. బాపు దర్శకత్వంలో బాలసుబ్రమణ్యం సంగీత దర్శకత్వం వహించడం ఈ చిత్రంలో విశేషం

– శ్రీనివాస్ ★



'కెప్టెన్ కృష్ణ'లో కృష్ణ, శ్రీప్రియ

జి. వి. జి. పేజీ

ఎన్. టి. ఆర్., శ్రీదేవి నాయికా నాయికలుగా..

రోజా మూవీస్ పతాకంలో ఎం. అర్జునరావు, కె. శివరామరాజు నిర్మించే వర్ణ చిత్రంలో ఎన్. టి. ఆర్., శ్రీదేవి, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, నాగేష్, మమత, పండరీబాయి మున్నగువారుంటారు. జంధ్యాల, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, కోటగిరి వెంకటేశ్వరరావు, భాస్కరరాజు—మాటలు, పాటలు, సంగీతం, ఛాయ, కూర్పు, శిల్పం శాఖలకు బాధ్యత వహిస్తారు. నిర్వహణ: కుమార్జీ. మార్చి 12 నుంచి 22 వరకు మద్రాసులో ఇన్‌డోర్, ఏప్రిల్ 1 నుంచి 25 వరకు ఊటీ, ముదుమలై అడవులలో ఔట్‌డోర్ షూటింగ్స్‌లతో ఈ చిత్రం పూర్తవుతుందని కె. రాఘవేంద్రరావు తెలియజేశారు.

కొత్త అల్లుడు

శ్రీ సిద్ధార్థ పిక్చర్స్ "కొత్త అల్లుడు" వర్ణ చిత్రాన్ని సమర్పించే సత్య చిత్ర వారి కార్యాలయంలో ఫిబ్రవరి 15 న ప్రారంభోత్సవం జరిగింది. కృష్ణంరాజు తొలి క్లాప్, ఎన్. వి. వి. సత్యనారాయణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి చిత్రీకరణలో హీరో కృష్ణ పాల్గొన్నారు. జయప్రద, గీత, సత్యనారాయణ, గుమ్మడి, గోకిన రామారావు, నూతన్‌ప్రసాద్, చిరంజీవి, అల్లురామలింగయ్య, రాజ్‌బాబు, కాంతారావు, పి. జె. శర్మ, మణిమాల, మంజుభార్గవి, రమాప్రభ, హేమా చౌదరి పాత్రధారులు. ముళ్ళపూడి వెంకటరమణ రచయిత. మహదేవన్ సంగీత దర్శకత్వంలో వేటూరి, ఆరుద్ర, వీటూరి, కొసరాజు గీతాలు రాస్తున్నారు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, ఎస్. కృష్ణారావు శిల్పం, కోటగిరి గోపాలరావు కూర్పు, పి. శరత్‌బాబు సహకార దర్శకత్వం, వి. పట్టాభి ప్రొడక్షన్ నిర్వహించే ఈ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకుడు.



'గంధర్వ కన్య'లో జయమాలిని

హరిజన్ చిత్రంలో ఒక సన్నివేశం

పది సంవత్సరాల వయస్సు హరిజన బాలుడు నారిగాడు. పంట కాల్వలు, పచ్చని పొలాలు, గుబురు చెట్లు నారిగాడి ఆప్తమిత్రులు. గ్రామీణ పరిసరాలలో పెరుగుతూ వాటి సొగసు చూచి పరవశమొందుతుంటాడు. మోకాళ్ళవరకూ వచ్చే తండ్రి చొక్కానే నారిగాడు తొడుక్కుంటాడు. గిత్తదూడకు ఎప్పుడు ఆకలి వేస్తుందో అది ఎప్పుడు గంతులు వేస్తుందో వాడికి బాగా తెలుసు. గిత్తదూడ ప్రాణంతో సమానం వాడికి.

ఒక రోజు పొరపాటున అది ప్రక్కనున్న పొలంలోకి వెళ్ళింది. అగ్ర వర్ణానికి చెందిన ఆసామీ అక్కడ కూర్చొని ఉన్నాడు. చేతిలోని దుడ్డుకర్రతో ఆ దూడను చావబాదాడు. ఏడుస్తూ ఇంటికి వెళ్ళాడు నారిగాడు. అక్కడ అతని అన్న గడ్డితో మోకు పేనుతున్నాడు. మోకు పురి పడుతున్నాడు అతని తండ్రి బియ్యం దంచుతున్నది అతని అక్క. తన దూడను ఆసామీ చావబాదిన సంగతి యేడుస్తూ నారిగాడు చెప్పాడు వారికి. అనంత్‌కు చాలా కోపం వచ్చింది. అడుగుదాం రమ్మని ఆసామీ దగ్గరకు బయలుదేరాడు. తండ్రి ఇజ్రాయెల్, తమ్ముడు నారిగాడు అతనివెంట వెళ్ళారు ఆసామీ ఇంటికి.

ఆసామీని పిలిచాడు అనంత్. ఆయన బయటకు వచ్చి పెద్ద అరుగుమీద నుంచున్నాడు. తండ్రీ కొడుకులు నిస్సహాయంగా ఎండలో నుంచున్నారు.

"పొరపాటున దూడ మీ చేలో పడితే దున్నలా చావగొడతారా ?" అన్నాడు అనంత్.

"మరొకసారి చేలో పడితే దూడ నడుం విరగ్గొడతాను" అన్నాడు ఆసామీ ఆగ్రహంగా వారు తనను ఆ విధంగా ప్రశ్నించడాన్ని ఆయన ఏమాత్రమూ సహించలేకపోయాడు.

"మీ దూడయే అలా వస్తే మేము కూడా మీలాగా కొడితే, మీరు ఊరుకుంటారా ?" అని ప్రశ్నించాడు అనంత్.


తన దూడమూ, వారి దూడమూ ఒక గాటనే




'హరిజన్'లో ఒక దృశ్యం

అతను కట్టబోవడం ఆ ఆసామీ ఆగ్రహాన్ని ఇనుమడింపజేసింది. "ఎవడనుకొంటున్నావో! జాగ్రత్తగా మాట్లాడు" అని హెచ్చరించి లోపలకు వెళ్ళి తలుపు వేసుకొన్నాడు. ఆసామీకి కోపం వస్తే తమకేమి మూడుతుందోనని భయపడుతూ తండ్రి, అనంత్‌ను బలవంతంగా అవతలకు లాక్కుపోయాడు. అదంతా చూచిన నారిగాడు అక్కడే ఒంటరిగా నిలబడ్డాడు. ఈ సన్నివేశం 'న్యూపర్స్‌పెక్టివ్స్' వారి 'హరిజన్' చిత్రంలోనిది. ఇందులో నారిగాడుగా ప్రియబాబు, అనంత్‌గా హృదయరాజ్, ఆసామీగా తలశిల వెంకట్రామయ్య, ఇజ్రాయిల్‌గా సాయిలు నటించారు. ఈ చిత్రానికి దర్శకత్వం — రవీంద్రన్, నిర్మాత (రేవు) సి. నరసింహారావు, కెమెరా — మధు అంబట్, సంగీతం — పద్మనాభన్.

వి. ఎస్. ఎ.


కళాప్రపూర్ణ యన్.టి.రామారావు సమర్పించు
శ్రీ భాస్కర చిత్ర వారి
మావారి మంచితనం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: ఎ.పుండరీకాక్షయ్య
దర్శకత్వం బి.ఎ.సుబ్బారావు
అన్నపూర్ణ రిలీజ్



అద్వితీయ
అద్వితీయమైన విమల్
ఇస్తుంది మీకు ఎనలేని
కొత్త సూటింగ్
శ్రేణిలోని బట్టలు
టెరెక్స్ HExHE
సిల్వర్ స్ట్రీక్, ఓరియంట్ సిల్క్,
ట్రివాల్
బాగా మన్నే నాణ్యతగల
రకాలింకా ఎన్నెన్నో
VIMAL
A RELIANCE PRODUCT
సూటింగ్స్
భారత దేశంలోని అత్యంత ఆధునికమైన
టెక్స్టైల్ మిలు వారి ఉత్పాదన





'హేమాహేమీలు'లో ఒక దృశ్యం

జి. వి. జి. పే జీ

"ప్రెసిడెంటీ పేరమ్మ"లో ఉపన్యాసాలు

పేరమ్మ ప్రెసిడెంట్ అయిన శుభ సందర్భంలో ఆ ఊళ్ళో మీటింగు ఏర్పాటు చేశారు. పేరమ్మ సిగ్గుపడుతూ లేచి, మైక్ ముందుకు వచ్చి —

''పెద్దలైన మేట్బారుగారికి దణ్ణాలు. ఇదిగో నేను పెసిరెంటునయ్యానని నాకు మ్మాత్రం దణ్ణాలెట్బారంటే నేనొప్పుకోను. నన్ను మామ్మూలు పనిమనిసిగానే సూశాలి. మీ యిళ్ళల్లో యదాపెకారంగానే పనులు సేయనిత్తావుండాలి...'' ఇంతలో స్టేజీ ముందున్న జనంలోంచి పసిబిడ్డ ఏడుపు వినిపించింది. పేరమ్మ ఆ వైపుకు తిరిగి, ''యిదిగో ఓ పాలమ్మోయ్! సంటిబిడ్డట్లా గుక్కెట్టేడుత్తావుంటే యేంటలా సూత్తావ్? పక్కకు తీసుకెళ్ళి పాలు పట్టించు,'' అంటూ మందలించి, మళ్ళా ఉపన్యాసం ప్రారంభించింది :

''యిదిగో – పెసిరెంటుతనమంటే జీతం బత్తెం లేని పెదపాలేరుతనం. పంచాయతీ అంటే ఊరుమ్మడి సంసారం. సంసారం బాగా సాగాలంటే ఏం జేత్తాం? మొగుడూ పెళ్ళాలూ కూడబలుక్కొని పెతి పనీ సేత్తాం. అలాగే పెసిరెంటు – పెజలు మొగుడూ పెళ్ళాల్లాగుండాలి. యింతే, యింతకంటే ఏం మాట్టాడ్ను?'' అంటూ వచ్చి తన స్థానంలో కూర్చుంది.

తర్వాత పేరమ్మ పెనిమిటి పెద్దిరాజు మైకు ముందుకు వచ్చి, ''మేట్రుగారికి నా నమస్కారాలు. పెసిరెంటుగారికి (నవ్వుతూ) పెసిరెంటుగారు నా పెళ్ళాంగారు కాబట్టి, నమస్కారాలు పెట్టకూడదు కాబట్టి – వుట్టి గౌరవాలు. మీకందరికీ నమస్కారాలు. ఆఁ... యిప్పుడేంటంటే – ఎంత గొప్ప పదవులొచ్చినా లెవిలు మర్చిపోకూడదు అసలీవిడెవరు? నా భార్య. యిప్పుడేమయింది? పెసిరెంటయింది. అయినా, లెవిలు మర్చిపోలేదు. ఆవిడ లెవిలుకి ఆవిడ దణ్ణాలు పెట్టొద్దు అంది. అయినా – మన లెవిలుకి మనం దణ్ణాలు పెడుతూ వుండాలి. మనం దణ్ణాలు పెట్టేది మనిసిగ్గాదు. పదవికి. పదవి లెవిలు పదవికిచ్చెయ్యాలి. అది మన లెవిలు... అసలు 'నేనెవర్ని? పెద్దిరాజుని. కూరగాయలమ్ముకునేవోడ్ని. కాని, యిప్పుడెవర్ని? పెసిరెంటుగారి మొగుడ్ని. అందుకని – నాతో బేరమాడ్డం బాగుండదని నా దగ్గర కూరగాయలు కొనడం మానేశారనుకోండి. అప్పుడప్పుడు మా ఆడోళ్ళుంటా వున్నట్టు – సిత్తకార్తెలో పిత్తపరిగెలు పట్టుకోవాల్సొత్తాది. అంచేతేంటంటే – నా లెవిలూరికే పెంచేయక మీరంతా కూరగాయలు కొంటూవుండాలని ఆకరి మాటగా సెప్పేసి, కూకుంటున్నాను,'' అన్నాడు.

ఇలాంటి హాస్య సన్నివేశాలతో కె. విశ్వనాథ్ దర్శకత్వంలో డి. వి. ఎస్. రాజు నిర్మించే కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ వర్ణ చిత్రంలో కవిత, నూతన్‌ప్రసాద్, గోకిన రామారావు, రాజ్‌బాబు, రమాప్రభ, మంజుభార్గవి, రమణమూర్తి ముఖ్య పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. జి. కె. రాము ఛాయాగ్రాహకుడు.

మాటలకు–చేతలకు దూర మెంత ?

''మీరాబాయి సన్యాసిని అవుతుంది. కాని, తమాషా ఏమిటంటే మా 'మీరా' చిత్రంలో మీరా భర్త పాత్ర ధరించే వినోద్‌ఖన్నా నిజ జీవితంలో సన్యాసి అయ్యాడు,'' అని చమత్కరించాడు హిందీ డైరెక్టర్ గుల్జార్.

రజనీష్ శిష్యుడయ్యాక వినోద్‌ఖన్నా తన పేరును 'స్వామీ వినోద్ భారతి'గా మార్చుకున్నాడు.

''ఆ రజనీష్‌దంతా కపటం,'' అన్నాడు కొంత కాలం ఆ స్వామీజీకి శిష్యరికం చేసి, మళ్ళీ గృహస్థాశ్రమం స్వీకరించిన గోల్డీ (డైరెక్టర్ విజయ్ ఆనంద్)

సన్యాసత్వం స్వీకరించాక సినిమాల నుంచి తప్పుకుంటావని ప్రకటించిన వినోద్‌ఖన్నాను ఇటీవల 'అరుణ–వికాస్' అనే దర్శక దంపతులు కలుసుకొని, తమ కొత్త చిత్రంలో నటించమని అడిగితే – తప్పకుండా నటిస్తానన్నాడట. ☼

చీమల వేపుడు!

చైనా దేశంలో ఒకానొకప్పుడు చీమల బెడద చాలా ఎక్కువగా ఉండే రోజులలో చీనీయులు ఎంచక్కా ఆ చీమలను పెనంలో దోరగా వేయించుకుని ఫలహారం చేసి, భోజనం కోసం మరిన్ని చీమల కోసం చూసేవారట. చైనాలో మనుష్య శరీరం తప్ప మరేదైనా సరే సృష్టిలో ఉన్నది వారికాహారం మేనట, ఇవి కాక శాకాహారాలు కూడా భుజిస్తారట. అందుకే చైనాలో అంత జనాభా ఉన్నా ఆహారానికి గలాభా జరగదు.

రాతియుగపు ఊహాలా!?

యూనివర్సిటీ హాస్టళ్లలోకి ఆడ విజిటర్ల ప్రవేశము నిషేధమని బొంబాయి విశ్వ విద్యాలయ అధికారులు ఇచ్చిన ఉత్తరువుకు నిరసనగా సుమారు వందమంది విద్యార్థులు సంతకాలు పెట్టిన మహజరును అధికారులకు విద్యార్థుల బృందం సమర్పించిందట. మగవారి హాస్టళ్లకు ఆడవారు ధారాళంగా రా వీలు కలిగించాలని, ప్రపంచమింత పురోగమిస్తున్న రోజుల్లో ఇలా రకం రాతి యుగపు ఊహలకు స్వస్తి చెప్పాలని వారు కోరారట— తథాస్తు.

జుట్టు ఎవరిది?

దేవునికి జుట్టు మొక్కుకున్న భక్తుల జుట్టు ఆ కత్తిరించిన వారిదా, లేక దేవునిదా అని వాదం మద్రాసు హైకోర్టుకు ఎక్కిందట. తమిళనాడు రామనాథపురం జిల్లాకు చెందిన సాత్తూరులోని మారియమ్మన్ గుడికి వచ్చిన భక్తులు చెల్లించుకున్న జుట్టు తమదేనని, తాము గొరిగినందువల్లనూ, తమ కుల వృత్తి హక్కు వల్లను అది తమకే చెందుతుందని అక్కడ క్షౌర కర్మ చేసే వారు కోర్టు కెక్కితే హైకోర్టు విచారించి అది దేవునికి (గుడికి) చెందుతుందన్నదట.

విదేశీయునితో రాజేష్‌ఖన్నా వివాదం!

బెంగుళూరులో అక్టోబరు 20వ తేదిన షాలిమార్ సినిమా ప్రివ్యూ అయ్యాక సినీ ఆర్టిస్టులంతా హాలు బయటికి వచ్చారట. నటుడు రాజేష్‌ఖన్నా యం. ఇ. యస్. 600 నంబరున్న ఫియట్ కారులో కూర్చున్నాడట. ఆ కారు దారి కడ్డంగా ఉండి వెనుకనున్న రోడ్డు మీదకు రావడానికి వీలు లేనందువల్ల ఆ కారు వెనుక తన కారులో అసహనపడుతున్న ఓ విదేశీయుడు కారు హారన్ మ్రోగించాడట. దానితో రాజేష్‌ఖన్నాకు చిర్రెత్తి వెనక్కు చూసి వ్రేలు తాటించి మరింత హాయిగా కారులో కూర్చున్నాడట. ఈ వివహారం అర్థంగాక ఆ విదేశీయుడు మరింత గట్టిగా హారను కొట్టేసరికి రాజేష్ ఖన్నా తన కారును రివర్సులో పోనిచ్చి ఆ కారును గుద్దాడట. ఈ చాలించిన ఎదుర్కొంటూ ఆ విదేశీయుడు తన శక్తి వంచన లేకుండా తానూ అతని కారును గుద్దాడట. దానితో రాజేష్‌ఖన్నా తన కారు దిగి ఆ విదేశీయుని కారు వద్దకు వెళ్ళి అప్పటికే

[illegible] డైరీ

దిగి ఉన్న అతన్ని, అతని పెర్సనాల్టీని చూసి, కొంచెం చప్పబడి తింగంగా ఆరవ నారంభించాడట. విషయం ముదిరేలోగా ఛర్మేంద్ర వచ్చి ఇద్దర్నీ విడదీసి పుణ్యం కట్టుకున్నాడట.

శరీరం ఒకటైనా అనుభవాలు రెండు!

నత్త శరీరంలో స్త్రీ, పురుష జననాంగాలు రెండూ ఉంటాయట. దీనివల్ల రెండు నత్తలు కలిస్తే ఒకదాని స్త్రీ జననేంద్రియంలో మరొక దాని పురుష జననేంద్రియమూ, దాని పురుష జననేంద్రియంతో దీని స్త్రీ జననేంద్రియమూ కలుసుకుంటాయట.

మిలిటరీ విమానంలో జీనత్!

మిలిటరీ విమానాలూ, హెలికాప్టర్లూ, వి.ఐ.పి.ల సౌకర్యార్థం ఉపయోగించడాన్ని షా కమిషనుకూడా ఆక్షేపించినా, ఇంకా ఈ పద్ధతి కొనసాగుతూనే ఉన్నదట. రాజస్థాన్ ఎడారులలో ఒక చోట షూటింగు ముగించుకున్న నటి జీనత్ అమన్ను మిలిటరీ విమానం ఒకటి ఢిల్లీకి మోసుకు వెళ్ళిందట, ఆమె ఓ ఫంక్షనుకు హాజరయ్యే నిమిత్తం.

లోకాభిరామాయణంలో దొంగలవేట!

మద్రాసు కోయమేడు అనే ప్రాంతంలో ఒకావిడ లోకాభిరామాయణార్థం ఎదురింటావిడ ఇంటికి వెళ్తుండగా చటుక్కున ఓ దొంగ ఆమె మెడలోని పది కాసుల బంగారు గొలుసును గుంజుకు పారిపోయాడట. ఆ గుంజడంలో మెడ కొస్త తెగి రక్తాలు కారుతున్నా ఆమె లెక్క చేయక "తిరుడన్ పుడి" అని అరుస్తూ అవలీలగా అతని వెనుక పరిగెత్తి కిలో మీటరు దూరం తరిమి చివరికి జుట్టు దొరకపుచ్చుకున్నదట. నిర్ఘాంతపోయిన పబ్లిక్ గుమ్మిగ వచ్చి అతన్ని చితక బాది ఆ నగ నావెకిప్పించారట. ఇది పట్టపగలు జరిగిందట.

బ్రిటన్‌లో సమ్మెలు!


బ్రిటన్‌లో ఇటీవల సమ్మెలు అధికమవుతున్నాయట. లోగడ లారీ డ్రయివర్లూ, రైల్వే సిబ్బంది వారూ సమ్మెలు చేశారట. ఇప్పుడు స్మశానాలలో గోతులు త్రవ్వే వారు సమ్మె నారంభించారట. వారేగాక, హాస్పటళ్లలో సిబ్బంది కూడా సమ్మె ఆరంభించారట. తత్ఫలితంగా రోగులకు మందు ఇవ్వడమేగాక, వేళావేళలకు ఆహరం ఇవ్వడం కూడా డాక్టర్లే చూసుకుంటున్నారట. స్మశాన పనివారి సమ్మెలవల్ల తమయింట్లో చనిపోయినవారికి ఆ ఇంటి వారే గోతులు త్రవ్వుకుంటున్నారట. స్మశానాలకు మెంబులా విన్నాళ్ళ గోతులు త్రవ్వకోవాలి అని ప్రజ ప్రధానిని నిలదీసిందట.

"1978 వెంకట్ అవార్డు" కార్టూన్ల పోటీ"లో అవార్డుల ప్రశంసా పత్రాలు పొందిన కార్టూనిస్టులకు బహుమతి ప్రదానంచేయడానికి హైదరాబాదులో ఇటీవల సాధన సమితి సభ ఏర్పాటు చేసింది. అధ్యక్షత వహించి బహుమతులు అందజేసిన పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ వి. నారాయణరావు ప్రసంగిస్తున్న దృశ్యం.



పరీక్ష

ఎమ్.డి. సౌజన్య



"ఏమండోయ్! త్వరగా వెళ్ళి నర్సుని పిలుచుకురండి! అమ్మాయికి పురుడొచ్చేట్టుంది!" అంది, పార్వతమ్మ కంగారు కంగారుగా.

డాబా మీద లాంతరు వెలుతురులో, 'షేక్స్పియర్' నాటకం మీద 'బ్రాడ్లీ' అనే పండితుడు వ్రాసిన విమర్శ రెండు పేజీలు కూడా పూర్తి చేయలేక పోయానే అనే బాధతో, భార్య పార్వతమ్మ వైపు చూశాడు రామనాథం మాష్టారు.

ఆ చూపులో అసహాయత, బడలిక, విసుగు, కోపం— అన్నీ మిళితమై వున్నాయి!

"పద వస్తున్నాను!" అంటూ లేచాడు. కాని పుస్తకం ఇంకా చేతిలోనే వుంది— విలువైనదు పుస్తకం అది!

"షేక్స్పియరు — తనే స్వయంగా తన నాటకాలమీద పరీక్ష వ్రాసినా, 'బ్రాడ్లీ' పండితుడి అభిప్రాయాలు తన వ్యాసాల్లో వ్రాయనిదే పాసు మార్కులు రావు!" అంటుంటారు విమర్శకులు.

బి. ఏ. పరీక్షకు— ఇంగ్లీషు పేపర్లో 'మేక్బెత్' నాటకం వొకటి, 'ట్వెల్త్ నైట్' మరొకటి!

రామనాథం, అవి రెండూ కొనటం కొన్నాడుగాని, ఒక్కసారి అవి పూర్తిగా చదివే వీలే చిక్కలేదు!

ఇక ఆ పుస్తకాలమీద 'బ్రాడ్లీ' పండితుడి విమర్శ చదివే వీలెక్కడ!

'రేపు' — 'రేపు'— అనుకుంటూ వాయిదాలు వేసివేసి, చివరికి తెల్లవారితే పరీక్షవగా, తెల్లవారుఝామున నాలుగింటికి పుస్తకం తెరిస్తే— తీరా యిప్పుడు— అమ్మాయికి పురిటి నొప్పులు!

రామనాథానికి చాలా సార్లు— తనకూ— షేక్స్పియర్ నాటకం 'మేక్బెత్'లోని మేక్బెత్‌కు దగ్గర పోలిక వున్నాయని పించింది!

ఏదో మానవాతీత శక్తులు చెప్పిన జోశ్యాన్ని నమ్మి, అత్యాశతో ఒక తప్పుచేసి, అది సరిదిద్దుకునే శక్తి లేక అనేక తప్పులు చేసి చేసి చివరికి తన జీవితమే దుఃఖాంతం చేసుకుంటాడు మేక్బెత్!

చివరిక్షణం వరకు అతనిలో ఆశ చావదు! ఏదో అద్భుతం జరుగుతుందని, తనకు చావు లేదని, తన నెవరూ ఏమీ చేయలేరని, అతని నమ్మకం!

అలాగే రామనాథానికి ఓ జ్యోతిష్కుడు "మీరు గ్రాడ్యుయేట్ అయి, హెడ్ మాష్టరూ అవుతారు! ..." అంటూ జోశ్యం చెప్పాడు!


అంతే — తన విషయంలో అదెంత అసాధ్యమో తెలిసి కూడా — మొదటిసారి బెనారస్ యింటర్‌కి ప్రైవేట్ కేండేట్‌గా పరీక్ష ఫీజు కట్టి తనో పెద్ద తప్పు చేశాడు — తప్పటడుగు వేశానని తరువాత తెలుసుకున్నాడు!

రామనాథం ఓ పల్లెటూళ్ళో వాచాలు చేసుకొని ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదువుకున్నాడు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష వ్రాయటానికి మేనమామ గారి వూరెళ్ళాడు, ఒక వారం ముందుగా!

కాని ఆరోజే అతనికి జ్వరం వచ్చి, అది దిన దిన వర్ధమానమై టైఫాయిడ్ అయి కూర్చుంది. ఆ జ్వరంలోనే పరీక్ష ఏలాగో అయిందనిపించాడు. ఏదో సిలబస్‌లో లేని ప్రశ్నలిచ్చారని ఆయేడు మోడరేషన్‌లో చాలామందిని పాసు చేయటంతో, రామనాథం కూడా పాసయ్యాడు.

ఇక సెకండరీ గ్రేడ్ టీచర్స్ ట్రెయినింగ్


సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SWASTIK
SUPER
777
detergent washing bar
భారతదేశంలో లక్షలాది గృహిణులు మెచ్చిన
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్.
(హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో)
Shilpi dm. 15 A/78 Tel

ప రీ క్ష

పరీక్షలు రేపనగా పిచ్చికుక్క కరిచింది

పిచ్చికుక్క కరిచిన బాధకంటే బొడ్డు చుట్టూ పద్నాలుగు ఇంజెక్షన్ల భయం అతన్ని మరీ కలవర పరచింది.

అయినా రామనాథం పరీక్ష వ్రాస్తూనే వున్నాడు. రోజూ ఇంజెక్షను చేయించుకుంటూనే వున్నాడు. ఒక ప్రక్క జ్వరంతో బాధపడుతూనే వున్నాడు.

ఇక బెనారస్‌లో ఇంటర్ పరీక్షలు ప్రైవేటుగా వ్రాయటానికి ఫీజు కట్టేప్పుడు- భయపడుతూనే ఫీజు కట్టాడు.

పరీక్షంటే ఒక ప్రక్క భయం. జోస్యం నిజమై హెడ్మాష్టరుగిరీ తప్పక తనకే దక్కుతుందని ఆశ ఆనందం! ఆ భావన వచ్చినప్పుడల్లా కలిగే పులకరింత!

మొదట సెలవ్ దొరకడం ఒక గగనమై పోతే- ఇక రానూ పోనూ చార్జీలు ఒక బ్రహ్మ ప్రళయమైంది.

సమయానికి పార్వతి తన పుట్టింటి వాళ్ళు ఎప్పుడో పెళ్ళికి చేయించిన వస్తువుల్లో మిగిలిన అర సవరసు ఉంగరం "అవసరానికి తప్పదు అమ్మండి!" అంటూ ప్రోత్సహించడంతో అదీ అమ్మక తప్పలేదు

. అయితే చుట్టపు పుగ ఏదో ముఖ పరిచయముండి, ఆంధ్ర ప్రాంతవాడని ఒక మిత్రుడి రూములో దిగిన మూడో రోజున దొంగలు పడ్డారు.

ఆ పడ్డవాళ్ళు ఒక్క రూములో పడకుండా ఒకేసారి మూడు రూముల్లో పడ్డారు.

ఫలితంగా పోలీసుల కేసు, చార్జిషీట్లు తగాదాలు, సంతకాలు, సాక్షుల కంప్లయింట్ పోలీసు స్టేషను చుట్టూ ప్రదక్షిణ! మధ్యాహ్నం రెండింటికి పరీక్ష కావటంతో ఆ రోజు వుదయం చదివిందే దక్కుదల. ఫలితంగా గ్రూపులో కొంత మిగలటం, అది క్రిందామీదా పడి పూర్తి చేసేప్పటికి ఓ పంచవర్ష ప్రణాళికా కాలం పూర్తి కావటం, యిట్టే జరిగిపోయాయి.

ప్రతి పరీక్షా తనకో జీవిత పరీక్ష కావటం అయినా అది ఏదో విధంగా అయిందనిపించి తను ప్రతిసారీ గట్టున పడుతుండటంతో— 'హెడ్మాష్టరు తప్పకుండా అవుతాను'— అనే ఆశ ఆయనను విడిచిపెట్టకుండా పీడి

స్తున్నది— ప్రతిసారి పరీక్ష ఫీజు కట్టి స్తున్నది.

ఈ బి యే. పరీక్షకు ఏ ముహూర్తాన పరీక్ష ఫీజు కట్టాడో పుస్తకం తెరవబోతే ఏదో అవాంతరం.

ఒక ఆదివారం ఫ్లూజ్వరం, ఒకసారి పిలకను డ్యూటీ, మరోసారి డి. ఇ ఓ. ఇన్‌స్పెక్షను, ఒకసారి పండక్కి కూతురూ అల్లుడూ పిల్లా పాపలతో వచ్చి, ఒకసారి మిత్రుడి కొడుకు పెళ్ళికి పొరుగూరు ప్రయాణం— ఇలా ఏదో చదవాలని వారమంతా ఎదురుచూసిన 'ఆదివారం' వచ్చిందీ వెళ్ళిందీ తెలియనంతగా, వెళ్ళిపోయేది. మళ్ళీ ఆదివారం మీద కొండంత ఆశ, ఏదో చదవాలని, ఎంతో నోట్సు తయారు చేయాలని అత్యాశ.

రోజూ పుదయమే రెండు బ్యాచులు ట్యూషన్లు చెప్పుకుంటేనే కాని పొయ్యిలో పిల్లి లేవదు. వారానికి మామూలుగా యిరవై నాలుగు పిరియడ్లు కాక, ఎక్స్‌ట్రా పిరియడ్లు, కాంపోజిషన్లు — ఫలితంగా రోజుకు వంద పోర్షన్ల ఆదివారం గుర్తు కొస్తుంది. ఆ రోజు ఎంతో సుఖపడి పోదామని ఆశ.

ఇక బి. యే. పరీక్షలకు ఫీజు కట్టినప్పటి నుంచి క్లాసు పుస్తకాలతో పాటు 'షేక్ స్పియర్' రెండు నాటకాలూ వెంట పెట్టుకుని పిల్లి పిల్లల్ని తిప్పినట్టు తిప్పుతున్నాడు! అయితే అవి చదవటం అటుంచి, తెరచిన పాపాన పోలేదు. అయినా ఎప్పుడో అప్పుడు చదవాలని, చదవగలనని ఆశ!

రేపు — రేపు — అనుకుంటూండగా, పురుడికి పెద్దమ్మాయి పద్మ వచ్చింది.

మూడు కాన్పులు సక్రమంగా అయినా, ఏ కాన్పుకాకాన్పుకు భయమే.

రేపు పరీక్షనగా, పద్మకు నెప్పులు ప్రారంభమయ్యాయి. ఆ రాత్రి డాక్టరమ్మ పరీక్షించి "ఇంకో రెండు రోజులవరకూ ఆగాల్సివస్తుంది" అంది.

కాని ఇంతలో అర్ధాంతరంగా, సరిగా పరీక్ష ఇంకా నాలుగు గంట లుండనగా పురిటి నొప్పులు! "ఏం చేస్తాం! కానీ— ఎలా జరగ వలసింది అలా జరుగుతుంది!" అనుకున్నాడు రామనాథం, నర్సు యింటికి పరుగెత్తుతూ.

ఆ నర్సుని బ్రతిమాలి, రిక్షాలోఎక్కించి యింటికి చేరుకునేప్పటికి "ఏమండోయ్! అమ్మాయికి పండంటి బాబు పుట్టాడు!" అంది పార్వతమ్మ సంతోషంగా భర్తకు ఎదురొచ్చి.

రామనాధానికి ఎంతో సంతోషం వేసింది. కాని— పదీ పరకా దక్కకుండా పోయాయే అని నర్సు ముఖం చిన్నబోయింది! ఆమె వచ్చిన రిక్షాలోనే ఓ అయిదు పుచ్చుకొని వెళ్ళిపోయింది.

కూతురికి ముగ్గురు ఆడపిల్లల తరువాత మగపిల్లవాడు కలిగినందుకు, తాతయ్యగా రామనాథం సంతోషించాడు!

కాని— ఇంకా బి. య్యే. పరీక్ష ఇంగ్లీషు పేపరు వ్రాయటానికి అరగంటే టైముంది! పైగా త్వరగా వెళితేనేకాని వూరికి దూరంగా వున్న కాలేజీ, టైంలో చేరుకోవటం సాధ్యంకాదు!

"పరీక్ష వ్రాయటానికి వెళతాను పార్వతీ!" అన్నాడు భార్యతో.

"వెళ్ళిరండి!" అంది— బజారుకు వెళ్ళి రండన్నంత తేలిగ్గా.

సరిగ్గా ఫస్ట్ బెల్ కొట్టేటయానికి హాల్లో ప్రవేశానికి అనుమతిస్తారు.

ఈ లోపు తనదే రూమో వెతుక్కోవాలి.

ఒక ప్రక్క పావుగంట ఒకసారి టైంవుంటే 'బ్రాడ్లీ' విమర్శ చదువుదామని వుంది రామనాధానికి కానీ, టైమేదీ!

పైగా ఇంగ్లీషు పరీక్ష! పైగా అలవాటులేకపోవటంతో వ్రాసేప్పుడు స్పీడూ రాదు! ఇక అరగంట దాటితే అసలు హాలులోకే రానివ్వరు!

అందుకే హాల టికెట్‌తో రూము పదమూడు వెతుక్కుంటూ వెళ్ళాడు; ఏడో బెంచీ — నెంబరు మూడు మార్కులు ఏడు రెండు!

"హమ్మయ్య! హాలులోకైతే వచ్చాను! అసలేంచదివానని వ్రాయగలను! ఏదో జనరల్‌గా — అంకా గప్ అండ్ గస్ — గ్రామర్ తప్పులు లేకుండా వ్రాయగలను! ఏ పుణ్యాత్ముడో దయతలిస్తే పాసుమార్కులతే కాని — క్లాసు మార్కులు ... వ్వ!" అనుకున్నాడు.

పరీక్ష ఫీజుకట్టి నాలుగు నెలలైనా, నాలుగు గంటలు చదవటానికి వీలుచిక్కింది కాదు. ఏం వ్రాస్తాడు!


ఇంతలో వాచర్ వచ్చాడు.

అందరూ లేచి నిలబడ్డారు గౌరవ సూచకంగా.

తనూ లేచి నిలబడ్డాడు.

మొహం... ఎక్కడో... అరే! బాగా పరిచయమున్న మొహం... అరె .. ఇతను క్రిస్టఫర్— నా వోల్డ్ స్టూడెంట్— ఎమ్. ఏ. చదివి లెక్చరర్ అయినట్టున్నాడు... నా స్టూడెంట్స్ వాచర్‌గా వుండగా, నేను పరీక్ష వ్రాయటం! నిజంగా ఇదో వింతనుభవమే అనుకున్నాడు రామనాథం.

"ప్లీజ్— మీ హాల్‌టికెట్స్‌తీసి సిద్ధంగా



కాకరగుండ

కావలసిన వస్తువులు :— కాకరకాయలు అర కే. జి., నూనె 50 గ్రా., తెల్లపప్పు 100 గ్రా., ఎండు మిర్చి 200 గ్రా., జీలకర్ర ఒక టేబుల్ స్పూన్, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- కాకరకాయను గలగలలాడేవరకు ఎండబెట్టి, తర్వాత దాన్ని బాగా దంచి గుండ చేయవలెను. దంచిన గుండను జల్లించి; అందులోని పెచ్చు, ఆకు కాడలను తీసివేయవలెను. ఎండు మిర్చి, జీలకర్ర, తెల్లపప్పు, ఉప్పుతో పాటుగా నూనెలో వేయించాలి. ఆ నూనెలో వేగుతున్న సమయంలో కాకరకాయ గుండను కూడా అందులో కలిపి వేయించాలి. దీన్ని కాకర పొడి అని కూడా అంటారు. అన్నంలో కలుపుకుని తింటారు. ఇది తినడానికి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యరీత్యా చాలా మంచిది. ఉద్యోగస్తువారు దీనిని సాంబారులోనూ, చారులోనూ వేసుకోవచ్చు.

—శ్రీమతి ప్రభావల్లిబాబు.



వంటలు

గోధుమ సున్నుండలు

కావలసిన వస్తువులు :- గోధుమలు ఒక కిలో. పంచదార ఒక కిలో. నెయ్యి అరకిలో.

చేయవలసిన విధానము :- ముందు గోధుములు దోరగా వేయించి, పంచదారకలిపి మెత్తగా విసిరికొనవలెను. కాగిన నెయ్యి, సున్నికలిపి కావలసిన సైజులో ఉండలు చుట్టుకొనవలెను. ఇవి చాలా రోజులు నిల్వవుండును. ఇది పిల్లలకు ఆరోగ్యకరమైన వంట.

— పి. ఛాయ

చిలకడదుంపలతో గులాబ్జామ్

కావలసిన వస్తువులు :- కిలో చిలకడ దుంపలు, కిలో పంచదార, అరకిలో నూనె, వంద గ్రాములు మైదాపిండి.

తయారుచేయు విధానం :— దుంపలు మెత్తగా ఉడకనిచ్చి చల్లారగానే తోలు తీసి వేయాలి. నీళ్ళు చల్లకుండా, ఉడికిన దుంపలను రోటిలోవేసి తొక్కుకోవాలి. మెత్తగా ముద్దలాగా అవుతుంది. ఈ ముద్దలోనే మైదాపిండివేసి బాగా కలుపుకోవాలి. ఈ విధంగా కలిపిన పిండినుంచి మనకు కావలసిన షేపులో ఉండలు చేసుకొని ఉంచుకోవాలి. బాణలిలో బాగాకాచిన నూనెలో ఈ ఉండలను వేయించాలి. పంచదారను జారుడు పాకంగాచేసి ఉంచుకుని వేయించిన ఉండలను పాకంలో వేసి తీసేయాలి. ఇప్పుడు బజార్లో దొరికే గులాబ్జాన్ పొడరుతో చాలామంది చేస్తున్నారు. కానీ చిలకడదుంపలతో గులాబ్జాం చాలా చవుకగా, తక్కువ ఖర్చుతో తయారవుతుంది.

— ఎ. మహాలక్ష్మి

పరీక్ష

వుండండి. చెకప్ చేయాలి. ఎవరూ ఏ విధమైన అచ్చువికాని, వ్రాతవికాని పేపర్ తేలేదుకదా! ఫ్లయ్యింగ్ స్క్వాడ్ వస్తుంది. తరువాత మీ యిష్టం'' అంటూ హాల్ టికెట్స్ చెకప్ చేస్తున్నారు.

రామనాథానికి అప్పుడే గుర్తొచ్చింది, క్రిస్టఫర్ తనకు అంత బాగా జ్ఞాపకముండటానికి కారణమేమిటో.

అతను పరీక్షహాల్లో కాపీ చేస్తుండగా ఒకసారి తనే పట్టుకొని వార్నింగ్ యిచ్చి వదిలేసాడు.

ఇప్పుడు అతను లెక్చరర్గా అందరికీ వార్నింగులిస్తున్నాడు కాపీలు చేయవద్దని.

ఆన్సర్ షీట్స్ ఇచ్చారు.

అందరూ నెంబర్లు వేస్తున్నారు.

ఒక్క రెండు రోజులు ఏమాత్రం చదివినా తను ఎంతో బాగా పరీక్ష వ్రాయగలిగి వుండేవాడు. ప్చ్! టైం లేకపోయింది.

ఇక క్వశ్చన్ పేపర్ తీసుకుంటుంటే రామనాథం చెయ్యి వణికింది.

''ఏం వ్రాయగలను?'' అనుకుంటూ భయం భయంగా ప్రశ్నలు చూశాడు. ఒక్క ప్రశ్నా అర్థం కాలేదు.

''ఇదేమిటి! ఒక ప్రశ్నా అర్థం కావటం లేదు. ప్రశ్నలన్నీ గమ్మత్తుగా— తమాషాగా ఎప్పుడూ చదివినట్లే లేదు! అసలు ప్రశ్నలే అర్థం కావటం లేదు. ఇంకా ఇవేం వ్రాయగలను! లాభం లేదు కాపీ అన్నా కొట్టాలి— లేక పరీక్షన్నా మానుకోవాలి. క్రిస్టఫర్ని తను గుర్తించినా, తనను గుర్తించనట్లే ప్రవర్తిస్తున్నాడు.

అయినా, పది మందికి ఆదర్శంగా నిలవవలసిన అధ్యాపకుడు తను కాపీ చేస్తూ పరీక్ష వ్రాయటమా!''

ఛీ! ఛీ! ఏమిటి ఇలాంటి ఆలోచనలొస్తున్నాయి! ఇంతలో ఒక అమ్మాయి లేచి ''ఇదేమిటిసార్ హిస్టరీ పేపరిచ్చారు! మాకు ఇవ్వాళ ఇంగ్లీష్ పేపరు!'' అంది.

వాచరు గబ గబా వెళ్ళి టేబిల్ మీది పేపర్లన్నీ తిరగేశాడు.

ఇంతలో నలుగురైదుగురు లేచి నిలబడి ''ఔను సార్! ఇవ్వాళ ఇంగ్లీషు పేపరు— మరి మీరేమో హిస్టరీ పేపరిచ్చారు!'' అన్నారు.

ఇంతలో ప్రిన్సిపాల్ వచ్చి ''ఇక్కడా హిస్టరీ పేపరే ఇచ్చారా— ఇంగ్లీషు పేపరు బదులుగా!'' అన్నాడు, కంగారుగా.

''ఔను సార్! ఇక్కడా హిస్టరీయే ఇచ్చారు అదే నాకు బండిల్ కట్టి యిచ్చారు! కాని ఇవ్వాళ ఇంగ్లీషు పేపరట'' అన్నాడు.

''అయితే సరేలెండి! ఇది యూనివర్సిటీ వాళ్ళ మిస్టేక్! పైన బండిల్ మీద 'ఇంగ్లీషు' పేపర్ ఒకటి అని వుంది. కాని లోపల పేకలో 'హిస్టరీ' పేపరుంది. యూనివర్సిటీకి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్కి ట్రంకాల్ చేద్దాం. అక్కడి నుంచి రిప్లై వచ్చేవరకు స్టూడెంట్స్ని బయటికి పంపకండి'' అన్నాడు.

''అయితే ఇంగ్లీషు పరీక్ష ఇవ్వాళ జరగదు. పరీక్ష పోస్ట్పోన్ చేయటం ఖాయం'' అన్నారెవరో.

కష్టపడి చదివిన వాళ్ళకి పరీక్ష పోస్ట్పోన్ చేయటంవల్ల ఎంత యిబ్బందో— ఎంత డిప్రెషన్ ఫీలవుతారో, పరీక్షలకు ప్రిపేర్కాని వాళ్ళకు అంత ఆనందంగా రిలీఫ్గా ఫీలవుతారు.

తను వ్రాయవలసిన పరీక్ష చివరికి ఏదో విధంగా అప్పటికి తప్పిపోయినందుకు రామనాథం సంతోషించాడు! కాని రేపటి సంగతి ఇప్పుడెలా చెప్పటం!



మీరు రూ 12,000 లను రూ 72,000 లగా చెయ్యవచ్చు. అంతేకాదు, భీమా కూడా చెయ్యొచ్చు

అదెలా అవుతుందంటే:
ఒకవేళ మీ వయస్సు 25 సంవత్సరాలనుకోండి. మీరు సంవత్సరానికి రూ 1200లు ఆదా చెయ్యగలరనుకోండి. (అంటే కేవలం నెలకు రూ 100 అన్నమాట!) కాబట్టి మీరు రూ 1200 లు పంచుకోండి, అది వచ్చే 10 ఏళ్ళలో వాయిదాలలో ఆదా చెయ్యవచ్చన్నమాట!

మీ డబ్బు యూనిట్లలో పెట్టుబడి పెట్టబడుతుంది. మీరు అనుకున్న మొత్తం వరకు భీమా కూడా పొందవచ్చు (ఇంకో లాభం కూడా వుంది—వైద్య పరీక్ష ఏమీ అవసరం లేదు కూడాను!)

ఇప్పుడు ఈ మొత్తాన్ని సాధారణ యూనిట్లలో పెట్టుబడి పెట్టండి. (యూనిట్ పథకం 64). దీని నుండి లభించే రాబడి (డివిడెండ్లు) మరో కొత్త యు ఎల్ ఐ పి ప్రణాళికకు మదుపు పెట్టేందుకు కావలసిన దానికంటె ఎక్కువే లభిస్తుంది ఇక మిగిలిన మొత్తాన్ని తిరిగి యూనిట్లలో పెట్టుబడి పెట్టవచ్చు. మీ 45వ ఏటలో మళ్ళీ ఇది చెయ్యండి.


మరి 30 ఏళ్ళ చివర, యు ఎల్ ఐ పి మరియు యూనిట్ పథకం 64 రెండింటి క్రిందా మీకు లభించే మొత్తం రూ.72000 కంటె ఎక్కువుంటుంది!

అందుచేత నెలకు కేవలం 100 రూ.లు చొ.న రాబోయే 10 ఏళ్ళకు పెడితే పుంటుంది ఇప్పుడది మరింత సులభం అయింది. మీకు అవసరానికి అక్కరకొచ్చేందుకు కావలసిన ఆ పెద్ద మొత్తాన్ని అందుకున్నప్పుడు, మీ ముందు చూపుకు మీరే సంతోష పడతారు మరి!

జ్ఞాపకం వుంచుకోండి! మీకు పూర్తిగా జీవిత భీమా వసుపోయం కూడా లభించింది! అంతేకాక మీ పెట్టుబడిపై పూర్తి ఆదాయ పన్ను రిబేటు కూడాను!

మాకు వ్రాయండి. యు ఎల్ ఐ పి గురించి పూర్తిగా మీకు తెలియ చేస్తాం. లేదా బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఏ ఆఫీసుకైనా రండి. మీ అప్లికేషను స్వీకరించేందుకు వారితో మాకు ఓ ప్రత్యేక ఒప్పందం వుంది.

యు.ఎల్. ఐ.పి:
1 అధిక రాబడి.
2 జీవిత భీమా
3 టాక్స్ లాభాలు కూడాను!



యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
రెజినా హౌస్ నం. 6 సెకండ్ లైన్ బీచ్ మద్రాసు 600 001.

మీ ఆదాకు మెట్లు—యూనిట్లు

డాక్టర్ ఇంద్రగంటి శ్రీనివాసరావు :

ముఖే ముఖే సరస్వతి — అన్నారు పెద్దలు. నిపుణుడైన శిల్పులా వుంటారు ఎందరో! మరుగుపడిన మాణిక్యాలు మరికొందరు. నిపుణు తొలగించి, మురుగును చెరిగివేస్తే ధగధగ మెరుస్తారు, కరిం రాల వారికి అవకాశాలు కలిగిస్తూ, అలాటివారు డాక్టర్ ఇంద్రగంటి శ్రీనివాసరావు. శ్రీనివాసరావు ఏ వనద్వీపానికో వెళ్లి నాలుగు శాస్త్రాలు పుక్కిట బట్టి వచ్చినవారు కారు. ఏ త్యాగరాజస్వామి శిష్యుల వద్దో సంగీతసాధన చేసినవారు కారు. ఏ లక్షణగ్రంథాలో తిరగేసి, గురు శుశ్రూష చేసి పద్యాలు అల్లినవారు అంతకు కారు. ఆ! ఆయనకున్నది ఒకటే గొప్పసంపద అనువంశికంగా వైద్యం. దానితో పాటు కలిగింది సరస్వతి అనుగ్రహం. దానితో సంగీతం, సాహిత్యం పెల్లుబికాయి. భక్తి సహజంగా అబ్బినతావి.

హోహో నావికుడా
ఉషో మహస్సుప్రభాతంలో
ఉదయాస్త్రముల కావల నా
హృదయ ప్రశాంతి విప్పి
సదనమునకు పయనింతువా!

అని రాసుకుని వచ్చింది గీతం. సరే. ఇక తన సంకు పూలకున్నారు. పుట్టింది విశాఖజిల్లా పెనుగొల్లు. ధర్మవరమయినా, మెట్రిక్యులేషన్ తర్వాత మద్రాసు చేరారు. ఆంధ్రవిశారద తాపీ ధర్మారావు, సంగీత రాజ్యేశ్వరుడు ఎస్. రాజేశ్వరరావు ఏకలవ్య శిష్యత్వంతో కొంత శ్రుతి సుభాగత్వం సంపాదించారు. ముక్తి పదే — సహజ ప్రవృత్తిలోనే వుంది. భక్తిగడవాటి గదా! మద్రాసులోని శోభనాచల స్టూడియోస్‌లో కొంతకాలం వేణువాదకుడుగా ఉన్నారు.

ఊదవోయ్ వంశీకృష్ణా, శుభ్రమౌళి
మోయిలేదీ మధుర తృష్ణాప్రగతి.
వసంత ప్రియ మలయమధుర రాగాలాపన
వాసంతీ మధురంచిత కావ్యామృత గీతాలాపన

అంటూ ఆలపించారు. రెండేళ్లపాటు లారీలు నడిపారు కాంట్రాక్టు విహార. చివరకు సమ్యక్ దృష్టితో కాబోలు నాగార్జునసాగర్‌కు వచ్చి హిల్ కాలనీలో ఫస్ట్ ఎయిడ్ సూపర్‌వైజర్‌గా స్థిరపడ్డారు. లలిత సంగీతకచ్చేరీలు, నాటకాలలో వేషాలు, ఔత్సాహిక కవి సమ్మేళనాలు — ఒకటేమిటి? సత్య శ్రీక్లినిక్ పేర ఆయుర్వేద వసతులతోమూ ఎడిగా సమస్యలకా, ఉబ్బసం, ఉదరవ్యాధుల చికిత్సలో ప్రత్యేక పరిశోధన చేసి సేవచేస్తున్నారు. 1974 నుండి — అంటే 42వ ఏటనుండి — వేంకటేశ్వర కీర్తనలు వ్రాస్తున్నారు అన్నమాచార్యుల ఏకలవ్య శిష్యులుగా. ఇంత వరకు 5000 లకు పైగా కృతులు వ్రాశారు. వీటిలో కొన్ని కృతుల రూపంలో, కొన్ని తరంగాలు, అష్టపదులు శైలిలో, కొన్ని జానపద పద్ధతిలో, కొన్ని భావ గీతాల బాణీలో వుంటాయి. ఈ కృతులను అభ్యర్థన, భక్తినివేదన, స్తోత్రం, జ్ఞానం, వైరాగ్యం — అనే రీతిగా ఐదుగా విభజించి వేంకటేశ్వరునికి అర్పించారు.

హైదరాబాదు నోట్‌బుక్

చక్రవాకం — ఆదితాళం

ఎంతపిలిచినా పలుకవు నాస్వామి
ఎంతవేడినా మొరవినవేమి?— పల్లవి.
అణువణువు నిను తలపోసితినే
అడుగడుగున గోవింద యనివేడి— అనుపల్లవి
చిన్ననాటి నిలిపికొలువగ
నిప్పటికోరా నీ దయ కోరగ
విలువదోపిడిగ అర్పణ సేయగ
విలువనీడకని నీదరిచేరగ.
వడ్డికాసులని మునుపు మ్రొక్కులని
వలచి వచ్చు భక్తులను దోచి మది
వలంరో ప్రియసఖులతో వెలసి
వాసిగన్న శ్రీనివాస (నీ) దయకని.
ఎంత పిలిచినా పలుకవు నాస్వామి.

ఇలా సాగుతుంది రచన. శ్రీనివాసరావు కృతులు ఉత్తరోత్తరా సంగీత సాహిత్యాలలో మరింత పరిణతి చెంది, భక్తజనామోదం పొందగలవనే నా విశ్వాసం.

డాక్టర్ చందర్‌కు బాలల అకాడెమీ సన్మానం:

బాలల అకాడెమీ అధ్యక్షులు, సాంకేతిక వైద్యశాఖామంత్రి శ్రీ తిరువరంగం హయగ్రీవాచార్యులు ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం తమ ఇంటిలో కేంద్ర విద్యాసంఘ సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ ప్రతాపచంద్ర చందర్‌కు తేనీటివిందుచేసిన సందర్భంలో ఆయనను బాలలఅకాడెమీ చిహ్నం ఉన్న అలంకృత ఫలకం బహూకరించి సన్మానించారు. బాలల అకాడెమీని ప్రభుత్వరంగంలో స్థాపించడం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందని వివరిస్తూ, అకాడెమీ తలపెట్టిన బాల విజ్ఞాన సర్వస్వం మున్నగు పథకాలకు కేంద్రప్రభుత్వ విద్యాశాఖ ఆర్థికసహాయం చేయాలనికోరారు. అకాడెమీ కార్యదర్శి తిరుమల రామచంద్ర, అకాడెమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుబ్బరాయన్ అకాడెమీ కార్యకలాపాలను వివరించి ప్రత్యేక సంచికలు, నియమావళిని అందజేశారు. డాక్టర్ చందర్ ఫిబ్రవరి 17, 18 తేదీలలో నగరంలో పెక్కు కార్యక్రమాలలో పాల్గొన్నారు. 17వ తేదీ సాయంకాలం లాల్‌బహదూర్ స్టేడియంలో 25వ జాతీయ క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, భారత క్రీడాకారులు అంతర్జాతీయ ప్రమాణాలు సాధించే కృషిచేయాలని సూచించారు. రాష్ట్రశిశు సంక్షేమ మండలి ఏర్పాటు చేసిన బాలసేవికా శిక్షణ కేంద్రానికి డాక్టర్ చందర్ ప్రారంభోత్సవం చేస్తూ, మానసికంగా ఎదగని (బుద్ధిమాంద్యంగల) పిల్లల పునరావాసానికి హైదరాబాద్‌లో జాతీయసంస్థ నెలకొనగలదన్నారు. శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షతన ఏర్పాటయిన హిందీ ప్రతిష్ఠాన్ బహుమాన ప్రదానోత్సవంలో డాక్టర్ చందర్ ప్రసంగిస్తూ, తమిళనాడులో హిందీ వ్యతిరేకత కేవలం రాజకీయనాయకులలోనే వుందని ప్రజలలో లేదని అన్నారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే హిందీ పరీక్షలకు ఈఏడు 25 వేలమంది వెళ్ళడమే దీనికి నిదర్శనమన్నారు. హిందీ ప్రతిష్ఠాన్ హిందీ మాతృభాష కాని వారు రచించే గ్రంథాల ప్రోత్సాహానికి తొలిసారిగా బహుమతులు ఏర్పాటు చేసింది. కవిత, కథానిక, నవల, నాటకం, అనువాదం— ఈ ఐదింటికి వేయిన్నీ నూటపదార్లు బహుమతులిచ్చింది. ప్రతిష్ఠాన్ లక్ష్యాన్ని అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి వివరించారు. కార్యదర్శి శ్రీ కాటం లక్ష్మీనారాయణ నివేదిక అందజేశారు. పిదప డాక్టర్ చందర్ కేంద్రీయ ఆంగ్ల, విదేశీభాషా సంస్థలో సంస్థకు జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ బహూకరించిన ఆఫ్‌సెట్ ముద్రణాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ, కొన్ని రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని అనుసరించడం లేదని విమర్శించారు. తర్వాత ఆంగ్ల భాషా బోధనసంస్థల 14వ మహాసభను ప్రారంభిస్తూ, ఆంగ్లభాషా బోధన మన అవసరాల వరకు కావలసిందేనని కాని, విద్యాబోధన దానిలో అవసరంలేదని అన్నారు. ఆంగ్లభాషాజ్ఞానం మనదేశాన్ని బాహ్య ప్రపంచంతో కలుపడానికి ఉపయోగిస్తుందని అన్నారు. ఫిబ్రవరి 18వ తేదీన డాక్టర్ చందర్ రాష్ట్ర విద్యామహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, వెనుకబడిన ప్రాంతాలలో తప్ప ఇతరత్రా కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పే ప్రసక్తి లేదన్నారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో ప్రసంగిస్తూ, రాజకీయనాయకులకు శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమం రూపొందిస్తే మంచిదని సలహా ఇచ్చారు.

రామానంద తీర్థకు జోహారు:

స్వామి రామానందతీర్థ 7వ వర్థంతి బేగంపేటలోని ఆయన సమాధివద్ద జనవరి 22వ తేదీన ప్రార్థనా సమావేశంతో జరిపారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర సర్వోదయ కార్యకర్తలు స్వామీజీకి జోహార్లర్పించారు. గాంధి శాంతి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రసంగిస్తూ, గాంధీజీ ఆదర్శమయిన గ్రామ స్వరాజ్యం విషయంలో ప్రణాళికా రచయితలను సర్వోదయ కార్యకర్తలు ఒప్పించలేకపోవడం విచారకరమన్నారు. గాంధీజీసిద్ధాంతాల ఆచరణకు భారత రాజ్యాంగం ఏ విధంగాను తోడ్పడడం లేదని, భారతప్రభుత్వం దేశాన్నిఎప్పుడూ పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటూ, మనదేశానికి ఏంతమాత్రమూ సంబంధం లేని పాశ్చాత్య మార్గాల్లో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ మాజీగవర్నర్ మీర్ అక్బరలీఖాన్, మాజీముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు, సర్వోదయ కార్యకర్త శ్రీ కోదాటి నారాయణరావు స్వామీజీతో తమకు గల సన్నిహితత్వాన్ని వివరించారు.


అఖిలభారత సంగీత నృత్యాల పోటీలు:

వై. ఎం. సి. ఏ., సాంస్కృతిక కళాసమితి సమిష్టి యాజమాన్యాన ఫిబ్రవరి 10 నుంచి 18 వరకు జరిగిన అఖిల భారత సంగీత నృత్యాల పోటీలు చివరి రోజున రవీంద్రభారతిలో బహుమాన ప్రదానంతో సమాప్తమయాయి. లలితకళలు దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సమైక్యాన్ని భావ సమైక్యాన్ని పెంపొందించగలవని ముఖ్యఅతిథి రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్రహాం అన్నారు. శ్రీ నారాయణరావు బహుమతులు పంచిపెట్టారు. ఇకముందు జానపద సంగీత నృత్యాలలోను పోటీలు ఏర్పాటు చేస్తామని కార్యదర్శి శ్రీ వేదరాజు నరసింహారావు తెలిపారు.

ఉ ప శ్రు తి:

"పూర్వంతా సంగీత నృత్య నాటకాలతో క్రీడోత్సవాలతో ఆనంద తాండవం చేస్తుంటే, మూలుగుతున్నారేమిటి?" అని ఒక రసజ్ఞుడు అడగాలోక అడిగాడు. "పాపం అయన వయసుమళ్లినవాడు. డాక్టర్లు చెప్పిన అనారోగ్య (పథ్యం) దాటాక రోగాలు, నయంకరిస్తాయని మీకు తెలియదా" అన్నారు శ్రీ పుద్దిపట్ల వెంకటరావు.

— తిరుమల రామచంద్ర



వారఫలం

23-3-1979 శుక్రవారం మొదలు
29-3-1979 గురువారం వరకు

మేషం:— ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృషభం:— నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— చేతికొచ్చిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. చికాకులు యేర్పడతాయి. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కర్కాటకం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

సింహం:— మీ అంచనాలు తారుమారు కాగలవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య:— వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. మునుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

మకరం:— వృత్తివ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారులపరంగా జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

పై వారమే
ఉగాది సంచిక
*
"ప్రెసిడెంట్‌గారి అబ్బాయి"
*
పెద్ద కథ ప్రారంభం!
—సం.

బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్

3 తరాల వారికి అదే కమ్మని రుచి



గ్రీన్ లేబిల్ : అనేక సం॥లగా బామ్మగారు దాన్ని ఉపయోగిస్తున్న విధం



గ్రీన్ లేబిల్ · అమ్మ దాన్ని ఉపయోగిస్తున్న విధం



అదే గ్రీన్ లేబిల్ : మీరు మెచ్చుకొనే విధం మరియు మీరు ఉపయోగించే విధం

మూడు తరాల వారికి అభిమాని కావడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. మరియు ఈ రోజు అందుకే అధికంగా అమ్ముడవుతుంది



ఎల్లప్పుడూ శ్రేష్ఠమైనది, స్ట్రాంగైనది

OBM-5709 A/1 TEL

వారఫలం

కుంభం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు విద్యారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

మీనం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. వృత్తిలో చికాకులు యేర్పడతాయి. వారం ఆఖరులో మీ కార్యక్షేత్రాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

సొయూజ్ 32

సోవియట్ యూనియన్ "సొయూజ్ 32" అంతరిక్ష నౌకను ప్రయోగించింది ఈ నౌక కమాండర్ వ్లాడిమిర్ ల్యాఖోవ్ 1941 జూలై 20వ తేదీన వొరోషిలోవ్ గ్రద్ మండలం (ఉక్రెయిన్) లోని అంత్రత్సిత్ నగరంలో జన్మించారు

ఖార్కోవ్ ఉన్నత వైమానిక శిక్షణాపాఠశాలలో 1964లో పట్టభద్రుడైనపిమ్మట ఆయన వైమానిక సేనలో పనిచేశారు అనేక రకాల విమానాలను నడపడంలో సిద్ధహస్తుడైనాడు "ప్రథమ తరగతి సైనిక సర్వీసు పైలెట్" గానూ, "టెస్ట్ పైలట్" గానూ అర్హత సంపాదించారు ఆయన 1967 లో అంతరిక్ష యాత్రికుల దళంలో నమోదై అంతరిక్ష యాత్రలకు సంబంధించిన సమగ్ర శిక్షణలో ఉత్తీర్ణులైనారు. 1975 లో ఆయన 'సొయూజ్' అంతరిక్ష నౌకల, కక్ష్య వేదికల యాత్రలకు ప్రత్యక్ష సన్నాహాల బృందంలో చేర్చుకొనబడ్డారు కాస్మొనాట్ శిక్షణా కేంద్రంలో పని చేస్తూనే ఆయన గగారిన్ వైమానిక అకడమీ నుండి పట్టభద్రులైనారు.

ఫ్లయిట్ ఇంజనీర్ వాలెరీ ర్యూమిన్

ఈ వ్యోమ నౌకలోని ఫ్లయిట్ ఇంజనీరు వాలెరీ ర్యూమిన్ 1939 ఆగస్టు 16వ తేదీన కోమ్సొమోల్స్క్- అన్ అమూర్ (సైబీరియా)లో జన్మించారు.

సోవియట్. సైనిక దళాలలో తన సర్వీసు పూర్తి చేసిన పిమ్మట వాలెరీ ర్యూమిన్ 1961 లో మాస్కో ఫారెస్ట్రీ ఇంజనీరింగ్ సంస్థలో చేరారు. దానిలో పట్టభద్రులైన పిమ్మట ఒక డిజైన్ బ్యూరోలో పనిచేశారు. అక్కడ, నూతనరకం అంతరిక్ష పరికరాల డిజైనింగ్‌లోనూ, ప్రయోగ పరీక్షల్లోనూ చొరవ తీసుకొని సాంకేతికంగా సమర్థుడైన ఇంజనీరుగా రుజువు చేసుకున్నారు,

1973 లో ఆయన వ్యోమగాముల దళంలో నమోదై 'సొయూజ్' అంతరిక్ష నౌకలు, 'శాల్యూట్' కక్ష్య కేంద్రాల యాత్రలకు సమగ్రమయిన శిక్షణ పొందారు. మానవసహిత అంతరిక్ష నౌకలను, కక్ష్య కేంద్రాలనూ కంట్రోలు చేయడంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 1977 అక్టోబరులో "సొయూజ్ - 25" లో ఆయన తొలిసారిగా రోదసీ యాత్ర చేశారు.

మంచుగడ్డను కోయడం

డా॥ మహీధర నళినీమోహన్

సైన్సులో సరదాలు

ఏదైనా వస్తువును నడిమికి కోసిన తరువాత దానంతట అదే అతుక్కుపోవడం ఎప్పుడైనా చూశారా? అటువంటి గమ్మత్తు అయిన వస్తువులలో మంచుగడ్డ ఒకటి.


సన్నని తీగకు ఒక వైపున ఉచ్చులా వేసి, పెద్ద మంచుగడ్డను అందులో దూర్చు. తీగకు రెండో వైపున బరువైన రాళ్ళు కట్టు. మంచు గడ్డను రెండు కుర్చీల మీద బొమ్మలో చూపినట్లు నిలువబెట్టు. ఈ విధంగా అమర్చి వదిలేస్తే రాళ్ల బరువువల్ల సన్నని తీగ మంచుగడ్డను నెమ్మదిగా కోసుకుంటూ కిందికి వచ్చేస్తుంది. పూర్తిగా నడిమికి తెగిపోయిన మంచుగడ్డ రెండు ముక్కలై కింద పడిపోవాలిగా? కాని పడదు! అసలు రెండు ముక్కలు అయినట్టే ఉండదు. ఒకే ఒక ముక్కలాగ ఉంటుంది. అసలు తెగిన ఆనవాలే కనిపించదు.

తీగ ఒకవైపు నుంచి రెండో వైపుకి వచ్చేసినాసరే మంచుగడ్డ తెగిపోక పోవడం ఏమిటి?

మంచుగడ్డ తెగడం అయితే తెగిందికాని మళ్ళీ అతుక్కుపోయింది!

ఇది ఎలా సాధ్యం?

ఒత్తిడివల్ల మంచు కరుగుతుంది. ఇది మంచుయొక్క ప్రత్యేక లక్షణం. బరువు కట్టిన తీగ నొక్కుతూ ఉండడంచేత, ఆ వత్తిడికి తీగ ఆనుకున్నచోట మంచు



స్వల్పంగా కరుగుతుంది. ఈ కరగడం సున్నా డిగ్రీ కన్న (సెంటీగ్రేడు) తక్కువ ఉష్ణోగ్రత ఉన్నప్పటికి జరుగుతుంది. మంచు కరిగి నీరుగా మారగానే తీగ కిందికి జరుగుతుంది. నీరు తీగపైకి చేరుకుంటుంది. ఈ నీరు 0° కన్న తక్కువలోనే ఉండడంచేత వత్తిడి తొలగిపోగానే మళ్ళీ గడ్డకట్టేస్తుంది.

ఈ విధంగా తీగ మంచుగడ్డను కోసుకుంటూ పోతూ ఉంటే, కోసిన మరుక్షణంలో తెగిన భాగం అతుక్కుపోతూ ఉంటుంది. కనుక మంచుగడ్డ రెండు ముక్కలుగా విడిపోదు.

శీతల దేశాలలో గడ్డకట్టిన మంచు మీద "స్కేటింగ్" అనే ఆట ఆడుతూ ఉంటారు. కాలికి తొడిగిన బూటుకింద చాకు వంటిది అమర్చి ఉంటుంది ఆ చాకు ఉండడంవల్ల మనిషి సునాయాసంగా మంచు మీద జారుతూ పోతాడు ఆ చాకు అంచు మంచు గడ్డను ఆనుకున్నచోట మనిషి బరువువల్ల మంచు స్వల్పంగా కరుగుతుంది. ఈ విధంగా మంచు కరగడంవల మనిషి జారగలుగుతాడు ఆ కత్తి అంచు ఎదరకి జరిగిపోగానే కరిగిన నీరు మళ్ళీ గడ్డకట్టుకుపోతుంది.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

డాక్టరు సలహాలు

పి. పి. ఆర్. — ఒరిస్సా

మా అబ్బాయికి 8 సంవత్సరములు. కను రెప్పల మొదళ్లలో ఏవో స్రావాలు కనిపించాయి. అవి పేలుగుడ్లేమోనని తలలో చూస్తే తలవెంట్రుకల మొదళ్లలో చిన్నపురుగులు చర్మం రంగులో అతుక్కుపోయి కన్పించాయి. ఇవి ఏమిటి? వీటిని నిర్మూలించటానికి ఏమి చెయ్యాలి?

లోరెక్సేన్ లిక్విడ్ నాలుగు చెంచాలు కొని చేతితో తలవెంట్రుకల కుదుళ్లకు అంటేటట్లుగా రాత్రిపూట తలభాగం అంతటా రాసి, మర్నాడు సీకాయతోగాని, కుంకుడు రసంతోగాని తల రుద్దాలి. ఇలా మూడు రాత్రులు వరుసగా చేస్తే పూర్తిగా తగ్గుతుంది. కాని మరలా రాకుండా జాగ్రత్త పడటానికి, ఈ లక్షణం ఉన్నవారు వాడే ప్రక్కబట్టలు, దిండుగలేబులు వేడి నీళ్లలో ఉడికించి వాడాలి. దువ్వెన ఈ మందువాడే సమయంలో వాడకపోవడం విధిగా చేయాలి.

కుటుంబంలో ఇతర సభ్యులకి ఉన్నప్పుడు వారుగూడా విధిగా ఈ మందు పై విధంగా వాడవలసి ఉంటుంది.

జి. ఎమ్. — వింపూరు

నాకు మూత్రము తరచు వస్తుంది. మనిషిని బాగా లావవుతున్నాను. సన్నబడటానికి ఏదైనా ఉపాయం చెప్పండి.

తరచు మూత్రము విసర్జించటం అనేది అనేక కారణాలవల్ల వచ్చే అవకాశం ఉన్నది. వీటిలో ముఖ్యంగా పలుమార్లు నీరు తాగటం అతి అలవాటు ఉన్నవారికి, డయాబిటిస్ అంటే (మధుమేహం) అతి మూత్రవ్యాధివల్ల, పిట్యూటరి గ్రంధిలోని ఒకభాగం పని చేయకపోయినా, ఇలా మూత్ర విసర్జన తరచు జరుగవచ్చును.

కొందరికి మూత్రనాళంలో వుండే కొన్ని కండరాల పట్టు సడలి పోవటంవల్ల, మూత్ర కోశంలో ఏమాత్రం మూత్రం చేరగా అది వెనువెంటనే విసర్జించ వేసుకోవలసి రావటంవల్లగూడా తరచు మూత్ర విసర్జన చేయవలసి రావటాన్ని (స్ట్రెస్ ఇన్‌కాన్టినెన్స్ లేక ఇన్ కాన్టినెన్స్) అంటే మూత్ర విసర్జనఅదుపులో వుంచుకోలేక పోవటం అని అంటారు. ఏ కారణంవల్ల అయినది తెలుసుకోటానికి వైద్య పరీక్ష, మూత్ర పరీక్ష అవసరమే.

లావు తగ్గడానికి ప్రత్యేకంగా మందులు ఏవీ లేవు, ఆహారం తీసుకోవటంలో తప్పనిసరిగా నిబంధనలు (అంటే తగ్గించి తీసుకోవటం) పాటించవలసి ఉంటుందని నా అభిప్రాయం. అన్నంమానేసి గోధుమరొట్టెలు తింటున్నామంటూ ఎందరో సలహాలడుగుతూ వైద్యులకు తెలియజేస్తారు. శరీరానికి కావలసింది కాలరీ అంటే శక్తిధాతువు ప్రతిగాని అది ఏరూపేణా శరీరంలోకి ప్రవేశించినా ఒక్కటే.

కాని ఆ తినే రొట్టెలు ఒకటో రెండో తిన్నా అంత బాధలేదు. ఉపవాసం పేరిట రెండింటిలు వేసే ఇతరత్రా మార్గాల ద్వారా అనారోగ్యాన్ని తెచ్చుకొనే రు. రోజులో లావు తగ్గటానికిమీరు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించదల్చుకుంటే ఆహారాన్ని తప్పనిసరిగా తగ్గించండి. అందరికన్నా మంచి మార్గం అదే.

ఎస్. ఆర్. — విడుప్రోలు

నా భార్యకు 20 సంవత్సరములు. 3 నెలలుగా తలనొప్పి వస్తూ ఉండటమువల్ల డాక్టర్‌కి చూపించాను. వారు ముక్కులో 'సైనొసైటిస్' అనే వ్యాధి ఉన్నదని ఇంజక్షనులు, మందులు, ముక్కులో వేసే డ్రాప్సు వాడుతున్నారు. ఇంతవరకూ ఏమీ గుణం కన్పించలేదు. మనిషి నీరసపడి పోవుచున్నది.

సైనొసైటిస్ అనే వ్యాధి ముక్కు ప్రక్కన ఎముకల లోపల, నుదురు మధ్య భాగంలో ఉన్న ఎముకలో కండ్లపై భాగంలోనూ ఉన్న గాలితో నిండిన ఖాళీ ప్రదేశాలలోని గోడలకి అంటుకొని వుండే మ్యూకస్ పొర వాచటంవల్ల ఏర్పడే నొప్పి మొదలయిన లక్షణాలని సూచించే రోగమే!

మందులు క్రమబద్ధంగా, నిర్ణీతకాలం వాడిన తర్వాత గుణం కనపడక పోతే ఇ. ఎన్. టి. వైద్యులకు చూపి చిన్న శస్త్రచికిత్స వారు అవసరమంటే చేయించటం మంచిది. ఎప్పుడూ ఈ రోగాన్ని గురించి ఆలోచిస్తూ ఆహారం సరిగ్గా తీసుకోనందువల్ల నీరసంవచ్చి ఉంటుంది.

వి. వై. ఎల్. — విశాఖపట్నం

మా అమ్మాయికి 10 సంవత్సరములు. మూడేళ్ల నుండి విడువ కుండా జలుబు వుంటోంది. మూడునెలల కొకసారి వాంతు లవుతాయి. ఒకసారి వాంతిలో జానెడు పొడవుగల పాము పడింది.

"క్రానిక్ సెరొక్సిప్ మల్టినోరియా" అనే ఈ లక్షణాలు చిన్న పిల్లలలో ఎక్కువగా శరీరానికి పడని పదార్థాలు, కొన్ని జాగాలలో అమరి వుండే అప్పుడప్పుడూ వాటి ప్రభావం చూపటమే. ఇటువంటివాటితో రౌండువర్మ్స్ అనే ఏలికపాములు జీర్ణకోశంలో అమరి వుండటం ముఖ్య కారణం. వీటి గుడ్లు వూపిరితిత్తులలో చిక్కుకొని తద్వారా దగ్గు, జలుబు కలుగచేస్తాయి.

వాంతిలో మీ అమ్మాయికి ఈ పాము రావటం యీ దృక్పథాన్ని పటిష్టం చేస్తున్నది.

'పైపరజీన్ సిట్రేట్' రెండు చెంచాలు— రాత్రిపూట పడుకోబోయే ముందు వరుసగా రెండు రాత్రులు ఇస్తే యీ పురుగులు పూర్తిగా పోతాయి. తర్వాత విటమిన్ 'సి' రోజుకి 250 మి.గ్రా. ఒకనెల రోజులపాటు వాడండి. త్వరగా నయమవుతుంది.


—డా॥ కె. వెంకటేశ్వరరావు

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S Radhakrishna.

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]


సౌష్టవమైన శరీరాలకు
సౌమ్యమైన రూపాలు
బిన్నీ బట్టలు: ఇప్పుడు
అనేకరంగులు అద్దకాలలో
దేదీప్యమానంగా ఉండండి
బిన్నీ సంస్థలో ఎన్నెన్నో అద్భుతాలు జరుగుతున్నాయి. బట్టలు అతి మృదువుగా తయారవుతున్నాయి. రకరకాల డిజైనులు, వర్ణమయంగా అమోఘంగా ఉంటాయి. ఇదంతా కూడా బిన్నీ బట్టలలో మీరు అభిలషించే విశ్వాసంతో, ఒక్కసారి వచ్చిచూడండి; బిన్నీ బ్రాండ్ క్రొత్తశ్రేణి షర్టింగులు, ఇతర బట్టలు - నూలు మరియు పాలీస్టర్ మేళవింపులూ రెండూకూడా.
బిన్నీ
బినీ అద్దకాలు ...
అందమైన బట్టల ఆవిర్భావము.
CAS BC 16/79 TEL